REGISTERED No 1118.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౨ Vol. 22

చెన్నపట్టణము 1935-వ సం॥ డిసంబరునెల 5-వ తేది గురువారము

(యువనామసంవత్సరము మార్గశిరమాస శుద్ధ దశమి)

MADRAS THURSDAY 5th DECEMBER 1935

సంచిక ౨౦౭ No. 207

3/3/37

ఆంధ్రదినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పారుసూరివారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆఱుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆఱుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	[illegible]	[illegible]

పంపుచేసి: పోస్టేజీ వారిద్వారా తీసికొనువారికి నగ, నెల 1-కి రు. 2 మాత్రమే

వారపత్రిక

సంవత్సరపు చందా	4	0	0

వారపత్రిక సంవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు

సంవత్సరాదినంచికలు

దినపత్రిక చందాదారులకు	1	0	0
వారపత్రిక ,,	1	0	0
చందాదారులు కానివారికి	2	0	0

నంచికల నంపుటకు తపాల ఖర్చులు ప్రతి 1-కి 0 6 0

భారతి నచిత్రమాసపత్రిక

సంవత్సరపు చందా	6	0	0
అర్ధసంవత్సరపు చందా	3	0	0
విడిపత్రిక	0	8	0

మోహినీ తైలము

5 తులా నూనె గల సీసా 1-కి 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది మనఃపరిశ్రమము జేయునిద్యార్థులు క్లిష్టర్లు ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహాలావణ్యములకు ప్రాపకులరులను మనోహరముగ నెంచి కాపాడును. ఈ తైలమునందు గల రమణీయమగు సువాసన చెప్పనలవిగాదు. ఒకసారి రాచి దువ్వుకొనిన, ఇరుగుపొరుగు వారలకు కూడ పరిమళము వ్యాపించును. తల లో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారుచేయించి వేలకొలది సీసాల విక్రయించి మెప్పు బడసియున్నాము. నేరేల, ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో

బొంబాయి—మదరాసు

అమృతాంజనము

కిల్లనొప్పులును,
వాయువుపోట్లు,
నడుమునొప్పి, దెబ్బలు,
బెణుకులనుకుదుర్చును.

తేలుమందు

పెల సీసా 1 కి రు 0-8-0

తేలుకాటువలన ఆపాయము లేదు గాని విశేష బాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశించదు. బాధ నరములవెంట పెద్దనరముదగ్గరనుండిలాగుట ప్రారంభించును. కుట్టినచోటును బండపారునటులు చేసిన, బాధ తగ్గును; ఈప్రకారము పశువులం పరిశీలించిరి. ఇది నిగుల ఘాటు గలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో మందు పోయబడినది. కుట్టినచోట కొంచెము మందు పోసిన, బాధ మాయమగును. మందును గలిగియున్న, తేలు బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము డిపో,

మదరాను, బొంబయి

తోషధములు

మదనకామేశ్వరలేహ్యం

బలహీనులపాలిటి సంజీవి. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లస్రావము, అతిమూత్రము మొదలగువాటిని హరించి మంచి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని గలిగించు వరప్రసాదము. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు 1—4—0. వి.పి. ఖర్చులు ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

పి. సి. ఏ. అండుకో.,
1 ఆయుర్వేద సమాజం,
(6-2) పెరిదేపి— (నెల్లూరుజిల్లా)

మూత్రపిండములు

సరిగా పనిచేయునట్లు తోడ్పడుము

మూత్రపిండములలోని జబ్బువలన, మీకు నిద్ర లేకుండుట, మయికము, వంట, దురద పొందలయినవి యేర్పడినచో త్రొత్తగా కనిపెట్టిన సిస్టెక్స (Cystex) వాడుము. 8 రోజులలో మీ బాధ యాపత్తు తగ్గును. లేనిచో సొమ్ము వాపసు చేయబడును. అన్ని మందులదుకాణములలో దొరకును. లేదా మిల్లర్ మాక్లీన్, బో. బా) 2 మదరాసు.

(S-27) (B. D)-1

కెంపులు, పచ్చలు, వజ్రాలతో పొదిగిన నగలకొరకు

శ్రీ లక్ష్మీ జ్యూయెలరీ కంపెనీ

ఎన్నెమ్ లక్ష్మీనారాయణబ్రదర్స్ 1 జాక్సనులు, కడపాడు. (7-2)

మద్రాస్ పీపిల్సు బ్యాంక్ లిమిటెడ్

119 ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాసు.

బ్రాంచీలు: నరసాపట్టణము కాకినాడ, అనకాపల్లి, ట్రిప్లికేన్, మచ్చిలీపట్నం, ఏలూరు.

చైర్మన్: కుమారరాజా ఆఫ్ వెంకటగిరి, యం. యల్. సి.

పత్రికాభిప్రాయము:— "వృద్ధి యగుచున్న కంపెనీ. ప్రోత్సాహింపదగినది."

ఫిక్సెడ్ డిపాజిట్లు

6 నెలలకు	నూటికి సంవత్సరానికి 5
12 ,,	,, 6
కరంటు 2%	సేవింగ్సు 4%

చెక్కులద్వారా సొమ్ము తీసికొను పద్ధతి.

రావుసాహెబు సి. జ్ఞానప్రకాశం
(రిజిస్టర్డు మేనేజరు, ప్రెసిడెన్సీ పోర్టు ఆఫీసు)
(221-35) కె క్రలరి.

రమ్యములగు పుస్తకములు.

ఆత్మచరిత్రము: వెలఒకరూపాయి.

ఒక్కొక్కటి అర్ధరూపాయివెలగల యీక్రిందిపుస్తకములాక్కసారిగా కొనువారికి, సగముకరీదువే: చిత్రకథామంజరి: వ్యాపారశిఒక్కొకటిరెండేసి భాగములు. శ్రీవేరేశలింగసంస్కృతి, ఇంగ్లీషువారి సంసారపద్ధతులు, కమలాక్షి, రాజేశ్వరి, అనువవలలును.

గ్రంథకర్త: రాయవరంవెంకటశివుడుగారికి, గుంటూరువ్రాసికొనవలెను.

మూడు చక్కని గడియారములు ఉచితము

ఆటోరుల్సాన్ అనునది అత్తరులలో శ్రేష్ఠమైనది. ఒకచుక్క ఎంతో వాసనకలిగి మనోల్లాసము నొడగూర్చును. 12 బుడ్లు రు 2-8 0 లకె యివ్వబడును. వాటితోపాటు 1 ఫ్యాన్సీ డమీ క్లిస్టువాచి, 1 డమ్మీ టేబిల్ లైంపీను, 1 జార్ (గ్రాఫ్లీపరు పాకెటువాచి (10 సంవత్సరాల గ్యారంటీ) ఒకస్వాగాజు ఫౌంటెన్ పెన్ బ్యాలరీతో టార్చిలైటు ఉచితముగా వోసంకబడును. తృప్తిగా లేనిచో మీసొమ్ము వాపసు.

(S 59) Misra & Sons, (Sec A. P.) Post Box 6753, Calcutta. [P]

ఆంధ్రయువకులకు మంచి తరుణము

వెస్టరన్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్., సతారా.

సరళమయిన నిబంధనలు కలిగి, మంచి ఆర్థికపరిపుష్టితో పనిచేయుచున్న, మొదటి తరగతి స్వదేశీ భీమాసంస్థ.

రు 1000 లకు మూడేండ్ల బోనసు

యావజ్జీవితపు పాలిసీలమీద రు 75/-లు. యెండోమెంటు పాలిసీలమీద రు 60/-లు

ఖర్చుల దామాషా 25.8

అర్హులవారులు వ్రాసి కనుగొనుడు:

ఆర్. జి. మిరాడీకర్,
ఏజెంటు, బ్రాంచి ఆఫీసు, బెజవాడ. మేనేజరు.

(61-2)

జీవనప్రభాతము

అమూవాదకులు శ్రీ పోలవరపు రామబ్రహ్మముగారు, B. A., Murugan the Tiller (మురుగన్ ది టిల్లరు) అను పేరున శ్రీ జే. యస్. వెంకటరమణిగారు ఆంగ్లభాషను రచించిన సుప్రసిద్ధనవల కిది యనువాదము. ఇది రమణీయమయిన సాంఘిక నవల. పాశ్చాత్య విద్యావిధానము, పాశ్చాత్య సంస్కారము, పాశ్చాత్యాదర్శములు మొదలగువానివలన గలుగు కష్టములు ఇందు చక్కగ వర్ణితములయినవి. ఆంధ్రవాఙ్మయమున నిట్టి కథావిధానము గల యీ నవల త్రొత్తది. ఆంధ్రులెల్లరు తప్పక చదువవలసినది. గ్రాను పరిమాణ పుటలు. వెల రు. [illegible] మాత్రము.

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

అతడంత అందముగా కనబడుటకు కారణము

అతని తల బాగుగా దువ్వుకొనెను.

సువాసనగల కొబ్బరినూనె

మీ తలవెంట్రుకలు సరిగా తీనియుండిన ప్రతిదినము వాసనగల కొబ్బరినూనె మొదలంట రాచి బాగుగా దువ్వుకొనుడు. ఈనూనె వాడినచో కుదుళ్లయందు రక్తము బాగుగా ప్రవహించును. అప్పుడు వెంట్రుకలు గుబురుగాను నల్లగాను పెరిగి యెంతో అందమును ఆరోగ్యమును సూచించును.

సాలిడ్ ఫైడ్ బ్రిలియన్టైన్

వెంట్రుకలుగాని తలగాని యెండుబారియున్నయెడల "టాంకో" సాలిడ్ ఫైడ్ బ్రిలియన్టైన్ వాడుడు. వెంట్రుకలు పెరిగి జిగటబారకుండ చేయును.

టాంకో సేల్సు డిపార్టుమెంటు, 19 వానియర్ వీధి, జి టి మద్రాసు

ఇతర టాంకో తలనూనెలు:— జైతలనూనె, లోషన్, బ్రిలియన్టైన్, సువాసనగలిగి ఔషధీకృతమైన హెయిర్ టానిక్, లైమ్సు అండ్ గ్లిసరిన్ వగయిరా.

(S.61) ది తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి.

ముచ్చటైన మూడవ వారము

శ్రీ దుర్గా కళామందిరము, బెజవాడ.

సాయంత్రం 6-30 ప్రతిదినము రెండుప్రదర్శనములు రాత్రి 9-30

1935 సం॥ నవంబరునెల 30-వ తేది శనివారము మొదలు

స్టార్ కంబైన్సువారి క్రొత్త తెనుగు టాకీ పిల్ము

సత్య

హరిశ్చంద్ర

ఫోటో చమత్కారము గల క్రొత్త బింబనీనులు
క్రొత్త ఫాటలు, క్రొత్త పద్యములు
తాజాగా యీ ఫిల్ములో పొందుపరచబడినవి

ముఖ్యపాత్రధారులు:

మిస్టర్ అద్దంకి శ్రీరామమూర్తి	మిస్టర్ నెల్లూరు నాగరాజరావు
పులిపాటి వెంకటేశ్వర్లు	,, శేషగిరిరావు
బందరు నాయుడు	,, ఆకుల నరసింహారావు
మాస్టర్ భీమారావు	మిస్ పెండ్యాల సుందరమ్మ
మిస్ కన్నాంబ	,, కాశీ చెంచు

నోటీసులు

పెద్దాపురం డి॥ ము॥ కోర్టు

O. P. 67/1935.

పిటిషనరు:—జోకా అమ్మాయి.

అనే నూకాలమ్మ సాకిను కాండ్రకోట

యీ నెలబన్ను పిటిషనరు వారసత్వపు సర్టిఫికెట్టు యిప్పించుమని పిటిషను దాఖలుచేసినది. సదరు పిటిషను 16-12-1935 తేదీకి సదరు కోర్టులో వాయిదా అయివున్నది. గనుక ఆక్షేపణలు వున్నవారు సదరు తేదీన సదరు కోర్టుకు 10 గంటలకు హాజరయి తెలుపుకోవలెను.

ముదుగుబై శ్రీనివాసాచార్యులు,
పెద్దాపురం, 20-11-35. పిటిషనరు స్లీడరు.

గుంటూరు డి॥ము॥ కోర్టులో

S. C 649/35.

వాదులు:—చింతలపాటి యజ్ఞయ్య చనిపోయి నందున కుమార్లు చింతలపాటి వెంకటప్పయ్య వగైరా. vs

ప్రతివాది:—వల్లెపు వెంకన్న.

ఈ నెంబరు ప్రకారము రాబట్టిన బాకీకి జారీచేయగా ప్రతివాది అప్పియరెన్సు నిమిత్తం 9-12-35 తేదీకి వాయిదా వేసినారు గనుక ఆక్షేపణలున్నయెడల పైన తేది పగలు 11 గంటలకు హాజరై కోర్టువారితో మనవిచేసుకోవలెను.

గుంటూరు 3-12-35 } మేళ్లచెన్నప్ప విశ్వనాథశాస్త్రి, వాది తరఫు వకీలు.

జాగ్రత! మోసపోకుము!!

(రు 100/-లు బహుమతి)

గుణ్ణపశీశరణ యంత్రము

ఈ యంత్రమును ధరించిన మాత్రమున ఎటువంటి నర్మలకార్యములయినను నెరవేరును. శత్రువులు లొంగిపోవుదురు. పరీక్షలలోను న్యాయస్థానములలోను రేస్, లాటరీపందెములలోను గెలువవచ్చును. దారిద్ర్యము నివారించును. ఇది పని చేయుచేదని నిరూపించుటకు రు 10/- బహుమతియిచ్చుదము. ఫీసు రు 2/- లు సంవత్సరాతో రు 8-4-0 లు బంగారు మూతితో రు 12/- లు.

MAHASHAKTI MANTRA ASHRAM
No. 7 P. O. Parabalpore, Patna.
(S 87)

సౌందర్యము శరీరములోపలనేగలదు

స్టెరన్సు పెరోక్సైడ్ క్రీం

అని ఒక సామెత వున్నది. మానవుని ముఖవర్చస్సు శరీరములోపలి అవయవములమీదనే ఆధారపడియుండును. సుఖవిలాసము వికారముగా నున్నను వాస్తవముగానున్నను అది లోపలి రక్తనాళములబట్టి మారుచుండును.

స్టెరన్సు పెరోక్సైడ్ క్రీం దీనిని వాడినచో రోమకూపములు శుభ్రపడి, రక్తనాళములు క్రమముగా పనిచేయును. మరియు, చర్మముమీద మచ్చలు, మొటిమలు మొదలగు నవి మాసిపోవును.

మీరు నేటినుండియు తప్పక

స్టెరన్సు పెరోక్సైడ్ క్రీం

వాడుడు

మందుల గుడాణములలో ప్రతిచోటను దొరకును.

Stearns, C. (S-77)

ఇండియా లైఫ్ బెనిఫిట్ అస్యూరన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: కోయంబుత్తూరు.

చైర్మన్:

సు-రా-శ్రీ రావుసాహెబ్

సి. యం. రామచంద్రచెట్టియార్

అవర్‌సీస్, బి.ఎ.,బి.ఎల్,

అడ్వకేట్ ప్రెసిడెంట్, డిస్ట్రిక్టు

ఎడుకేషనల్ కౌన్సిల్. కోయంబుత్తూరు

ఇన్సూరెన్సు సంబంధించిన సమస్తవిధములకు

సౌకర్యములు

స్కీములు అనుసరించి పథకములపై గలవు

మాకంపెనీలో భీమాచేసి నిర్విచారముగానుండుడు.

ఏజన్సీ మరియు బ్రాంచీలకు వ్రాసి కనుగొనుడు.

సెక్రెటరీకిగాని లేక క్రిస్టమస్‌లో

ఆంధ్రదేశమున

సంచార మొనర్చబోవు చైర్మన్‌కుగాని.

"అపక్వశాకాహారాద్వైత సిద్ధాంతము"

వైద్యపరమగు పక్కరలేక రోగములు కుదుర్చుకొనుట, పంటపక్కరలేక ఆహారము తినుట, బజారులు సంతలకెళ్లి పదార్థముల నేకరించుట, సుఖపరమగు పక్కరలేక స్వయంకృషి పలికి స్వచ్ఛందజీవనము చేయుట తెలియనగును. పోస్టేజి గాక రు 2-0-0.

బొల్లాప్రగడ సుందరగోపాలరావు,

రాజమహేంద్రవరం చిరునామాకు వ్రాసి తెప్పించుకొనవచ్చును లేక

ఆంధ్ర గ్రంథమాల,

7, తంబుచెట్టివీధి, మదరాసు.

ప్రకృతిచికిత్స

ఎట్టివ్యాధులైనను మందులకు శస్త్రములకు అలవికానివి యెట్టిస్థితియందైనను చికిత్సకులవ కాంతిని సౌఖ్యమును రోగికి కలుగజేయగలిగినది యీచికిత్స ఒకటియే. ఈ విషయములు తెలుసుకొనుటకు ఉత్తరప్రత్యుత్తరములద్వారా సలహాలు పడుపుకొనుటకు రాజమహేంద్రవరమందుండి చికిత్సజేయుటకు బొల్లాప్రగడ సుందరగోపాలరావుగారికి రాజమండ్రి, టపాబిళ్లలు వుంచి వ్రాయవలెను. (170-2)

పరిశ్రమ విద్య

ఛాయాచిత్రమానయంత్రము 1 భాగము:—ఇందు ఫోటోలుతీయుట, డెవలప్పింగ్, యెయింగ్ పద్ధతులు గలవు. వెల 0-8-0

డిటో రెండవభాగము:— బ్రోమైడు ఎన్లార్జిమెంటు, ప్లాటినో టైపు, పచిత్ర ఫోటోలు, చేతిపుడ్డపై ఫోటో దిగుట గలవు వెల 0 8 0.

విద్యార్థులు 2 వ భాగము:—దీనిలో మందు ఫోటోలకు కావలసిన సామానులు, ఎలెక్ట్రిక్ కనెక్షనులు, ప్రతిపెట్టుట, రసాయనాలు సబ్బులు వగైరా గలవు. వెల 0 8-0

బెంబదర్శిని:—ఇందు ఫోటోలు కావలసిన ప్లేట్లు, ఫోటోబ్లాకులు తయారుచేయుపద్ధతు తీసుకలవు.

ఆంధ్ర గ్రంథమాల,

(153 2) నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు.

ఆంధ్రదేశవార్తలు

విలేఖకులకు విజ్ఞప్తి

ఆంధ్రపత్రికయందు దేవైన వార్తావిశేషములు ప్రచురింపవలెనని వ్రాయు స్వకీయవిలేఖకులుగాని, ప్రత్యేక విలేఖకులుగాని, యితరులుగాని ఆ యుత్తరములపైచిలానము 'సంపాదకుడు, ఆంధ్రపత్రిక' యని వ్రాయవలెను. కార్యాలయమునందెవరిపేరునగాని పంపవలదు. ప్రకటనాది విశేషములను వ్రాయునపుడు 'మానేజరు, ఆంధ్రపత్రిక' అని వ్రాయవలెను. విలేఖకులీ యంశములను గమనింప విజ్ఞప్తి.

విలేఖకులు వార్తలను పంపునపుడు అవి జరిగిననాడుగాని, మరునాడుగాని పంపవలసి యుండు నయితే తెలిసికొన గోరెదము. అటులు పంపకున్నయెడలను ఆలస్యమైనయెడలను ప్రచురణార్హములు గాజాలవు. (సంపాదకుడు)

కొనకంచి (కృష్ణాజిల్లా)

ఆరోగ్యవారము

24-11-35 తేదీనుండి ప్రారంభింపబడి 30 వ తేదీ వరకు ఆరోగ్యశుభవారమహోత్సవము కొనకంచి బందిపూతెం గ్రామములో జయప్రదముగా నిర్వహింపబడెను. (ఒ. వి)

వైకరం

హరిజనధర్మకునికి సన్మానము

రామచంద్రపురం తాలూకా రామవరం గ్రామవాసులు శ్రీ కల్లమిల్లి బసవిరెడ్డిగారు కచ్చిట, నలబది దినములనుండి జరిగిన కాలక్షేపమును జేయుచుండిరి. గతబంధు 21 తేదీని యాధిపర పట్టాభిషేక మహోత్సవమున శ్రీ రెడ్డిగారిని పాఠశాలకు వేసుకుపై నూరేగించిరి. పల్లకీపట్టిరి. కాపుడక లొసంగిరి. సన్మాన పద్యములు సమర్పించిరి

కథాంతరము, 24 తేదీని 2000 ప్రజలకు అన్నదానము గావింపబడినది.

(ఒ. వి)

ఆదవాని

(స్వకీయ విశేషము)

అద్వైతమతోపన్యాసము అన్నదానము

డిసెంబరు 2:—

యం. సంజీవప్ప అండు సన్సువారు, దీపసాదలకు అన్నదానమును చేసిరి. సుమారు 16 వేలు లీదలు భుజించినట్లు అంచనా వేయబడెను. ఆమ కాలములో నిట్టి యన్నదానము జరుపుట చాల అరుదు.

దత్తాత్రేయభజనమండలి

ఈ మండలివారు రాబోవు 9-12 35 తేది నాటి దత్తాత్రేయస్వామి మహోత్సవమును ప్రతి సంవత్సరమువలన్న నీ సంవత్సరము విపులముగా జేయుటకై ప్రయత్నములు జరుగుచున్నవి అనేక భక్తశిఖామణులు కుసుమ, ఉపన్యాసకులును, కథకులనును, ఆహ్వానములు బంపుచున్నారు.

శ్రీ పునర్వివాహము

వరుడు శ్రీ భమిటి సన్యాసయ్యగారు వయసు 25" వర్షపు పిలకా నారాయణగారి కూతురు సౌ॥ లక్ష్మీనరసమ్మ వయసు 13 సం॥ వివాహమును ఉర్లాంలో శ్రీయుత బం॥ మల్లయ్యశాస్త్రిగారు తమ యింటిలో స్వయముగా చేసినారు. దాన విధిగా వివాహ సంస్కారమును మల్లయ్యశాస్త్రిగారి దంపతులే జరిపించినారు. (ఒ. వి.)

రెండవ ఆంధ్ర యల్. ఐ. యం. వైద్యుల కాన్ఫరెన్సు

గుంటూరు, నవంబరు 30 —

ఆంధ్ర యల్. ఐ. యం. వైద్యుల సమావేశము డిసెంబరు రెండవవారములో జరుపనిశ్చయించడమయినది. దేశీయవైద్యులందరును యీ సమావేశమందు వైద్యశాస్త్రసంబంధమగు చర్చలందు పాల్గొనవచ్చును. ఔషధ మూలికలు, ఔషధముల ప్రదర్శనముకూడ యుండును. ప్రదర్శనశాలయందు స్థూపము, గుసుములవివరములకు డిసెంబరు 10-వ తేదీలోగా నా పేర వ్రాతగలరు. ఆహ్వానపత్రము పత్యేకస్థలమును రు 5 లును, ప్రతినిధిరుసుము రు 2 లును యల్. ఐ యం. వైద్యులు నున్నూ, యితరులు విడిటగ రుసుము రు 2 లు నున్నూ, డిసెంబరు 10-వ తేదీలోగా అందజేయగోరెదను. ఇతరవిషయములు గుమ్మగారు ప్రచురించబడును. నా పేర వ్రాసి తెలిపికొనవచ్చును.

డా॥ తాతోపల్లి లక్ష్మీకాంత రావు

యల్. ఐ. యం. సెక్రెటరీ, గుంటూరు జిల్లా

యల్. ఐ యం, అసోసియేషన్.

బల్లారి

మ్యునిసిపలు హైస్కూలు బహుమతులనొసగు దినము

(స్వకీయలేఖరి)

బల్లారి, డిసెంబరు 3:—

భారతదేశము నూత్నరాజకీయ పరిణామము నకు లోనగుచున్నదనియు, దానిభావిని పొడగానుట కిష్టమైనవారికిని వీలులేదనియు, ఎవరికి వారే సమాలోచనలు పల్పి, ఆట్టి ఆలోచనల ప్రకారము నడవకలానుట కనుగుణ, అంతరంగిక సంఘ కక్షులకు ప్రాముఖ్యము నొసంగక దేశభాగ్యోదయమే పరమావధిగ నిలుకొనెడు, స్త్రీ పురుషులు దేశమునకిట్టి యవసరములో ముఖ్యావశ్యకమనియు, యౌవన సమయమే బాలజీవితమునకు పునాది నిర్మించుట కనువైన యవసరమనియు, అటులయందు పాల్గొని విద్యార్థులు తమ దేహమునోర్ధార్థములను పెంపొందించుకొన వలయుననియు, శ్రీయుత టి. భాస్కరరావుగారు వి. సి. యస్., బల్లారిజిల్లా కలెక్టరుగారు నిన్న సాయంత్రము మ్యునిసిపలు హైస్కూలు బహుమతుల నొసంగు సమావేశమునకు అధ్యక్షత వహించు సందర్భమున గంభీరోద్బోధనము చేసిరి. శ్రీమతి లక్ష్మీభాస్కరరావుగారు కృతార్థులైన విద్యార్థులకు బహుమతుల నిచ్చిరి సభకు పలువురు స్త్రీ పురుషులు, బాల బాలికలు హాజరైరి.

ప్రారంభంలో సభ ప్రారంభమైంది స్కూలు విద్యార్థులు చాచా నాటకప్రదర్శనము నిచ్చిరి. పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శేషాంతముగారు, స్కూలు రిపోర్టును చదివిరి.

స్కూలులో 800 విద్యార్థులు కలరు. పాఠశాల గృహము పెంచవలసిన ఆవశ్యకత కలదు, వసతిగృహముకూడ అవసరము. పాటశాలలో పాఠ్యాంశములకు ఇటీవల గవర్నమెంటువారిచే గ్రాంటు చేయబడిన ప్రాతజీతముల స్కీములనుకూడ, భాస్కరరావుగారిని, పాఠకర్తర స్టూడెంట్ వారి నిపోర్టు అభినందించెను. యస్ ఆర్. పట్టణ, గారికి కైజరిహింద్ పతకము బహుమానములు వారు అభినందింపబడిరి. భాస్కరరావుగారు తమ పరమనను తమ పరమమిత్రుడైగారి తరపున కృతజ్ఞతను తెల్పుచూ, పాఠశాల అభివృద్ధికరము గానున్నదనియూ, ఉపాధ్యాయులు తమ వృత్తిని ద్విగుణీకృతోత్సాహముతో నొనరింపవలయునని యూ, విద్యార్థులు ఆటలు, స్కౌటు పథ్యంగుసు పాల్గొని, భారత భావినిర్మాణమునకు తగి యుండవలయునని కూ ఉపన్యసించిరి. శ్రీమతి లక్ష్మీభాస్కరరావుగారు బహుమతుల నొసంగిరి.

అంతట సభ ముగిసెను.

నిఖిలాంధ్ర ఆయుర్వేద విద్యాపీఠము

నిఖిలాంధ్ర ఆయుర్వేద విద్యాపీఠము యొక్క అవుసర సమావేశ ది 8-12-35 తేదీ భీమవరం సినిమాహాలులో మధ్యాహ్నము గం 1 కు సమావేశమగును. నిఖిలాంధ్ర ఆయుర్వేద విద్యాపీఠము యొక్క అభివృద్ధిని గూర్చియూ, విద్యాపీఠము ఆంధ్ర వైద్యమండలితో దోకీభవించి పనిచేయుటను గూర్చియు చర్చింపబడును. గనుక సభ్యులెల్లగా తప్పక దయచేసి ప్రార్థిన ఆంధ్ర వైద్యమండలి మంత్రియగు వైద్యవిద్వాన్ చిట్టి నారాయణమూర్తిగారు మొదలగువారు పత్రము వచ్చేయుదురుగా

దిగవల్లి సూర్యనారాయణశర్మ,

విద్యాపీఠ మంత్రి.

కన్పించుటలేదు

10 సం॥ వయస్కుడగు, పేరు సుబ్బారావుగారు. చామనచాయ సుగుట మచ్చలుండును. తల్లి తండ్రులగూర్చి ప్రశ్నించిన చెప్పలేదు. గుర్తించిన వారు దిగువ నుదాహరించిన పైచిలానమునకు వ్రాయుడు,

గుమ్మా సన్యాసయ్య,

కాస్టు ఆఫీసు, జంషెడ్పూరు, వైయూ.

తాతాసాహెబ్ (బి. యస్. ఆర్.)

బెజవాడతాలూకా పల్లూరుపాలెంలో హిందీప్రచారము

27-11-35 తారీకున ఇచ్చట జి. వెంకటరత్నంగారిద్వారా హిందీప్రచార ప్రారంభోత్సవము జరుపబడెను. మాస్టరు సూ॥ సీతారామయ్యగారు. రాష్ట్రభాషా విశారద, మొత్తం 21 యువతి బాలబాలికలు విద్యనభ్యసించుచున్నారు కాసులలో కలిపిన వీరవిద్యార్థులకు ఉచితముగా శిక్షనొసగబడును. ప్రస్తుతం దక్షిణభారతహిందీ ప్రచారసభవారి ప్రాథమిక, మధ్యమ రాష్ట్రభాషా ఈ మూడు క్లాసులు జరుగుచున్నవి. (ఒ వి)

పశ్చిమగో॥ జిల్లా దంపుడుబియ్యపు సంఘము

శ్రీయుత బాబు రాజేంద్రప్రసాదుగారిచే ప్రారంభోత్సవము చేయబడిన పశ్చిమగోదావరి జిల్లా దంపుడుబియ్యపు సంఘము తాలూకా కార్యస్థానము ప్రస్తుతము తణుకులో స్థాపించినదనుగా నావ యంగలిటివండి యాభత్తు ముత్తర ప్రత్యుత్తరములను. గాని తాలూకా యితరవిషయములను తెలుపుచు వినగోరువారు "పశ్చిమగోదావరి జిల్లా దంపుడు బియ్యపు సంఘకార్యస్థానము తణుకు పశ్చిమగోదావరిజిల్లా" అని వ్రాయవలయును.

నెల్లూరు

ప్రెస్సు అక్రుకేసు

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు డిసెంబరు 1:—

శ్రీయుతులు చుండి జగన్నాథము, రాని ఆదిశేషయ్యగార్లపై ప్రెస్సుఆక్టుక్రింద 6 నెలలు శిక్ష విధించిన సమాచారము పాఠక మహాశయులకు తెలిసియే యున్నది. వీరు అపీలుచేసి దామోదరమీరాగ, నెల్లూరు సెంట్రలు జయిలునుండి విడుదల కాబడి నిన్న (30-11-35) నెల్లూరు జిల్లాకోర్టులో హాజరు అయిరి వీరి అపీలు డిసెంబరు నెల 11 తేదీకి వాయిదా వేసిరి

ఆరోగ్యవారము

నెల్లూరు పురమున ఈనెలలో ఆరోగ్యవారము జరుగును దానిలో జి యస్. దేవిగారు మనోయాత్రు చేయుదురు.

మొల్లజయంతి

నెల్లూరు ప్రోగ్రెసివ్ యూనియను వారి ఆదరణక్రింద మొల్ల జయంత్యుత్సవము యీ డిసెంబరునెల తేది 8 న జరుగును. శ్రీమతి కంచనపల్లి కనకమ్మగారు అధ్యక్షత వహించెదరు.

గోపాలరెడ్డిగారి రాక

శ్రీయుత జెజ్జాల గోపాలరెడ్డిగారు (ఆంధ్రరాష్ట్రకార్యదర్శి) కలకత్తాలో నెల్లూరు నకు వచ్చిరి.

కాంగ్రెసు సామ్యవాదసమముతరపున ప్రచారము

(స్వకీయ విశేషము)

ఏలూరు నవంబరు 18 —

కాంగ్రెసు సోషలిస్టు పార్టీతరపున ఆంధ్రరాష్ట్రమందలి వివిధజిల్లాలలో ప్రచారముచేయుటకొరకై అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టు పార్టీకార్యనిర్వాహక సభ్యుడగు శ్రీయుత దివాకర్ మెహతాగారును, ఆ॥ రా॥ కాంగ్రెసుసోషలిస్టు పార్టీ కార్యదర్శిగారగు శ్రీయుత బసవరాజు శ్రీ రంగనాయకులుగారును గలవు ఆంధ్రజిల్లాలలో యగల ప్రచారము జేయుచున్నారు

వారి కార్యక్రమము మీక్రింద వివరింపబడినది-

విశాఖపట్టణము నవంబరు 29, విజయనగరం నవంబరు 30, బరంపురం డిశంబరు 1, 2, తూర్పుగోదావరిజిల్లా డిశంబరు 3, 4, 5 తేదీలు, పశ్చిమగోదావరిజిల్లా డిశంబరు 6, 7 తేదీలు, కృష్ణాజిల్లా డిశంబరు 8, 9 తేదీలు, గుంటూరు జిల్లా డిశంబరు 10, 11 తేదీలు.

అఖిలభారత సైకిలు యాత్రికునిరాక

కలకత్తాలో విద్యార్థిగా నున్న ఎమ్. ఎస్. ముజుందారు అను బరోడాసంస్థానవాసి యగు యువకుడు, సైకిలుమీద అఖిలభారత యాత్రకు బయలుదేరి, భారతదేశ పశ్చిమ, దక్షిణ ప్రాంతములయాత్ర పూర్తిచేసి నేడిటకు వచ్చెను. ఇచటనుండి కొలదిరోజులలోనే జయలుదేరి, కలకత్తాకు వెళ్లెనని సూచించెను.

కవిటెం

కవిటెం, నవంబరు 26:—

మా గ్రామపంచాయతీబోర్డు మెంబర్లయెన్నిక 27-10-35 తేదీని జరిగి యీగ్రామపంచాయతీకు మెంబర్లు ఎన్నుకోబడిరి. కాంగ్రెసువారు 10 మందిని మున్సిఫు జస్టిస్ వారున్ను ఎన్నుకోబడిరి. ది 25-11-35 తేదీని ప్రెసిడెంటు వైస్ ప్రెసిడెంటు యెన్నికలుకూడా జరిగి యీక్రింద వారలు యెన్నుకోబడిరి.

1 మేడపాటి తాతయ్య - (ప్రెసిడెంటు) (కాంగ్రెసు), 2 దాట్ల బ్రహ్మరాజు (వైస్ ప్రెసిడెంటు), 3 అక్కిళ్ల వెంకట్రామయ్య, 4 పరకాలా వెంకటసూర్యనారాయణ, 5 పోతంశెట్టి పల్లారెడ్డి, 6 కడలి నాన్న, 7 గుబ్బల వెంకటేశు, 8 గాజు వెంకట్రామయ్య, 9 కిర్లపెద అప్పన్న, 10 తిరపట్ల నారాయణుడు, (ఆంధ్రా), 11 పల్లమల్లి రామిరెడ్డి, జస్టిస్, 12 కర్రి రెడ్డెయ్య, 13 కర్రి నర్సిరెడ్డి

శ్రీపాండురంగ గుర్కాఖాయి దేవాలయ స్థాపితము

పై దేవస్థానపు స్థాపితార్థము పలువురు పలు కష్టంబులకు లోనై లోతేరకు దేవస్థానమునకు తీర్మానమునాచేసి యున్నారు. అటి దేవకార్యము ముగింపుచేయుటకు భక్తులు ద్రవ్యసహాయమునకు గలదున్నది. ఇందువలన సర్వులను పైకార్యము చేయుటయందు శ్రద్ధవహించి పని పూర్తికాగుటకు ద్రవ్యసాహాయ్యంబు చేసి రంగనకు కృపకు పాత్రులగుదురని నమ్మియున్నాము. పై కార్యనిర్వహణార్థము భక్తజన సంఘముగా భక్తులు దేశమాత్రగా వింపబోవుచున్నారు. కనుక భక్తులెల్లను తోడ్పడి కార్యసాఫల్యతను గావించెదరని నమ్ముచున్నాము

ఆర్యవైశ్య పాండురంగ భక్తజనసంఘం,

నెల్లూరు.

ఆంధ్రయూనివర్సిటీ కాలేజీ పూర్వవిద్యార్థి సంఘము

(స్వకీయవిలేఖరి)

ఆచార్య మామిడిపూడి వేంకటరంగయ్యగారి అధ్యక్షతను ఏర్పడుట

విశాఖపట్టణం, డిసెంబరు 1:—

ఆంధ్రయూనివర్సిటీ కాలేజీల పూర్వవిద్యార్థి సంఘము తేది 29-11-35 వ ఆచార్య మామిడిపూడి వేంకటరంగయ్యగారి అధ్యక్షతను ఏర్పాటుచేయబడినది. పైకాలేజీల పూర్వవిద్యార్థులందు సుహృద్భావము పెంపొందింపుటకు యూనివర్సిటికో వారికుండు పరిచయమును వృద్ధిచేయుటకు నిది ఏర్పాటు చేయబడినది. సాలుకు రూపాయిచందా నిచ్చువారు సభ్యులగనుందురు. శ్రీయుతులు కె. వి. పున్నయ్య, వి. సుందరరావుగారలు కార్యదర్శులుగను శ్రీయుతులు ఉన్నవ బాలసుందరరావుగారలు అమ్మిగాజు సూర్యనారాయణరావు, మందలపర్తి ఉపేంద్రశర్మ ॥ శ్రీన ఆచార్యులు, పి వెంకటరావు పి. సీతాపతిరావు, సోమంచి యజ్ఞేశ్వరశాస్త్రిగారలు సహ సంఘసభ్యులుగా నెన్నుకొనబడిరి.

ఉరవకొండలో ఆరోగ్యవారోత్సవము

ఈ నెలత్సవముయొక్క కార్యదర్శి యిచ్చు వ్రాతయునున్నది:—

ఉరవకొండలో జాతీయ ఆరోగ్యశుభవారోత్సవము నవంబరు 23 తేదినుండి 27 తేదివరకు జరుపబడెను. మొదటిరోజు సాయంకాలమూ పట్టణములో ఊరేగింపుగనూత్, సభ జరుపబడెను. పట్టణ సబ్ మేజిస్ట్రేటు అగు ఏ. రాజగోపాలచెట్టిగారిచే ఉత్సవము ప్రారంభింపబడెను. హెల్తు ఇనస్పెక్టరగు హెచ్. లక్ష్మణరావుగారును, స్కూలు హెడ్‌మాస్టరగు పి రాఘవేంద్రాచారిగారును సభలో సముచితముగా మాట్లాడిరి. ఆరోగ్యవారోత్సవముయొక్క ప్రాముఖ్యమును బోధించిరి. రెండవ రోజు ఉదయం వ్యాయామక్రీడలు, వక్తృత్వపోటీలు జరుపబడెను. 25 తేది ఉదయం పాఠశాలబాలురచే సంగీత సదర్శనము, న్యాయపరమపోటీలు జరుపబడెను. 26 తేది ఉదయం ఆరోగ్యవారోత్సవసంఘము పట్టణములోని పాఠశాలలు, కాఫీక్లబ్బులను, వీధులను, మరుగుదొడ్లను, ఆంధ్రాపేటలు నివాసస్థలములను దర్శించెను. సాయంకాలమున హెల్తు ఇనస్పెక్టరు మేళితులాంతరు సహాయమున ఆరోగ్యసమయిక ఉపన్యాసములు గావించెను 27 తేది ఉదయం శిశుప్రదర్శనము జరుగబడెను. బీదపిల్లలందరికి తలంటుస్నానము, పాలు, పంచదారలు యివ్వబడెను సాయంకాలమున హైస్కూలులో బహుమతులు పంచిపెట్టబడెను. బహుమతులు పంపకముకు అనంతపురం, కడప, జిల్లా ఎక్సయిజ్ శాఖవారు టి వి అప్పల సుందరముదలియారుగారు అధ్యక్షతవహించిరి. వీరిభాగ్యచే బహుమతులు పంచిపెట్టబడెను. టి లక్ష్మీపతిగారు బి పిల్లల ఆరోగ్యసూత్రాలు చిన్న యుపన్యాసము గావించిరి. పై నివెంకటరావుగారు వ్యాయామ విద్యను ప్రదర్శించిరి. అనంతరము ఉపన్యాసము తరువాత హైస్కూలు విద్యార్థులచే నిరోధ ప్రదర్శనము జరుపబడెను. జనులెల్లందరికి మిఠాయి పంచిపెట్టబడిన తరువాత ఉత్సవము ముగిసెను.

డొరగాయలు - పచ్చళ్లు

రాజమండ్రి, డిసెంబరు 2:—

మాజిల్లా మంచిరకపు మామిడికాయలను ఊరగాయకు పేరుగాంచినవి. చిరకాలమునుండి మేము రంగూను బర్మామేడలికిన్ని, బొంగాయి కలకత్తా, మద్రాసు, సూర్యాపేట మొదలగు, అన్నపట్టణము యూరప్ దేశములకును విరివిగా కొత్తబున్నలలో పీలుచేసి పట్టుచేయుచున్నాము. మంచి జాతిమామిడికాయలో మాగాయి, ఆవపచ్చడి, తొక్కుడుపచ్చడి 10 రకములున్ను, గొప్పరకం నిమ్మకాయ, దబ్బకాయ (గ్రేపుఫ్రూటు కాయ) పలుపులు, పెద్దకారం మంచి నెల్లికాయ (ఉసిరికాయ) చింతకాయ, గోంగూర పచ్చడి 3 సంవత్సరములకరకు ఘాటును మంచి పనితో మరబ్బావలె నిల్వవుండుటేగాక మంచి రుచి గలదై పట్టుచేయుచుము.

దేవరపల్లి వేంకటనరసింహస్వామి,

రాజమండ్రి.

రేపల్లెతాలూకా కాంగ్రెసుసంఘము

కాంగ్రెసు జిల్లా మహోత్సవ కార్యక్రమము నిర్ణయించుటకు యీ నెల 7 వ తేది రేపల్లెతాలూకా కాంగ్రెసు సభ్యుల సమావేశము రేపల్లె పట్టణమున జరుగును గాక కాంగ్రెసుసభ్యులు అభిమానులు విచ్చేయు ప్రార్థితులు.

పాతూరి సుబ్బయ్య,

వలివేటి నాగేశ్వరరావు,

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘసభ్యులు.

పట్టణ నిర్మాణశాఖ

1934-35 సం॥ నివేదిక

మద్రాసు ప్రభుత్వ పట్టణ నిర్మాణశాఖ గత సంవత్సరము పనిచేయుటగూర్చి లౌను ప్లానింగు డైరెక్టరుయొక్క నివేదికను ప్రకటించుచు, ప్రభుత్వమువారీక్రింది యుత్తరువు గావించిరి:—

పట్టణ నిర్మాణచట్టము గత సంవత్సరాంతము నకికి మద్రాసు నగరము మరియు 89 స్థానిక ప్రాంతములు, కలిసి మొత్తము 82 మునిసిపాలిటీలయందు అమలులోనుండెను. చట్టముయొక్క 8 సెక్షను క్రింద అన్ని మునిసిపాలిటీలను సాధారణ పట్టణ నిర్మాణ స్కీమును తయారుచేయుటకు పూనుకొనినప్పటికిని 16 మునిసిపాలిటీలు మాత్రమే ప్రారంభ ప్లానులను పంపెడివరకు సాధారణ పట్టణ నిర్మాణస్కీమును ప్రభుత్వమునకు చేరలేదు. చట్టము నుండిన 89 పంచాయితీ ప్రాంతములలో ఆరుష్ణొట్టయి పంచాయితీ ఒక్కటిమాత్రమే సాధారణ పట్టణనిర్మాణస్కీమును తయారుచేయుటకు పూనుకొనెను. ఇంతవరకు అభివృద్ధి తృప్తికరముగలేదు.

నివేదిక సంవత్సరాంతము నకికి 57 స్కీములు సాంక్షనుచేయబడెను. మూడు స్కీములు ప్రభుత్వమువే రద్దుచేయబడెను

నివేదిక సంవత్సరములో అన్ని స్కీములను యేదోయొక లోపముండుటచే తిరుగగొట్టబడినందున గ్రామ స్కీ మేదియును సాంక్షనుచేయబడలేదు. పట్టణ నిర్మాణశాఖనిచేత సంవత్సరములో 550 గృహనిర్మాణ దరఖాస్తుల పరిష్కారము విషయమున మద్రాసు కార్పొరేషనుకు, కాలికట్టు మునిసిపాలిటీకిని, సలహాయిచ్చెను. మరియు, కార్మికుల గృహములు, పార్కులు, ఆటభూములు, మునిసిపలు భవనములు, మొదలగు 183 స్కీముల విషయమునకూడ సలహాయిచ్చెను. పట్టణముయొక్క 12 సెక్షనుక్రింద ప్రభుత్వము కోరబడిన స్కీములను పంపుటలో అనేక మునిసిపాలిటీలు చాల ఆలస్యము చేసెను. సాధ్యమగు నంతవరకు ఆలస్యమును తప్పించుటకు ప్రయత్నింపవలెను.

ప్రైవేటు గృహముల అభివృద్ధి క్రమపరచుటకు అన్ని మునిసిపాలిటీలను మద్రాసు జిల్లా మునిసిపాలిటీ చట్టముయొక్క రోడ్డు నిర్మాణ నిబంధనలను మరియు గృహనిర్మాణ నిబంధనలను అనుసరించుటయందు తగిన శ్రద్ధతీసికొనవలెను.

నివేదిక సంవత్సరాంతము నకికి మద్రాసు కార్పొరేషను, మరియు 58 మునిసిపాలిటీలందు గ్రామపట్టణ నిర్మాణ కమిటీలను నియమించెను. వీటిలో 23 కమిటీలకు పట్టణ నిర్మాణ నిబంధనలయొక్క 23 నిబంధన క్రింద అధికారము లొప్పగింపబడెను. తక్కిన మునిసిపాలిటీలు యింకనాలస్యము చేయకుండ పట్టణ నిర్మాణ కమిటీలను నియమింపవలెను. ఈకమిటీలు వెలలొక్క పారిదైనను సమావేశమగుచుండ వలెనని నిబంధనలు చెప్పుచున్నను, నివేదిక సంవత్సరములో అనేక కమిటీలు సమావేశము కాకుండుట విచారకరము. ఈమునిసిపాలిటీలు పట్టణ నిర్మాణ చట్టముయొక్క 80 సెక్షను క్రిందను పట్టణ నిర్మాణ నిబంధనలయొక్క 67 నిబంధన క్రిందను, సరియైన లెక్కలనుంచ వలెను.

నివేదిక సంవత్సరములో 12 మునిసిపాలిటీలును, 14 పంచాయితీలును, పారిశ్రామిక స్థలములను నిర్ణయించెను. తక్కిన స్థానిక సంఘములు యింక నాలస్యము చేయకుండ పరిశ్రామిక స్థలములను నిర్ణయింపవలెను.

పట్టణ నిర్మాణశాఖ నివేదిక సంవత్సరమందు చాల యుపయోగకరమగు కార్యము నిర్వహించినను, తగినంత అభివృద్ధి గాన్పించ లేదు.

శ్రీ దుర్గానర్సరీ

శ్రీ దుర్గాకళామందిరము

బెజవాడ

గాంధిమహాత్ముని ఆశీర్వచనములతో స్థాపింపబడినది. పోటులుచేయుటకు మంచి తరుణము. పూయొద్ద అన్నిరకముల దేశీయ, విదేశీయ ఫలపుష్పజాతులు, మొక్కలు, అంట్లు, విత్తనములు ప్రశస్తమయినవి సరసమైన ధరలకు దొరకును. తోటలనుగురించి సలహా ఉచితముగా నీయబడును. దయచేసి మానర్సరీకి విచ్చేయ ప్రార్థితులు.

ముమ్మిడి లక్ష్మీనారాయణ, బి. ఏ. (153-2)

బెంగుళూరు చందాదార కొక విజ్ఞప్తి

మా ఆంధ్ర దిన, వారపత్రికలు భారతి మాసపత్రికలను చందాదారులు కందచేయుటకును, చందాలను వసూలుచేయుటకును, శ్రీయుత పి. వి. సుబ్బరాయుడుగారిని మా ఏజంటుగ 1-12-35 తేదీ లగాయతు నియమించినారము గాన చందాదారులందరు వారి చందాలను క్రమముగా సదరు పి. వి. సుబ్బరాయుడుగారికి చెల్లించి పత్రికలను వారిద్వారా స్వీకరింపవలెనని కోరుచున్నారము.

వ్యవస్థాపకులు,

మదరాసు పరిశ్రమలు

పరిపాలనా నివేదిక

ఇంగ్లాండునకు ఎగుమతులు హెచ్చెను
నేతపరిశ్రమలకు సహాయము

1935 మార్చిలో అంతమయ్యే మదరాసు పరిశ్రమల శాఖ పరిపాలన నివేదికపై ప్రభుత్వము వారి ఉత్తరువు యీ దిగువరీతిగ గలదు:—

ముఖ్యమగు ఘనపాయముల ధరలు మొత్తమ్మపై తగ్గియుండుటవలన యీ రాష్ట్రమునకు బయటవరకు పలికే సత్తువు కలిగినది. కాని ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమల వ్యాపారము అభివృద్ధి చెందుటచే ముఖ్యమగు వస్తువులు ప్రత్తి జనుము, వేరుసెనగ, ధాన్యము, బియ్యము, పీచు, కొబ్బరి నూనె, ఆముదము, ఆముదపుగింజలు ధరలు పెంచుక హెచ్చి, ఫలపాయములకు, పరిశ్రమల వస్తువుల ధరలలో గల వ్యత్యాసము తగ్గినది. ఘనపాయముల విలువ యేక హెచ్చినది. వర్తకము యథాప్రకారముగ అభివృద్ధి చెందుచున్నది. ఈ వత్సరము 193 కంపెనీలు రిజిస్టరు చేయబడినవి. అందులో 106 వర్తకము, పరిశ్రమలకు సంబంధించినవి. అంతకు ముందువత్సరము 167 లో 79 మాత్రమే పరిశ్రమలకు సంబంధించినవి. బ్యాంకింగు వ్యాపారము యెక్కువయ్యెను. వేరుసెనగలు నూనె తీసుటకి 41 వంతున తగ్గినందున రైల్వేగూడ తగ్గినది. మాంగనీసు, సుద్ద, భోజ్యతైల నోడ్యుల్సు ఉత్పత్తి యెక్కువయినది. అభ్రకం మాంగనీసు యీ వత్సరము విలాతికన్న యెక్కువగ ఎగుమతి చేయబడినవి. పుబ్బరకము, జిప్సము ఉత్పత్తి తగ్గినది. నూలు, వస్త్రముల ఉత్పత్తి యెక్కువయినది. ఇదివరకు కన్న యెక్కువ నూనెలు తయారయినవి. మదరాసు నేతిరుగుళ్లు సరకు నాణ్యము హెచ్చి వాటి వ్యాపారము తగ్గినది. కాని కొద్దిమాసముల క్రింట ఆఫ్రికా పడమటితీరమునుండి గిరాకి హెచ్చి వ్యాపారము హెచ్చినది. జీడిగింజలు, కొబ్బరిపీచు, తేయాకు, లబ్బరు, నిమ్మ డిస్టిలేషన్, చందన తైలము ఎగుమతులు హెచ్చినవి. తోళ్ల పరిశ్రమ సంతృప్తికరముగ లేదు.

విదేశవ్యాపారము

యుద్ధారంభపుఖండమున మారకపు నిబంధనలు వర్తకపు ఒడంబడిక లలోటాల నిబంధనలు మున్నగు ప్రతి బంధకములున్నను చెన్నరాష్ట్రపు వ్యాపారము అదేశముతో నూటికి 4% హెచ్చెను. అన్ని దేశములతో నీవ్యాపారము రూ 41-28 లక్షలు హెచ్చినది. ముఖ్యముగా బ్రిటిషు సామ్రాజ్యము వలన ఎగుమతులు రూ 174-65 లక్షలు హెచ్చినవి. అందు రూ 94-25 లక్షలు ఇంగాండు పాట్లు ండు వలెపోయెను. ఇంగాండునకు పోయిన సరకులలో ముఖ్యమయినవి వేరుసెనగ పప్పు, పిండి కాఫీ, తేయాకు, రబ్బరు, మేకతోలు, గొర్రెతోలు, తాళ్లు, పొగాకు, ప్రత్తి.

పరిశ్రమలకు ప్రభుత్వపోషణచట్టము అమలు నందుండి 12 సంవత్సరములలో పరిశ్రమల అభివృద్ధికి ఘనకార్య మేదియు చేయలేదు. తగినన్ని పరిశ్రమలు దరఖాస్తులు రాకుండుటకు కేవలము ఆరి మాంద్యతయే కారణము కాదని 1931 లో కలిగిన పరిశ్రమలకై గ్రాంతర చేర్పడుటయే నిదర్శనము.

మెట్టూరువద్ద కొత్త పరిశ్రమలను చెంపొందించుటను గూర్చి పరిశ్రమల శాఖ డైరక్టరుగారు విచారించి నివేదిక పంపిరి. దాని గూర్చి ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు. సేలం జిల్లాలో ముక్కి ఇనుము దొరకుచున్నది. దాని పరిమాణము చాలి అచట ఉక్కు పరిశ్రమ యేర్పాటు చేయుటకు వీలున్నదేమో పరిశోధించుటకై భూగర్భశాస్త్ర నిపుణునొకని పంపమని ఇండియా ప్రభుత్వమువారిని కోరడ మయినది.

గృహపరిశ్రమలు

ఆర్థిక మాంద్యత నవసరించి, వ్యవసాయదారుల ఫలసాయముల ధరలు పడిపోవుటచే వారి రాబడికి తోడ్పడునట్లు గృహపరిశ్రమ లేమయిన అనుసరించుట అవసరమని అందరు నుత్రించి యున్నారు. ప్రస్తుతము యిందుకు చేనగ్గముల నేతపరిశ్రమ తప్ప వేరేయు అంతగా ఉపకరించదు. ఈ శాఖవారు యీపరిశ్రమయందు క్రొత్త గ సుఖమగు సాధనములు, పనిగిడ్డంగులు కనిపెట్టిరి. కాని ముఖ్యసమస్య యేమన చేనగ్గముల నేతవస్త్రములు విక్రయించుటకు మార్కెటు పెంపొందించవలెను. ఇండియా ప్రభుత్వమువారు చేతినగ్గముల పరిశ్రమను సహకార పద్ధతులను పెంపొందించుటకై ధనసహాయము చెసిరి. ఈ సంవత్సర ప్రారంభమున రాష్ట్రీయ నేతపని అండ్ పంపుము స్థాపించబడినది. ఈ సంఘము 1935-36 సం॥ నందు పని ప్రారంభమగునని ఎంచబడుచున్నది. ఇది జయప్రదముగ జరుగుటకు నేతపనివారు లోడ్డవలసి యుండును

అందుకి కాకున్న కొంపలకై, పని కల్పించు వేరొక పరిశ్రమ పట్టునూలుపరిశ్రమ. దీనికి కూడ ఇండియా ప్రభుత్వమువారు తాంతిధనసహాయము చేసిరి. ఇందు పరిశోధనకార్యము యీ వత్సరము ప్రారంభమయినది.

మదరాసులో నున్న పిస్టోరియా లెక్నికలు ఇన్‌స్టిట్యూటు, వారు ప్రభుత్వమువారొసంగిన రూ 3000 సాలీనా గ్రాంటు సహాయమున ఏజెంటులు లండనులో ఏజెంటులను నియమించిరి. ఆతద్వారా మదరాసు గృహపరిశ్రమల వస్తువులను లండనులో రూ 3,787 విలువ గలవి విక్రయించిరి. ఆ ఏజెంటు కోరునట్టి రకములను ఉత్పత్తికారులు తయారు చేయవలసియుండును మదరాసుపరభ బ్రిటిషు పరిశ్రమల సంత, మిలాంపంత, టోరెంటు ప్రదర్శనములం దుప్రదర్శింపబడెను

చక్కెర పరిశ్రమ

పోటీవలన యీ వత్సరము చక్కెర ధర తగ్గినది. 1935-36 సం॥ చక్కెరపంట ప్రజలకు అవసరమగు దానిలో పగ ముందునని అంచనా వేయబడెను. చెరకు గుడ్డెలను, చక్కెర కర్మాగారములను మెరుగుపరచుట కాగలవు. అయినను, పరిశ్రమశాఖవారు సహాయము చేయుచున్నను, క్రొత్తగ యేర్పడిన చక్కెర కర్మాగారములు పరిగ పని చేయుటలేదు. ఖర్చులు తగ్గించుకొనవలసి యుండును. చక్కెర కర్మాగారములందు బాధ్యతగల పనులను నిర్వహించు ఉద్యోగులు నియమింపబడుటకై ఆంధ్ర విశ్వవిద్యాలయమున వృత్తివిద్య నేర్పుటకు నెలకు రూ 60 చొప్పున ఆగ్రోనును, జాంబాబాజు టెక్నికలు ఇన్‌స్టిట్యూటులో చదువుటకు నెలకు రూ 60 చొప్పున యిరువురకును స్కాలర్షిపుల ప్రభుత్వమువారొసంగిరి.

ప్రభుత్వమువారు నడపుచున్న రెండు వాణిజ్య సంస్థలలో కాలికటు సబ్బు కర్మాగారమునందు రూ 6,559 లాభము, మదరాసు ప్రభుత్వ పరిశ్రమల ఇంజనీరింగు కర్మాగారమునందు రూ 18,310 నష్టము వచ్చెను.

క్రొత్త రాజ్యాంగముండని ప్రదేశములు

ఏవియో జనవరి నెలాఖరున ప్రకటింపబడవచ్చును

ఢిల్లీ, డిసెంబరు 3:—

తగిన నాగరికత లేకుండుట అంత రాజకీయ బాధ్యత వహించుటకు అనర్హము లనుకారణమున ఇండియాలో కొన్ని ప్రాంతములలో క్రొత్త రాజ్యాంగధానము ప్రవేశపెట్టరాదని నిశ్చయించియుండిరి.

ఏయే ప్రదేశములు ఇట్టి ప్రాంతములుగా పరిగణింపవలెనో, తమతమ రాష్ట్రముల విషయమున రాష్ట్ర ప్రభుత్వములు తమ అభిప్రాయములను ఇండియా ప్రభుత్వమునకు తెలియజేసినవి. ఒక్క రాష్ట్ర ప్రభుత్వము మాత్ర మింకను తెలియచేయలేదు. త్వరలో రాష్ట్రప్రభుత్వముల అభిప్రాయములను విచారించి, తమయభిప్రాయమును ఇండియాప్రభుత్వమువారు తెలియబరతురు. బహుశః జనవరి నెలాఖరున ఈప్రదేశముల పట్టికను ఇంగ్లాండు ప్రభుత్వము ప్రకటింపవచ్చును. (యు. ప్రె.)

సమ్మెలు

ఇండియా ప్రభుత్వ నివేదిక

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 3:—

బ్రిటిషిండియాలో అంతటను 1935, సెప్టెంబరు 30 తేదీతో ముగిసిన 3 నెలలలో కార్మికులు, మిల్లు యజమానులతో, 41 సార్లు తగవులాడిరి. అన్ని మిల్లుల కలిసి, తగవులు ఫలితముగా పని జరుగని రోజులు 171,138.

ఈ తగవులకు చాల మట్టుకు కారణము, జీతముల గురించియు, పని గంటలగురించియు యజమానులకు కార్మికులకు ఏర్పడిన అభిప్రాయ భేదమే

8 తగవులు బొంబాయి, 7 తగవులు బెంగాలు, 5 బర్మా, 4 అస్సాంలు, 3 మద్రాసు 2 పంజాబు, 2 సంయుక్తరాష్ట్రములలో జరిగెను. తగవులు జరిగిన మిల్లులు, ప్రత్తిమిల్లులు, ఉన్నిమిల్లులు, జనపనారమిల్లులు, రైల్వే కార్యాలయములు, రైల్వేగనులు. (యు. ప్రె.)

కేంద్రనియోజకకమిటీ

మధ్యరాష్ట్రములో విచారణ

బీరారుకు హెచ్చుస్థానములు కోరబడుట

నాగపూరు, డిసెంబరు 3:—

కేంద్రనియోజక కమిటీ మధ్యరాష్ట్రములో విచారణ సలుపుచున్నది నేడుదయము మధ్యరాష్ట్రమును నియోజకములుగా విభజించుట మొదలగు విషయములపై రాష్ట్రనియోజక కమిటీ యొక్క అభిప్రాయమును కనుగొనెను.

మధ్యాహ్నం వివిధప్రతినిధుల అభిప్రాయములను విరెను. మధ్యరాష్ట్రములో బీరారొక భాగము బీరారుకు మధ్యరాష్ట్ర శాసన సభలో 38 స్థానములలోగ వలెనని బీరారు ప్రతినిధి వర్ధా నాయకులు ఎస్. బి. తంబిగారు కోరిరి. అసలు మధ్యరాష్ట్ర శాసనసభలో మొత్తముస్థానములే 112, మధ్యరాష్ట్రములలో ఇతర ప్రదేశములు, కన్న బీహార్‌లోని పెజీలు విద్యాధికులు గా 32 స్థానము లొసగుట అవసరమనిరి.

మధ్యరాష్ట్రములో మిగత ప్రదేశము తరఫున ప్రతినిధి కర్నూనకు నాగపూరులగు సర్ వారిపింగు గారు, బీహారుకు ఇన్ని స్థానములు ప్రత్యేకింపవలదనియు, రాష్ట్ర నియోజక కమిటీ నిర్ణయించిన 27 స్థానములు చాలునియు కమిటీఎదుట వాదించిరి. బీరారువారి స్థానములు కొప్పుకొనవలెనని రి. మధ్యరాష్ట్రమునకు 2 శాసన సభలు లేవు. ఒక్కటిమాత్రమే గలదు. ఆ శాసనసభలో స్థానములగురించియే తగాదా. (యు. ప్రె)

అరవన్కాడు కార్డైటు ఫ్యాక్టరీ

10 వ కార్మిక సమావేశము

ఎస్. సత్యమూర్తిగారి అధ్యక్షోపన్యాసము

అరవన్కాడు, డిసెంబరు 1:—

నేడిచట పదవసమావేశమైన కార్డైటు ఫ్యాక్టరీ కార్మిక సమావేశమున కధ్యక్షత వహించిన త్రిమూళి యస్. సత్యమూర్తిగారి క్రింది విధముగ నుపన్యసించిరి:—

ఇండియాలో సైనికశాఖకు తుపాకిమందును తయారు చేయుచున్నది. ఒక్క అరవన్కాడు ఫ్యాక్టరీయే యని నమ్ముచున్నాడను 1914 యుద్ధమున 1200 మంది పనిచేయుచుండిరి. యుద్ధానంతరము శాంతిస్థాపన మైనపిదప తమునేవకు తగిన బహూకృతి జరుగునను ఆశతో కార్మికులు కష్టించి కష్టములన్నిటికిని ఓర్చి పనిచేసిరి ప్రభుత్వమునకు ప్రశంసనీయమైన సేవ నొనర్చిరి. కాని దురదృష్టవశమున యుద్ధానంతరమున వ్యయకర్తనముచే పెక్కు వర్షములు పనిచేసిన పనివాండ్రుకూడ ఎట్టి ఉపకారచేతనము లేకుండ తొలగింపబడిరి పనివాండ్రు పెక్కు వర్షములనుండి పనిచేయుటచే వారిని శాశ్వతముగ కొలువులో నున్నవారిగ నెంచవలసియున్నను వారిని తాత్కాలికముగ పనిచేయువారినిగ తీర్మానించిరి.

కార్మికులు జీవించుటకు ఆధారముగ నుండు వేతనములను బహుయగ్గులనటుల చేయుటకు పనిలో సౌకర్యము లుండునటులను ప్రమాదములచే చనిపోయిన పని చేయుటకు వీలులేకుండ ఏర్పడినపుడును ఉపాధిని కలుగజేయుటకు (భీమా) వృద్ధాప్యమున పనిలేనపుడు చిక్కులు లేకుండ గడచునటుల చేయుటకును (భీమా) దేశీయ మహాజనసభ భావించుకొన్నది. ఈ వైఖరిని కాంగ్రెసువారు కరాచీ తీర్మానమున ప్రకటించిరి. ఆర్థిక కార్యక్రమమును ప్రధానపత్రికలను నిర్వహించిరి. కాన దేశీయ మహాజనసభ మీ క్షేమమునకు పాటుపడి మీ కష్టిక్షాంతియు లేకుండ చేయుటకు సిద్ధముగ నున్నదని మీకు నేను అభయ మీయగల అవకాశ మబ్బినందుల కెంతయు సంతసించుచున్నాడను. కాంగ్రెస్ సాధించుటకు పూనుకొన్న స్వరాజ్యము వీరలకు ప్రజలు నూటికి 98 గురి కొలబడేగాని కడుపు నింపివారికి నూటికి ఇద్దరికొలబడే గాదని చిత్తరంజనదాసుగారు తెలియు నిజమును పలికిరి. ఈ మాటలు పొంకకొలఱకు ప్రయోగింపబడినవి కావు. ఈ దేశమునకు నిజమగు ప్రజాస్వామ్యము ఏర్పడినపుడు నిజమగు రాజకీయాధికారము యుక్తవయస్కులదే యగును. యుక్తవయస్కులకు నియోజకాధికారము కల్గుటకు కాంగ్రెస్ పనిచేయుచున్నది. ప్రజాస్వామ్యము వచ్చినపుడు లక్షోపలక్షలుగ పారిశ్రామికులు కార్మికులు కర్షకులు పాల్గొనెదరు వ్యవసాయ పారిశ్రామికులను ఎటులనియమించి వారినే పని చేయించవలెనో వారి నెట్లు ఆదరించునదీ పేర్కొనియుండెను. పనివాండ్రకు వేతనముల నేర్పరచుటకుకూడ వారికే అధికారము గలదు. ఈసభలో మీరందరును తీర్మానములగురించి మీకోర్కెలను ప్రభుత్వమునకు తెలియజేయుడు.

ప్రత్యేకముగ మీరు కోరుకునది జీవించుటకు వీలుపడేతనము. అదియే సమంజసమైన కోరిక మీరుపనిచేయుచు పరిస్థితులందు కొండప్రదేశమున వసించుటచేతను గృహవసతి వైద్యసహాయము విద్యాసౌకర్యము లుండుటకునియమించి మీకు నెల 1 కి 5) రూపాయలవేతనము నిచ్చుట ఎంతయు సబబు మీయజమానులు ఇండియాప్రభుత్వమువారు వారికివిషయమై ప్రత్యేకముగ బాధ్యతగలదు. స్వకీయులు తప్పించుకొనవటుల ప్రభుత్వమువారు తప్పించుకొనజాలరు. ఇండియాప్రభుత్వమువారు తమ కార్మికులను చక్కగ ఆదరించి ఇతరులకు మార్గదర్శకులుగ నుండవలెను. మీకోర్కెలను ప్రభుత్వమువారు సానుభూతితో ఆలోచించి నెరవేర్చుదురని ఆశించెదను. ఇతర ప్రభుత్వ కొలువులు శాశ్వతముగ నున్నటులే మీ కొలువుకూడ శాశ్వతముగ నుండవలెనని మీకెండవకోరిక. తాత్కాలికముగ పని చేయువారుగ మీరు తలంచబడుట ధర్మముకాదు. తగిన ఉపకారవేతనము లేకుండ మిమ్ములను త్రోసివేయుట పాడికాదు. మీ కొలువును ఆకర్షణీయముగ శాశ్వతముగ నుండునటుల పింఛను లుండునటుల చేయవలెను. ఇతర ప్రభుత్వ కొలువువలెనే మీ కొలువుకూడ ఏర్పడవలెను.

వృద్ధాప్య పింఛనులు వ్యాధిగ్రస్తులైనపుడు పనిలేనపుడు జీవితము గడచుటకు వీలుపడుటల ఏర్పాటును (భీమా) చేయవలెనని మీరు కోరిన మూడవ కోరిక కూడ అంగీకరించవలసినదే. ఇవి అసమంజసమైన కోర్కెలు కావు. ప్రభుత్వమువారు మీ కోర్కెలను అంగీకరించువరకు ఆందోళనము సల్పుచునే యుండవలెను. ప్రభుత్వము మీ కోర్కెలను సాగించవలెనన్న మీరు కూడ చేయవలసిన పని ఉన్నది. కార్మికులందరును తమ యూనియను పట్ల విశ్వాసముతో ప్రవర్తించవలెను. సంఘభావమేమెఱ్ఱబడు. కార్మికులకు ఇంగ్లండులో ట్రేడ్ యూనియనులు ఎంతయో యుపకార మొనర్చెను. ఆ ట్రేడ్ యూనియను సభ్యులవిశ్వాసముతో ప్రవర్తించుటచే వారు తమ కార్యములను సాధించగలిరి. మీరందరును ట్రేడుయూనియనులో చేరి చందాలనిచ్చి విశ్వాసనీయముగ ప్రవర్తించవలెను. అపుడు మీకు ఎదురొడ్డగల వారుండరు ఇదియే మీ సౌఖ్యము.

మీరందరును వ్రాయను చదువను నేర్చిరని నమ్ముచున్నాడను. పిరట్లుచేయుగల్గితిని చదువుటను అభ్యాసముచేసికొని ఆధ్యాత్మిక భౌతిక జ్ఞానమును అభివృద్ధిచేసికొనవలెను. మీలో చదువురానివారున్న వారందరును తక్షణము ఆలోచనము లేకుండ చదువను వ్రాయను నేర్చుకొనవలెను. మంచిసాంఘిక గుణములను నేర్చుకొనవలెను. మీలో త్రాగుడు అలవాటు లేదనినమ్మెదను. ఒకవేళ ఎవరైన అట్టిఅలవాటుగలవారున్న దానిని త్యజించవలెను. మీరు మితవ్యయమును నేర్చుకొనవలెను. స్వదేశీ వస్తువులనే కొనవలెను. ఆత్మవిశ్వాసము ఆత్మగౌరవమును పౌరుషమును కల్గియుండుట అత్యవసరము. మీరు న్యాయముగ ప్రవర్తించి సమర్థులుగ పనిచేసి అపుడు యజమానులను మిమ్ములను బాగుగ ఆదరించి మీకోర్కెలను నెరవేర్చవలెనని కోరవలెను.

మీరు ఇచ్చెడి ప్రాలిటేటుపండు మొత్తమునకు తక్కిన సగమును సమానముగ ప్రభుత్వమువారియేదో వారికు తెలియవస్తుంది. ప్రభుత్వమువారుకూడ వీరు విరమించునపుడు పనిచేసిన సంవత్సరములకు సంవత్సరము 1 కి 1 నెల జీతమును ఉపకార భృతిగనియ ఏర్పాటులను చేయవలెను. ప్రభుత్వమువారు మీకోర్కెలను అంగీకరించవలసినదే. మీకు పింఛనులు నీయవలెను. మీ ఫ్యాక్టరీలో పని ప్రమాదకరముగ నుండుటచే ఆ ప్రమాదములకు పరిహారముగ మీ జీతములో నూటికి 10 చొప్పున ప్రత్యేకభృతి నేర్పాటు చేయవలెను. ఉన్నతతరగతికి మీరువచ్చునటులు శీఘ్రముగ జీతములను హెచ్చుచేయవలెను. మీచే మంచిపని చేయించుటకు మీకు ప్రోత్సాహము నీయవలెను. సంవత్సరమునకు మీకు నెలరోజులు నిండుజీతముతో సెలవుకావలెననుట ఎంతయు న్యాయమైన కోరిక. ఇంతవరకు ప్రభుత్వమువారేల దానిని అంగీకరించలేదో తెలియజాలకున్నాను.

మీలో బీరలింకను ఇంటి అద్దెలనిచ్చుచున్నదీ లేనిదీ నాకు తెలియదు. అట్లు ఇచ్చుచున్నచో అది తప్పు. ఎక్కువ జీతములవారికి ఉచితముగ బసనొసగి బీరలనుంచి అద్దెను వసూలుచేయుట అన్యాయము. ఉన్నవారికిచ్చుట లేనివారికుండ ఇంకను తీసికొనుట చాల అన్యాయము. సెలవు రాజులలోను పనిచేయు గంటలు ముగిసిన పిదపను మీ ఇష్టము లేనిదే ప్రత్యేకముగ జీతము నీయనిదే పనిచేయించరాదు. తక్కువ తరగతిలో నున్నవారిని ఎక్కువ తరగతివారి పనిని చేయించేవారికి ఎక్కువ జీతము నీయవలెను. క్రొత్త ఉద్యోగములు నిచ్చునపుడు పనిలోనున్నవారి కొడుకులు అర్హతను కల్గియున్నచో వారినే నియమించవలెను. ఈ సంగతు లన్నిటిని ఆలోచించి యుచితమగు తీర్మానములను గావించి మీబలమును ప్రపంచమునకు తెలియజేయుడు. న్యాయమగునీకోర్కెలను ప్రభుత్వమువారు నెరవేర్చునటులచేయుటకు కాంగ్రెస్ అసెంబ్లీలో కాంగ్రెస్‌పక్షమువారు శక్తివంచనలేక కృషిసల్పెదరని మీకు అభయమిచ్చుచున్నాడను. కాని మీరందరును మీ యూనియనులో చేరి ప్రబోధమును గాంచి విద్యనుబడసి దురలవాటులను త్యజించి ఆత్మవిశ్వాసమును పౌరుషమును అలవడజేసికొనవలెనని కోరుచున్నాడను. ఈ ప్రసంగములో మనకు ప్రాప్తియున్నది. వచ్చును. మనకు వచ్చినదే మనకు ప్రాప్తి వందేమాతరము.

నంద్యాల

(ఒక విలేఖరి)

లేబరు యూనియను ఎన్నికలు

నంద్యాల లేబరు యూనియను సమావేశము నిన్నటిరాత్రి 7 30 గంటలకు నూనెపల్లె రాముల దేవాలయమునందు జరిగెను. డాక్టరు కైవ సుబ్రహ్మణ్య శర్మగారు అధ్యక్షత వహించిరి.

ఈక్రింద చేర్కొనబడినవారల యీ యూనియనుకు కార్యనిర్వాహకవర్గముగా నెన్నుకొనబడిరి.

అధ్యక్షుడు:— శ్రీయుత బి. సింహాద్రిగారు బి ఏ.

సంయుక్త కార్యదర్శులు:—(1) తోట మద్దులేటిగారు, (2) మద్దెల వెంకటస్వామిగారు.

కార్యనిర్వాహకసంఘ సభ్యులు:—(1) యం. వెంకటాచలం మొదలియారు, (2) తిరువీధి చిన్న సుబ్బాయను, (3) కుమ్మలపెంట వెంకయ్య, (4) పైయ్యను అబ్దుల్ కరీంగారు, (5) గౌరి యేసుదాసు, (6) శిఖరశేషన్న, (7) పఠాను అబ్దుల్లాఖాను, (8) పతంగి వెంకటరమణ.

పశ్చిమ కృష్ణామండల సభ

ఆహ్వాన సంఘసమావేశము

8-12-35 తేదీన జరుగును

ఈ మహాసభ బెజవాడ నగరములో జరుగుటకు పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘమువారు అంగీకరించిరి. కనుక ఈసభాహ్వాన సంఘ సభ్యులు సమావేశము 8-12-35 తేది ఆదివారము ఉదయము 8 గంటలకు ఆంధ్రరత్నభవనమునందు జరుగును. కనుక ఆహ్వానసంఘసభ్యులుగ చేరిన ప్రతివారును ఈ సభకు విచ్చేయుకోరుచున్నాము.

పా. వెం. నాగభూషణం,
మరుపిళ్లచిట్టి అనే అప్పలస్వామి,
జంధ్యాల వెంకటపూర్ణయ్యశాస్త్రి,
తాత్కాలిక కార్యదర్శులు.

పియర్‌లెస్ ఎరాస్‌మిక్ సోప్ యొక్క దివ్యమైన పరిమళము నా కెంతో ప్రీతిగా నుండును.

● మిక్కిలి చాకచక్యముతో నానా విధములయిన పువ్వు సుచ్ఛములనుండి ఈ సబ్బు తయారుచేయుటచేత దీని వాసన మనోహరముగా నుండును.

ఇపుడు ఖరీదు చౌక.

ఈ రహస్యసాధనము పియర్‌లెస్ ఎరాస్‌మిక్ సోప్ కంపెనీవారికి మాత్రమే తెలియును. ఈ వాసన వదలిపెట్టుటకు బుద్ధిపుట్టును. నురుగు మీ శరీరమునకు మృదువుపరచి అతి నాజూకుగా నుండును. పియర్‌లెస్ ఎరాస్‌మిక్ సబ్బు వాడినచో డబ్బు తక్కువ ఖర్చగును. అది నిర్దుష్టముగా తయారు చేయబడుటచేత చాలకాలము వచ్చును.

PEERLESS ERASMIC SOAP

X-EP 449-172 ERASMIC PERFUMERS & FINE SOAP MAKERS, LONDON, ENGLAND

5 గడియారములు యితర వస్తువులతో కలిసి రు 5/-లు

ఈ మంచి యవకాశమును పోగొట్టుకొనకుము.

3 రోల్డ్ గోల్డు ప్లేటెడ్ ఫ్యాన్సీ న్యూట్ చేతి గడియారములు. అందము రంగు 5 సం॥లు గ్యారంటి. ఒక లివర్ జేబుగడియారము. 8 సంవత్సరములు గ్యారంటీ. ఒక బీ టైంపీసు 10 సంవత్సరములు గ్యారంటీ. 14 క్యారటురోల్డుగోల్డుప్లేటెడ్ పాళీతో ఒక స్వరాజ్య ఫౌంటెన్ కలము, బ్యాటరీ గల ఒక టార్చిలైటు ఇవన్నియు కలిసి రు. 5/-లు మాత్రమే. పోస్టేజి ప్యాకింగువేరు. తృప్తిగాలేనిచో సొమ్ము వాపసుచేయబడును.

SHARMA BROTHERS & Co., P. Box No. 2412, (Sec. A. P. Calcutta.)

ఇనాం! క్రొత్త లేడీ క్యాలండర్స్!! ఇనాం!!!

అమెరికన్ యెలెక్ట్రిక్ బయాస్కోప్ మిషన్

(పటములో చూపియున్న ప్రకారమే యుండును)

అయ్యలారా! ఈ సినిమాయంత్రములో ఎలెక్ట్రిక్ పవర్ ఉన్నది. దానిలో ఫిలిం పెట్టులుపేసి త్రిప్పుచు వచ్చినట్లయితే పెద్ద బయాస్కోపులో కనబడు చిత్రములు బహుసులభముగా చూడవచ్చును. దీనిలో అనేకనాట్యములు, పర్కులు, లేడీలు, ఓడలు, మోటారు మొదలైనవి పరుగెత్తునట్లు కనబడును. దీనిలో కనబడు చిత్రములు చూచుటకు ఆశ్చర్యమగా కలుగజేయును. దీనిని జాత్ర, ఉత్సవములు, పిటియందు జనులకు తనూపాయాపించి దీనియొక్క దరను ఒకగంటలో సంపాదించవచ్చును. 1 మిషన్, ఫిలిం, బల్బు, ఎలెక్ట్రిక్ వైయర్, బ్యాటరి, బట్టసహా నెం 1 ధర రు 7-14-0. నెం. 2 రు 6-0-0. 8 గజముల ఫిలిమ్ వెల రు 0-9-0, 6 గజముల ఫిలిమ్ 0-14-0. (ముందుగా డబ్బు పంపువారికి పోస్టేజి యినాముగా పంపబడును.)

విలాసము:— సరస్వా అండ్ కంపెని, 57, తిరుపల్లివీధి, సౌకార్‌పేట, మదరాసు.

శ్యామనగరు ప్రత్తిమిల్లు పనివాండ్ర సమ్మె

నేడు 12 వ దినము

కలకత్తా, డిసెంబరు 4:—

శ్యామనగరు జనరల్ బాడీ ప్రత్తిమిల్లు పనివాండ్ర సమ్మె ప్రారంభించి నేటికి 12 దినము లైనది. ఇంతవరకు సమ్మెలో 4000 మంది పనివాండ్రు చేసిరి. వీరిలో ఓరిసా, మద్రాసు ప్రజలు కలకత్తా చుట్టుప్రక్కల గ్రామములకు చెందినవారు గలరు. పనివాండ్ర జీతములను నాగయనకు రు 3-5 0 నుండి రు 2-8 0 లకు తగ్గించిరి. ఇందులకే పనివాండ్రు సమ్మెకట్టిరి. సెలవు, రైల్వే పాస్, భయస్థమిరిగి వారికి ఇస్టిక్, గర్భస్త్రీకు 6 వారములు జీతముతో సెలవు, గాయపడిన వారికి గాయము సయమగువరకు జీతముతో సెలవు కావలెనని పనివాండ్రు కోరుచున్నారు.

శ్యామనగరులో పనివాండ్ర సంఖ్య ఎక్కువ. రాష్ట్రములో ఎక్కువ కూలివారుకు తిలాగగ, జగద్దాల్ మధ్య శ్యామనగరుండెను. సమ్మెమట్టు ప్రక్కలకూడ ప్రాకునని భయపడుచున్నారు. (యు. ప్రె.)

ఈదిగువ తెలుపబడిన స్థలములకు ఏజంట్లు కావలెను

ప్రస్తుతము పనిచేయుచున్నవారు పనులు చక్కగా నిర్వహించక మాకు చెల్లించవలసిన బాకీలను సకాలమందు చెల్లించక యుండుటచే, మంచి పలుకుబడి, సామర్థ్యముగలవారు, ఆయాస్థలములే నివాసముగా గలవారును యీదిగువ స్థలములకు పక్కన చెప్పిన నగదు ధరావత్తును చెల్లించగలవారు మాత్రమే దరఖాస్తులను పంపగలరు. దరఖాస్తులు అంగీకరించిన [illegible] ధరావత్తు ముప్తిమును [illegible] నగదు ధరావత్తు.

విజయనగరం [illegible]

వ్యవస్థాపకుడు.

అధ్యక్ష రాజేంద్రబాబు నిధి

ఆంధ్రులు రు 35,077 లు సమర్పించిరి

వివిధ మండలములసంఖ్యలు

రాయలసీమమండలములు

	రు. అ. పై.
1 కర్నూలు	1000-15-0
2 అనంతపురం	1081-2-0
3 కడప	1100-15-11
4 చిత్తూరు	1479-4-5
5 శేషాద్రిగారి నిర్జనగ్రామసారము బళ్లారిజిల్లాలో ఆంధ్రభాగములైన ఆదోని, ఆలూరు, రాయదుర్గములు	211-2-2
మొత్తం	రు. 4872-7-6

ఇతరమండలములు

	రు. అ. పై.
1 గంజాం	800-0-0
2 విశాఖపట్టణం	1565-12-0
3 తూర్పుగోదావరి	2726-0-0
4 పశ్చిమగోదావరి	2638-3-9
5 పశ్చిమకృష్ణా	1418-6-0
6 తూర్పుకృష్ణా	2282-7-0
7 గుంటూరు	2980-6-0
8 నెల్లూరు	1858-6-9
మొత్తం	రు. 15269-9-6

ఆంధ్రదేశములో కాంగ్రెసు నిర్మాణకార్యక్రమములకుగాను సమర్పించిన మొత్తములు.

1. తూర్పుగోదావరి కాంగ్రెసు మహోత్సవము లో పుగా నిర్మాణము పూర్తికాకలసిన కాంగ్రెసుభవననిర్మాణార్థమై శ్రీ. ఆరవ తిరుపతిరాయుడు గారు కేసినదానము (భూమి యొక్క నెల రు 4,500 లు)	రు 1,000-0-0
2. పశ్చిమకృష్ణా హిందీ విద్యాలయమునకుగాను	రు 10,000-0-0
3. గుంటూరుజిల్లా గాంధి విగ్రహము, స్వజ్ఞస్తంభమునకు గాను శ్రీటి. ప్రకాశంగారు దానము చేసిన భూమి, భవనములు రెండును చేరి మొత్తం	రు 3,500-0-0
4. నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెములో హరిజనవసత్రోత్సవము నకు	రు 484-0-0
మొత్తం.	రు 14,984-0-0
అన్నిమండలముల మొత్తం	రు 35,077 1-0

"రేపటితో నాఆంధ్రదేశ పర్యటనము ముగియనున్నది. ఆంధ్రదేశములోని మిత్రులెల్లరు నా యెడల చూపిన ప్రేమానురాగములకు నే నెంతయు కృతజ్ఞుడను. నేనందర్శించిన ప్రదేశములందంటటను ప్రత్యక్షమైన ప్రజోత్సాహము నిర్మాణ కార్యక్రమమును దాల్చుకని నిమ్ముచున్నాను. కాపనోల్లంఘనోద్యమ దినములలో భారతవర్షమంతటను ప్రజోత్సాహము మిన్నంటియుండెను. మన దేశమా లేంతేలేసి పనులను చేయగలరో, ఎంతటి త్యాగమును సంతరింపజాలుదురో, అదృశ్యమైయుండిన తమగుణములు. కాని, ఆయుత్సాహమును కడవరకు నిలుపుకొనలేమైతిమి. ఆయుత్సాహము స్థిరముగను, శాశ్వతముగనుండు నభ్యాసములవరచుకొనుట మనకర్తవ్యము. దేశస్వాతంత్ర్యము సాధించు టెట్టివికిని సులభసాధ్యము కాదు. ముఖ్యముగ మన దౌర్భాగ్యస్థితులందు దిది మరింత కష్టసాధ్యము. మరొకదృష్టితో చూచితేనో, భారతవర్షమునకు స్వరాజ్యసంపాదనమకంటె సుకరమగు విషయము వేరొండు లేదు.

ప్రస్తుతస్థితిని మన మెంతో పరిశీలింతము. మన స్వభావమునందును, మన సాంఘికజీవితమందును మన కేర్పడియున్న కొన్ని దౌర్బల్యములవలన మనమిదివరలో స్వాతంత్ర్యమును కోల్పోయితిమి. బ్రిటిషుప్రభుత్వమునకు ఈదేశమున స్వతహాగా శక్తి లేదు.

అఖిలభారత ఫెడరేషను

హైదరాబాదు చేరవలెననుట

నవాబు సర్ అక్బరుహైదరీగారి సలహా

(యూనైటెడ్ ప్రెస్)

హైదరాబాదు, నవంబరు 29:—

హైదరాబాదు సివిలుసర్వీస్ పరీక్షలో మొదటి తరగతిగ ఉత్తీర్ణుడైన యభ్యర్థికి సర్ క్యాప్టన్‌గారి స్వర్ణపతకము నిచ్చిన సందర్భమున హైదారాబాదు అఖిలభారత ఫెడరేషనులో చేరుటకెంతయు లాభకరమని నవాబు సర్ అక్బరుహైదరీగారు నిరూపించిరి.

హైద్రాబాదు రాజ్యమున పూర్తిగ పరిపాలనమంతియు సమగ్రముగ ఏర్పడకుండ హైద్రాబాదు ఫెడరేషనులో చేరుట విశేషముగ నుండు నాయని సర్ డబ్లూ. డి. లేథులపరీక్షకుడు లయితకు ట్లాగారు నుడివిరి. హైద్రాబాదు స్వాతంత్ర్యమును వ్యక్తిత్వములను నిలబెట్టవలనని వ్యక్తులు తెలిపిన భావమును కెంతయు సంతసించుచున్నాడనని సర్ అక్బరు హైదరీగారు ప్రత్యుత్తరం బిత్తిరి. హైదరాబాదు స్వాతంత్ర్యము వ్యక్తిత్వమునకును భంగముగ నుండు విధానమున హైద్రాబాదు చేరవలెనని ఆనుటకు ముందుగనే నెంతయో తీవ్రముగ ఆలోచించిన గాని చెప్పజాలవనెను. ఇతర సంస్థానములు చేరినపుడు ఒక్క హైద్రాబాదు ఒంటరిగ దూరముగ నుండుట సమంజసమనిపించుకొనునా? కాని వానివలన ప్రతిబంధకము ఏర్పడును గాన చేరకుండుటకు మంచిది కాదు. ముఖ్య పరిశ్రమలను సాగించుటకు సివిలు సర్వీసు సంఘమువారు ప్రభుత్వ విధానము నంగీకరించిందులకు ఎంతయు సంతసించుచున్నాడనని హైదరీగారనిరి. 15 సంవత్సరముల లోపుగనే ఈవిధానమును సాధించగల్గుదురని నెప్పజాలను గాని ఇంతకాలము వరకు హైదరాబాదు ఫెడరేషనులో పాల్గొనకుండ మిన్నకుండ ఉండగల్గునా?

విశ్వవిద్యాలయ విద్య మున్నగు విషయములలో హైదరాబాదు ఇతరరాష్ట్రములని వాగ్దర్శకులగ నున్నారు. ఇతర విషయములలోకూడ ఇట్లనే ఉండగలదు. సివిలుమనులకూడ ఈవిషయమై పాల్గొనుచున్నారు. సివిలుసర్వీసు కమిటీవారు అవకాశమున్నపుడు సివిలు సర్వీసు ఉద్యోగులకు భాగ్యోదయమును కలుగజేతురనిరి. ఫెడరేషను ప్రారంభముకానంతనే సివిలుసర్వీసు వారికి మరికొన్ని గొప్పయవకాశములు లభించుచు. కాని ఫెడరేషనులో ఇతరరాష్ట్ర ప్రతినిధులతో కలుపుకొని ప్రవర్తించగల సమర్థులగు [illegible] బ్రిటిషు కామన్వెల్తులో ఒక భాగమగు [illegible] మన మందరము ప్రయత్నించవలెను.

దర్భాంగ మహారాజుగారి సన్మానపత్రము

రాజప్రతినిధి ప్రత్యుత్తరము

దర్భాంగ, నవంబరు 30:—

మహారాజాధిరాజా సౌకీమణులారా సభ్యులారా వెల్లింగ్డన్ ప్రభ్వి వాయారోగ్యమును గోరుచు మీరు గావించిన మహోపన్యాసమున కెంతయు నేను కృతజ్ఞుడను మన ఆతిథేయుని కుటుంబమునకు నాకు సంబంధము పెక్కుసంవత్సరములనుండి ఏర్పడినది. అందుచే వెల్లింగ్డన్ ప్రభ్వి నేనును దర్భంగకు ఎప్పుడు వచ్చినను సంతోషముగ నుండును. ఈ సారి మారక ప్రత్యేకవిషయముతో కూడుకొన్నది. 1934 లో తటస్థించిన భయంకరమైన భూకంపము ఈ ప్రదేశమునకు తోకినది. 2½ సంవత్సరముల క్రిందట భూకంపము తోకిన జీవితములో కొన్ని భాగములను జూచితిని. దర్భాంగకు వచ్చుట పడలేదు. స్వయముగ కన్నులార బీభత్సము సంతముగాంచ గల్గితిని. నేడు ఇచట పునర్నిర్మాణమును జూచినాడను. ఇట్టి ఘోరవిపత్తునకు భయపడక బ్రహ్మాండమగు నిర్మాణ కార్యక్రమమునకు దర్భాంగ మహారాజు పూనుకొను టెంతయు ప్రశంసార్హము. పట్టణమును పూర్తిగ క్రొత్తగ నిర్మించెను. సర్ జేమ్సు సిస్టర్ గారెంతయు ఈ విషయమై గొప్ప సహాయమునర్పిరి. మహారాజు జూపిన మహాత్యాగముచే ఈపట్టణ మంతియు పూర్తిగ క్రొత్తగ ఏర్పడెను. ఆయిదులక్షల రూప్యములను భూమిరాశి మొసగుటచే గాక 9 లక్షలను బహుమతిచ్చిరి. ఇంకా 2½ లక్షలను మరలవిరాళము సేకరించెదనని మహారాజు గవర్నరు ద్వారా తెలియచేసిరని మీకు తెలుప సంతసించుచున్నాడను. నేడు వెల్లింగ్డన్ ప్రభ్వి పేరుతో పునాది వేయబడిన ఆస్పత్రిస్థాపనమునకు ఆమెయు నేను సంతసించుచున్నారము. మీజనపని శిలావిగ్రహమును నేను ప్రతిష్ఠించితిని ఆ విగ్రహమును చూచి నంతసేపు మీ ప్రాతస్నేహమెంతయు కంటికి కట్టినట్లగుచున్నది. త్వరలో నేను ఇండియానుండి వెడలిపోనుండుటచే మీకు తెలిపి వీడ్కోలు మనకు మేమెంతయు కృతజ్ఞులము. మీరు దేశమును వీడి పోయినను మాదృష్టిలో మీయు మీ దేశమును మీదనే నిలచియుండును. నాకెందరో స్నేహితులందరును జూపిన ప్రేమకు మేమెంతయు కృతజ్ఞులము. మీరందరును జూపినదయను మరవజాలము. మహారాజు ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిగ నుండునాక యని రాజప్రతినిధి నుడివెను.

(అ. ప్రె)

ఆరోగ్యవారోత్సవములు

పెద్దాపురం, పిఠాపురం, పిఠాపురం గ్రామములయందు ఆరోగ్యవారోత్సవములు జరుపబడినవి.

మైసూరు మహారాజుగారి చిత్రపటము

రైటుహోనరబులు

వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు

మాడరనుకేప్‌లో బహిరంగపరచుట

మహారాజాగారి గుణగణముల ప్రశంస

మద్రాసు, డిసెంబరు 5:—

నేటిదినము ఉదయము 8 గంటలకు ఎప్పటివలె వందలీ మాడరనుకేప్ కాఫీహోటలువద్దకు మైసూరుమహారాజ శ్రీ కృష్ణరాజేంద్ర వుడెయరు బహదరువారి తైలవర్ణఛాయాచిత్రమును బహిరంగపరచు ఉత్సవము గొప్ప వైభవముతో జరుపబడెను.

హోటలు ప్రొప్రైటరు కె. సీతారామారావుగారు ద్వారముఎదుట నిలచి వచ్చిన అతిథులను గౌరవించి లోనికి తీసికొనిపోయిరి.

ఈ సమావేశమునకు అధ్యక్షతను వహింపకలయు నని డాక్టరు యి. రామరావుగారు సర్ పి. యస్. శివస్వామి అయ్యరుగారి కోరుచు, హోటలు ప్రొప్రైటరు అగు సీతారామారావుగారి పరిశ్రమను పట్టుదలను ప్రశంసించి, ఆ చిరకాలమునకు చెన్నపురమున ఇట్టి గొప్ప వ్యాపారమును స్థాపించుట ఆశ్చర్యకర మని చెప్పిరి.

సర్ పి. యస్. శివస్వామి అయ్యరుగారు అధ్యక్షత వహించి, ఉదకమండలమున సీతారామారావుగారు మాడరనుహింగూహోటలు స్థాపించినది మొదలు తనకు సీతారామారావుగారితో పరిచయము ప్రారంభమయ్యెననియు, వారి పట్టుదల నేర్పు చూచి వారు తప్పక వృద్ధి చెందగలరని అభిప్రాయపడెనని యును చెప్పిరి. మైసూరు రాష్ట్రమునుండి మద్రాసుకువచ్చి గొప్పవ్యాపారముచేయుచున్నను తదనంతరపాలకుడు మైసూరు మహారాజుగారి చిత్రపటమును బహిరంగపరుచ వీరు సంకల్పించుకొనుటవల్ల వీరికి మహారాజుగారిపట్ల గల గౌరవము, మహారాజుగారికి మైసూరు ప్రజలపట్లగల ప్రేమ ఆదరణ విదితమగుచున్నదని అధ్యక్షుడు చెప్పెను.

రైటు హోనరబులు

శ్రీనివాసశాస్త్రిగారు

పిమ్మటవక్తలు కరతాళధ్వనులు గావించుచుండ రైటుహోనరబులు వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు మైసూరు మహారాజుగారి ఛాయాపటమును బహిరంగపరచి ఈక్రింది విధమున ఉపన్యసించిరి:—

ఈఉత్సవమునందు పాల్గొనుటకు నాకు అవకాశ మొసగినందులకు మాడరనుకేపు ప్రొప్రైటరు అగు కె. సీతారామరావుగారికి కృతజ్ఞుడను. మైసూరు మహారాజుగారి గుణగణములను వివరించుట అసాధ్యమైన కార్యము. వారిపరిచయము కల్గుటయు ఆనందమును అనుభవింపవలయునే గాని వర్ణించుట సులభమగు కార్యము కాదు. భారతదేశమునందలి ఏ సంస్థానమునైనను మైసూరుతో పోల్చుటకు వీలులేదు. విద్యావిషయములందేమి, పారిశ్రామికాభివృద్ధి యందేమి, బాధ్యతతోకూడిన రాజకీయసంస్థల వ్యాప్తివిషయమునేమి, మహారాజుగారికిని ప్రజలకును గల గాఢమగు అన్యోన్యప్రేమ భిన్నస్థలయందేమి మైసూరు రాష్ట్రము భారతసంస్థానములందు అద్వితీయమైయున్నదని ఎల్లరు అంగీకరించుచున్నారు. ఇంక మహారాజుగారి ప్రత్యేకగుణములు రాజ్యపుప్రజలనే గాక భారతప్రజలనుకూడ ఆకర్షించుచున్నవి. వారి పౌశీల్యము, సమ్రతత, భగవద్భక్తి, పండితసహవాసాభిలాష, లలితకళల్ఆదరణ, అపారమగు ప్రేమ సంస్తవనీయములు. నేడిచటనము ఈ పవిత్రభూమి సుభిక్షముగనుండుట ఆర్యధర్మములనుసరించుచున్న మహారాజుగారివంటి సత్పురుషుల ఉనికివల్లనే యని సర్వెత్రగమనలేమి దేశమునం దొకవిధమగు ప్రతికూలాభిప్రాయ మున్నను త్వరలో ఫెడరేషను విధానము అమలులోకి రాగలదు. బ్రిటిషు ఇండియారాష్ట్రములు, భారతసంస్థానములు ఫెడరేషనుగ ఏర్పడినచో అఖిలభారతదేశమునకును మైసూరు రాష్ట్రము ఆదర్శముగ నుండునని యును, మైసూరు మహారాజుగారు భావిభారత పునర్నిర్మాణమునకు మార్గదర్శకులుగ నుండగలరని యును విశ్వసించుచున్నాను. ఈ సందర్భమున మైసూరు దివానుగారి విషయమై ఒక మాట చెప్పవలసి యున్నది. మైసూరు దివానులుగ మన్నలంకరించు సర్ మీర్జ ఇస్మేలుగారు జనవరి, వారు మన్నలమాల మేమారు మహారాజుగారికి తెలిపి దివాను పదవి అంగీకరింపవలెను (హర్షధ్వనులు).

సభాభివృద్ధియును కోరుచు మైసూరు దివాను సర్ మీర్జ ఇస్మేలుగారు, ఎరి అసోసియేషను ప్రముఖులు పంపిన ఎండిశెట్టులను డాక్టరు యం. రామరావుగారు చదివిరి.

కె. వ్యాపారావుగారు అధ్యక్షులకును గౌ. కాంత్రీగారికిని వందనము లర్పించిరి.

పిమ్మట అతిథులకు అల్పాహారము లొసగబడెను. అంతటితో సభ ముగిసెను. ఈ ఉత్సవమునకు వచ్చినవారిలో ప్రముఖులు, సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యరు, సర్ మోచర్ల రామచంద్రరావు, సర్ పీపా రామేశం, మద్రాసు మేయరు అబ్దుల్ హమీదుఖాను, స్వామి వెంకటాచలం శెట్టి, యస్. సత్యమూర్తి, టి. ఆర్. వెంకటరామశాస్త్రి, కొత్త సూర్యనారాయణరావు, వి. వెంకటసుబ్బయ్య, చక్రవర్తిశెట్టి, సంపు సుబ్రహ్మణ్యంశెట్టిగార్లు.

తిరువాన్కూరు సంస్థాన గ్రంథాలయ విధానము

భారతదేశమునకు ఆదర్శప్రాయము

వావిలాల గోపాలకృష్ణయ్య సహాయకార్యదర్శి ఆంధ్రదేశ గ్రంథాలయసంఘము

చెన్నపురి, డిసెంబరు 8:—

నేటిపత్రికలో చెలువడినవార్త తిరువాన్కూరు సంస్థానమువారు విద్యాభివృద్ధిశాఖతో గ్రంథాలయోద్యమమును చక్కగ్రమిత్రి మున్నచ్చి విద్యాశాఖా డైరెక్టరు గారి ఆధీనమునుక్రింద గ్రంథాలయోద్యమము వ్యాప్తిగావింపబడుటకును, తన్నిమిత్తమగు ఆనుకూల విధానము నేర్పరచి.

"తిరువాన్కూరు విద్యావిషయకముగా నాలుగు భాగములుగ విభజించిరి. ప్రతిపంచాయితీ మును ఒకొక్కభాగములో గ్రంథాలయములు లేని 15 ప్రభుత్వప్రాథమిక పాఠశాలలలో గ్రంథాలయమును స్థాపింతురు. అనగా 4 భాగములమీదను ప్రతిసంవత్సరము 60 పాఠశాలలను స్థాపింతురనుట. ప్రతి గ్రంథాలయముతోడను, పఠనమందిరము గూడ ఏర్పాటు చేయబడును.

ఈ గ్రంథాలయములను, పఠనమందిరములను గ్రామములోని స్త్రీలకునుగాని, పురుషులకుగాని డబ్బు కట్టనవసరము లేకనే ఉపయోగించుకొనవచ్చును. చందా చెల్లించుచో గ్రంథాలయమునందు పుస్తకములను అందికి చదివి ఇద్దరి అధికారము పొందుదురు. చందాగా చెల్లింపవలసినది చాల స్వల్పముగనే యుండగలదు.

ఈ గ్రంథాలయమున కా పాఠశాలప్రధానోపాధ్యాయుడు (గ్రంథాలయాధిపతి భాండారం)గ నుండును వారికి సహాయముచేయుటకు ఒక సంఘముండును. ఇందు ముగ్గురు సభ్యులుందురు. ఈ నియమసుకమునకు (7) ఆనిసెంటు ఇనస్పెక్టరు అంగీకరింపవలెను. గ్రంథాలయ స్థాపనము ఈ సంవత్సరమే ప్రారంభము కాలేదు. అని ఆ సోసియేటెడ్ ప్రెస్ వారు తెలియచేయుచున్నారు. ఇది చాల ముదావహమైన విధానము ఈ పద్ధతిని మన జిల్లాబోర్డులను, మరియితర స్థానిక సంస్థలను అవలంబించుచో ఆంధ్రదేశమున విద్యాజ్ఞాన వ్యాప్తి అమిత చురుకుగ, నత్యంత స్వల్పకాలములో కాగలదు. ఈ విషయమై తిరువాన్కూరు సంస్థాన ప్రభుత్వమువారు అభినందనార్హులు.

గ్రామమునకు కావలసిన విద్యాధికారి ఉపాధ్యాయుడు. వారిపుడు గ్రామసంబంధములేని బాహ్యతలేని ఇతర సంస్థలకు చెందియుండుటచే ఆపలు పాఠశాలలు వానియందలి విద్యావిధానము ఆపంక్తిప్రకరముగ నుండుటకు హేతువుగ నున్నది. అట్టి ముఖ్యలోటు పాటును గ్రామసంఘ బాధ్యత ఈ గ్రంథాలయములకు కలిగియుండవలెను. అందుకై ఆ కీలకమును కనుగొని ఈ సంస్థానమువారు స్థానికులు ముగ్గురుకల యొక సంఘ నియామకము నుద్దేశించుట ముఖ్యముగ గమనింపదగిన విధానము ధనమిచ్చువారొకరు. దానిపై అజమాయిషీ జరుపువారొకరు గతలంపజనదు. గ్రామీయులకును, గ్రామధనముచే మరియొక మార్గముగా నిర్వహింపబడు సంస్థల అధిపతులకును సంబంధము కలుగనిచో బాధ్యతా రహితముగ తమ కెంత ధనము వెచ్చింప బడుచున్నదో గ్రహింపకుండ స్థానిక వైముఖ్యములచేత స్థానిక సంస్థలు ప్రజల కుపయోగము కాకుండ పోవుచున్నవి.

అట్టి మూలసూత్రమును వీరు గమనించుటయు, నేరుగ ప్రత్యేక గ్రంథాలయాధిపతిని నియమించుట యొక ప్రత్యేక వ్యయ మొనరించుట సంస్థానమున కేమి ప్రభుత్వమున కేమి భారము కాగలదు. అంగు సంపర్కమును వీరవలంబించిన విధానము చాల ప్రశంసనీయము.

యావద్భారత దేశమునను నూతన పద్ధతిని ద్రోక్కిన ఈ సంస్థానము వారిని ఈ గ్రంథాలయోద్యమ అభివృద్ధి విషయమున అనేక విధముల ప్రశంసించుచు ఆంధ్రా లీవిధానముతో కార్యచరణమునకు ప్రయత్నింతురు గాక యని కోరుచున్నాను.

గవర్నరువద్దకు రాయబారము

హిందీ సిక్కుభాషలలో

విద్యగఱుపుటగూర్చి

పిఠాపురం, డిసెంబరు 4:—

పరిహద్దు రాష్ట్రములో ప్రాథమిక పాఠశాలలలో హిందీ సిక్కుభాషలలో విద్యగఱపరాదను నిషేధపుటుత్తరువును రద్దుపరుపవలెనని తెలుపుటకై హిందూసిక్కు రాయబారవర్గము గవర్నరును డిసెంబరు 11 తేదీ దర్శింతురు. (అ. ప్రె.)

ఆల్ ఇండియా ఖాదీ అండ్ స్వదేశి యెగిబిషన్,

సంగీతశాఖ,

కాంగ్రెస్ హౌస్ - మదరాసు.

1935 డిశంబరు 8 వ తేదీలోగా దనువవాటికి కార్యదర్శి చేర దరఖాస్తులు పంపుకొనవలెను.

(1) సంగీతశాలావరణములో కొన్ని నియమిత సంఖ్య గల గగులు.

(2) సంగీతశాలయొక్క లోపలను బయటను బోర్డులద్వారా ప్రకటనలు.

(3) మ్యూజిక్ గైడ్ అండ్ డైరెక్టరీలో ప్రకటన. సంగీత పరికరములు, వాద్యవిశేషములు, ప్రచురణములు వగైరాలను ప్రాముఖ్యతనొసగబడును.

పంజాబు క్రిమినలు లా యాక్టు

ఢిల్లీలో ఇద్దరిపై ప్రయోగించుట

ప్రొత్తఢిల్లీ, డిశంబరు 4:—

పంజాబు క్రిమినలు లా అమెండు మెంటు యాక్టు ఢిల్లీ రాష్ట్రమునకు గూడ వర్తించునని డిసెంబరు 1 వ తేది ప్రత్యేక గజెటు ప్రకటనగావించిరి. పూలచందు జైను, హరికృష్ణలాల్ చందు నారాయణగారును, చవైల్ చేహరిగార్లు నియమిత ప్రాంతములలోనే సంచరింపవలెనని పైయాక్టు ననుసరించి స్థానిక ప్రభుత్వమువారు ఉత్తరవుచేసిరి. (అ. ప్రె.)

వివరములు

సి. ఐ. డి. స్పెషలు స్టాఫు యీ మధ్య ఢిల్లీలో చురుకుగా పనిచేయు చున్నారు. కాంగ్రెసు సాంఘిక వారి ఫౌజుల్‌ఖాన్ ఆజ్ఞారీగారి ఇంటిని నిన్నటి రాత్రి సోదాచేసి కొన్ని పుస్తకములను స్వాధీన పరచుకొనిరి.

ఢిల్లీ కాంగ్రెసు సంఘ కార్యదర్శి అగు పూలచందు జైనుగారికి మరికొందరికి పంజాబు క్రిమినలు లా యాక్టు ననుసరించి ఉత్తరవులను జారీచేసిరి. ముందుగా పోలీసువారి అనుమతి గైకొని నిదే ఢిల్లీ రాష్ట్రమును విడిచి వెళ్లవద్దని పూలచందు జైనుగారికి ఉత్తరవు జారీచేసిరి. (యు. ప్రె)

పంజాబు బ్రోకరుపై

కన్యాపహరణ నేరము

ముద్దాయి

రంగనాయకిని బలవంతపెట్టలేదు

బొంబాయి, డిసెంబరు 4:—

మద్రాసు అడ్వకేటు కుమారై అగు రంగనాయకిని (19 ఎంగ్) అపహరించిన నేరము పంజాబి బ్రాహ్మణుడగు కపూరుపై ఆరోపించిరి. నేటి విచారణసందర్భమున ముద్దాయి తీరపు వకీలు యీ క్రిందివిధముగా వాదించెను:—

"ముద్దాయి రంగనాయకికి వ్రాసిన లేఖలను బట్టి చూడగా ఆమెకూడ క్రైస్తవ మతమును స్వీకరించిన తర్వాత వివాహము చేసుకొనదలచినటుల కన్పించుచున్నది. అంతేగాని ఆమెతో కొన్నాళ్లు మాత్రమే కలిసియుంచి, ఆమెను విడిచిపెట్టవలెనెడి కోరిక లేదు. రంగనాయకిని కపూరు బలవంతపెట్టలేదు. ఆకపెట్టి తప్పుడువారికి లాగవలెనని ప్రయత్నింపలేదు. రంగనాయకి తండ్రి సాక్ష్యము నమ్ముటకు వీలులేదు. రంగనాయకి సాక్ష్యము నమ్ముదుచున్నను, ఎందులకనగా కొందరు స్త్రీలు ప్రేమకంటె సత్యమునకే ఎక్కువ ప్రాధాన్య మొసంగెదరు."

కేసును రేపటికి వాయిదావేసిరి.

(యు. ప్రె)

దక్షిణ కన్నడము

జిల్లాబోర్డు ఎన్నికలు

ఎన్నుకొనబడిన 44 గురిలో

27 గురు కాంగ్రెసువారే

మంగళూరు, నవంబరు 30:—

19 స్థానములకు పోటీ జరిగినది. వీరిలో 16 స్థానములకు కాంగ్రెసువారు నిలచిరి వారిలో 11 గురు నెగ్గిరి. మొత్తము 43 స్థానములకు ఎన్నికలు జరిగినవి. వీటిలో 27 స్థానములు కాంగ్రెసుకులభించెను వీటిలో పోటీలేకుండ లభించిన 16 పోటీలో లభించినవి 11 మొత్తము 44 లో ఒకస్థానమునకూర్చి దావాజరుపుచున్నందున ఎన్నికజరుగలేదు. (ఎ పి.)

రామకృష్ణసోదరుని నిర్యాణము

రేపల్లె, డిసెంబరు 8:—

ఇండియా గవర్నమెంటువారి ఉపకార్యదర్శిగారగు శ్రీయుత వెలగపూడి రామకృష్ణ వి. సి. యస్. గారి జ్యేష్ఠసోదరులు శ్రీయుత వెలగపూడి రామయ్యచౌదరిగారు అదివారం 1-12-35 సాయంత్రము 6 గంటలకు నిర్యాణము చెందిరి. రామకృష్ణగారు సోదరుడు చనిపోవునప్పుడు వారిదగ్గిరనేయున్నారు. వారు సోదరుని నిర్యాణముకొరకు దుఃఖసాగరములో మునిగియున్నారు. శవమును చౌదరిగారి సొంతకారులో ఆనాటిసాయింత్రమే రేపల్లెనుండి వారి సొంతగ్రామము లెల్లరాళ్లవాలెం తీసికొనిపోయి దహనక్రియలు జరిపిరి. మరియొక బస్సులో పలువురు బంధుమిత్రులు శవము వెంట జనిరి.

(స్వకీయ విలేఖరి)

ఆంధ్ర యువక వ్యాయామసంఘ

పోటీలు - రేపల్లె

యితర ఫలితములు

రేపల్లె, డిశంబరు 8:—

చెదురుగుడు—ఫైనల్సులో పూర్ణప్రసాదు మెమోరియల్ తెనాలివారు రేపల్లె బోర్డు హైస్కూలు టీమును ఓడించిరి.

చదరంగము:—ఫైనల్సులో బెజవాడ మోతీలాల్ మెమోరియల్ (యస్. సూర్యనారాయణ) గారు, రేపల్లె వెటరన్సు (కాంసూరి సీతారామయ్యగారు) ను ఓడించిరి.

క్యారిమ్సు డబుల్సు:—వెంకటేశ్వర నిలయం (కొల్లూరు) జట్టువారు వెంకటేశ్వర నిలయ్య (కొల్లూరు) మరియొక జట్టువారిని ఫైనల్సులో ఓడించిరి.

సింగిల్సు:—యల్. యస్. శాస్త్రి (కొల్లూరు) బి. సుబ్బారావు (తెనాలి) వారిని ఓడించిరి.

(స్వకీయ విలేఖరి)

గుంటూరుజిల్లా

కాంగ్రెసు చరిత్ర

వివరములు

జిల్లాచరిత్ర తయారుచేయుపని చురుకుగ జరుపబడుచున్నది. మిత్రులు లక్షకమందిని తమతమ దేశసేవా వివరములు పంపమనిగోరగా ఎవి వివరములు పంపమనియెద రనుచున్నారు. అందుకుగాను ఈక్రింది కొన్ని వివరముల నుదహరించుచున్నాను.

1. పేరు.
2. తండ్రి లేక భర్త పేరు.
3. వయస్సు ఇప్పటివృత్తి లోగడవృత్తి
4. గ్రామము, తాలూకా.
5. విద్య యెక్కడయినను (ఆంధ్రము, ఆంగ్లము, హిందీ, సంస్కృతము మంతటను వచ్చియుండిన ఇతరభాషలు, అర్హతలు, పట్టములు, బిరుదులు మొదలగునవి దేశసేవ గ్రామపంచాయితీ తాలూకాబోర్డు, జిల్లాబోర్డు, విద్యాసంఘములు, జీవాదాయసంఘములు, సహకారసంఘములు, హోమురూలవారక సంఘములు, రైతు సంఘములు, శాసనసభలు, విశ్వవిద్యాలయములు, చరఖాసంఘములు, గ్రామపారిశ్రమ్యసంఘములు, హరిజన సంఘములు, కాంగ్రెసుసంఘములు మొదలగు సంఘసేవలు, వగైరా.
7. ఆస్తివివరములు అందువలన గాదనిన వచ్చుచున్న ఆదాయము.
8. దేశసేవకై ప్రభుత్వమువలన బొందినబాధ, శిక్ష, జరిమానా మొదలగు వివరములు పూర్తిగ నిర్వర్తలేను. బాధపడినతేదీ శిక్షనొందిన తేదీ గడువు పెక్కను విడుదల మొదలగునవికూడ యివ్వవలెను.

ఈ పై వివరములతో బాటు ఇంకను తమ కవసరమనితోచిన ఇతరవిషయములనుగూడ నుదహరించిన వారి ఛాయాచిత్రమును తప్పక తెలియాలోని గుంటూరుజిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శికిపంప ప్రార్థన. త్వరపడవలెను.

వావిలాల గోపాలకృష్ణయ్య,

సహాయకార్యదర్శి.

గుంటూరుజిల్లా కాంగ్రెసుసంఘం,

మంగళగిరి, మదరాసు (30-11-1935)

* * * *

రాజకీయఖైద

విడుదలకోరుట

గుంటూరు బహిరంగసభ తీర్మానము

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, డిసెంబరు 2:—

నిన్నటిరోజు సాయంత్రము 6 గంటలకు స్వరాజ్య మైదానములో గుంటూరు కూలి రక్షణ సంఘమువారి యాజమాన్యమున బహిరంగ సభ జరుపబడెను. శ్రీయుత నేతి వెంకట చలపతిరావుగారు అధ్యక్షత వహించిరి. ఆది రాజకీయ ఖైదీలనుండి జబ్బుతో బాధపడుచున్న కామ్రేడ్ అమీర్ హైదరుఖాన్‌గారి విడుదలను గోరుటయందు తీర్మానింపబడెను. శ్రీయుతులు ఆమంచర్ల గోపాలరావు, ఎల్లేపెద్ది వరకింహమూర్తి, నెమలికంటి మృత్యుంజయరావుగార్లును సభలో సమర్థించిరి.

కాకినాడ రేటుపేయర్ల సంఘము

కాకినాడ, నవంబరు 30:—

ఈ సంఘ సాధారణ సభ నిన్న సాయంకాలము గౌతమిలాడ్జి ఆవరణ వ్యవస్థాపక మందిరములో జరిగెను. దివాన్ బహదూర్ సి. రంగనాయకులు నాయుడుగారు సభాధ్యక్షులుగా నుండిరి. తీర్మానింపబడిన విషయములలో కొన్నిటి నీక్రింద తెలియ జేయనడమైనది. పైకిర్జ మీద అర్థసంవత్సరమునకు విధించు రూ. 2 ల పన్ను ఒక్క రూపాయకు తగ్గించవలసిన దనియు, టీకాలువేయు సెంటర్లు ఎక్కువ చేయవలసిన దనియు లేడీ హార్వర్ హాస్టిలునందును రామారావుపేట ఆయుర్వేద డిస్పెన్సరీ యందును టీకాలు వేయు సెంటర్లు పెట్టవలసిన దనియు, ఇంటివద్ద టీకాలువేయుటకు వచ్చినప్పుడు ఎండ అను వేసినను ఒక్కపావులాయే వసూలు చేయవలసినదనియు, రహదారి ఎక్కువగనున్న రోడ్లకు గుమ్మ లేగకుండ తుడిపించ వలసినదనియు మోటారుల శబ్దమును గురించి చేసిన నిబంధనలను సంపూర్తిగా అమలునందు పెట్టించ వలసిన దనియు, రోడ్లు ప్రక్కను లఘు శంక కోడ్లను కట్టించవలసిన దనియు, మ్యునిసిపల్ కౌన్సిలు వారిని కోరుటకు తీర్మానములు చేయబడెను.

డీసెల్ కార్లలో లవాటరీలు (మరుగుదొడ్లు) ఏర్పాటు చేయవలసినదని, కాకినాడ కోస్ట్ రైల్వే స్టేషను రోడ్డుమీద దీపములు పెట్టవలసిన దనియు, ఎస్. ఎం. రైల్వే కంపెనీవారిని కోరుటకు తీర్మానించడ మైనది.

(కొల్లూరు) మరియొక జట్టువారిని ఫైనల్సులో ఓడించిరి.

సింగిల్సు:—యల్. యస్. శాస్త్రి (కొల్లూరు) బి. సుబ్బారావు (తెనాలి) వారిని ఓడించిరి.

(స్వకీయ విలేఖరి)

దక్షిణాఫ్రికాలోని భారతీయులు

వారి స్థితిగతులు నిశ్చలాభివృద్ధి నొందుచుండుట

ఇతరసంఘములతో భారతీయుల సామరస్యము పెంపొందుచుండుట

దక్షిణాఫ్రికాలోని భారతప్రభుత్వపు ఏజెంటుగారి వార్షికనివేదిక

1934 వ సం॥న వివిధచట్టములచే ఏర్పడిన ప్రతిఫలములు వివరింపబడుట

న్యూఢిల్లీ, డిసెంబరు 4:—

దక్షిణఆఫ్రికాలో భారతప్రభుత్వపు ఏజెంటుగనున్న అధికారి 1934 వ సం॥ నకు నివేదిక తయారుజేసి భారతప్రభుత్వమునకు అందజేసెను. అచ్చటనున్న భారతీయులస్థితులు మెల్లమెల్లగ బాగుపడుచున్నవనియు, ఇతర సంఘములతో భారతీయుల సామరస్యము వర్ధిల్లుచున్నదనియు, ఆ రిపోర్టులో తెలుపబడుచున్నది.

నేటాలు ఇండియన్ కాంగ్రెసుకు వ. ఆ. గవర్నరు జనరలు ప్రథమ పర్యాయము ప్రధాన అతిథిగనుండుట

హిందూదేశపు గవర్నరు జనరలుగారి దక్షిణ ఆఫ్రికా ఏజెంటుగారు అందజేసిన నివేదికవల్ల, అతడు సంఘాభివృద్ధికరపనులయందే యెక్కువ శ్రద్ధవహించుచుండినట్లును, యూరోపియనులలో ఎక్కువమందితో వ్యక్తిగతమైన స్నేహమును పెంపొందజేసికొనుటకు ప్రయత్నించుచుండెననియు, పాశ్చాత్యులు భారతీయులమధ్య సామరస్యము, సద్భావములు పెరుగుటకు చాల ప్రయాసపడుచుండెననియు, తెలియుచున్నది. తమ యుద్దేశములు కొనసాగుటకై ఏజెంటుగారు అనేక విందులుజేసిరి. భారతీయ ప్రముఖులును, పాశ్చాత్య ప్రముఖులును అనేకులు ఆ విందులకు హాజరైయుండిరి. ఈ విధముగ ఏజంటుగారు భారతీయులను పాశ్చాత్యులను దగ్గర దగ్గరికి తీసికొనివచ్చి వారి వ్యక్తిగత సన్నిహిత సంబంధములను గట్టిగ ముడిపెట్టుచుండిరి. అంతటితో ఏజెంటుగారు తనవినోదికి, భారత సంస్థీయులకును, దక్షిణఆఫ్రికా ప్రభుత్వమందిరమునకును మధ్య స్పర్శకలుగునట్లు కృషిసలిపిరి. నేటాల్ ఇండియన్ కాంగ్రెసువారు దర్బానులో జూలైమాసమందొక గొప్పవిందుజేసిరి. దక్షిణాఫ్రికా యొక్క గవర్నరు జనరలు గారును, లేడీక్లారెండన్‌గారును ఆ విందుకు హాజరైయుండిరి. ఈ గవర్నరు జనరలు, భారతీయులచే జరుపబడు కార్యములందు పాల్గొనుటకిదియే ప్రథమ పర్యాయము.

ప్రత్యక్ష స్పర్శవల్ల నేర్పడిన లాభములు

ప్రస్తుతపు గవర్నరు జనరలుగారు భారతీయుల కనేక సదుపాయములను కల్పించుచున్నారు. గవర్నరు జనరలుగారు కొన్నిమాసముల క్రిందట పోలిటికలకు ప్రాధాన్యమొసగి భారతీయులు నివసించు ప్రాంతములందు చక్కని రోడ్లను నిర్మించునట్లును, మురికినీటికాలువల పారుదలకు మంచి ఏర్పాట్లను చేయునట్లును, ఈ కార్యములకు ధనమును వెచ్చించునట్లును, చేయుగలిగిరి. జోహాన్‌స్‌బర్గు నగర కౌన్సిలు, ఆ నగరములో ఏషియాటిక్ ఇన్ఫెంట్ వెల్ఫేర్ సెంటర్లను స్థాపించెను. ఏజెంటుగారి ప్రోత్సాహము మూలమున దక్షిణ ఆఫ్రికాలోని ఐశ్వర్యవంతులగు భారతీయులు ద్రవ్యసాయము జేయుటకు ముందుకు వచ్చిరి. వారి విరాళముల మూలముననే అనుపత్రులలో భారతీయులకు ప్రత్యేక స్థానములు (పడకలు) ఏర్పరుపబడినవి.

జాన్ జి రాకోమరునికి భారతీయుల విందు

ప్రస్తుతజార్జి దక్షిణాఫ్రికాకు వచ్చియుండినపుడు, ఏజెంటుగారు భారతీయులకు అనుపత్రులలో ప్రజాతినిధ్యమును ఆర్జించియివ్వవలసిగిరి. ప్రిన్సు జార్జిగారి గౌరవార్థమై చేయబడిన బహిరంగ జేరుకలిమిలోను భారతీయులకు ప్రాతినిధ్యము లభించునట్లు ఏజెంటుగారు చేయగలిగిరి. ఇటాల్ ఇండియన్ కాంగ్రెసు జార్జి రాజకుమారునికి దర్బాలో మహావైభవముతోగూడిన విందును ఏర్పాటుచేసిరి. ఆవిందుకు 350 మంది అతిథులు హాజరైయుండిరి. వారిలో 120 మంది బిరోవా జేష్టులే.

భారతీయులకు ఆహ్వానగౌరవములు

వలస విచారణ సంఘమునకు దక్షిణఆఫ్రికా ఇండియన్ కాంగ్రెసు చేసిన అతిథి సత్కారమునకు కృతజ్ఞత కార్యరూపమున వ్యక్తపరచుటకై, అంతటితోడ విందారగించుటకు దయచేయవలయునని వలస విచారణ సంఘుస్థులు దక్షిణాఫ్రికా కాంగ్రెసు ప్రతినిధులను ఆహ్వానించిరి.

భారతీయుల బాగోగులను గూర్చి విచారణసంఘము ఓపికతో ఆలకించుట

వలస విచారణసంఘమువారు ప్రకటించిన నివేదిక భారతీయులకు సంతృప్తికరమగనుండెను.

వారిప్రాయక శాసన కమిషను ఎదుట, కాంగ్రెసు ప్రతినిధులు, ఏజెంటుగారితోను, వారికార్యదర్శితోను కూడివెళ్లి, సాక్ష్యమునిచ్చిరి. కాంగ్రెసుతో సమాలోచనము జేసి, ఏజెంటుగారును, వారి సెక్రెటరీగారును కలిసి తయారుచేసిన మెమొరాండమును కాంగ్రెసు ప్రతినిధులు పారిశ్రామిక శాసన కమిషనునకు అందజేసిరి. వలస రాజ్యములందు స్థిరనివాసము లేర్పరచుకొనినవారి సంతతివారి సంఘము గూడ ఆ కమిషను ఎదుట సాక్ష్యము నిచ్చినది. అందుచేత దక్షిణాఫ్రికాలో భారతీయుల సంస్థలు రెండు రక్షకులని గలవని ఆ కమిషనువారు గుర్తించుటకు మగుపడ్డారు.

రాష్ట్రీయ ఆర్థిక కమిషనువారి చేత గూడ కాంగ్రెసు ఆదరణ గౌరవములను బొంద గలిగెను. భారతీయుల విషయమును గూర్చి ప్రత్యేక శ్రద్ధతో జూడవలెనని శాసించి యుండబడక పోయినను, భారతీయుల విషయమై ఆకమిషను చాల దయ జూపినది. ఈ విచారణ మూలమున భారతీయులకు ప్రత్యక్ష లాభములు కనబడకున్నను, చాల మేర్లు చేకూరనున్నవి. నేటాలు ప్రభుత్వమునకు ఆర్థిక సహాయము హెచ్చుచేయబడనున్నది. అందుచేత విద్యాభివృద్ధికై ఎక్కువ మొత్తములు వెచ్చింప వీలేర్పడనున్నది. వైద్య సహాయము చేయబడు రీతిలో పూర్తి రామము జరుగ నుండుట చేత భారతీయులకు లాభకరముగ నుండగలదు

మద్యచట్టము, స్లమ్సు చట్టముల విషయమున యిబ్బందులు తొలగింపబడుట

మద్యచట్టము విషయమున విడువని ప్రయత్నములు చేయబడెను. అందుచేత భారతీయుల స్థితులలో కొంత అభివృద్ధి జూపెను. భారతీయులు నూతనముగా మద్యవ్యాపారమునకు దిగుటకు వీలుగాకున్నను, ఉండుగనే ఆ వ్యాపారమును సాగించుచున్న వారికి ఆటంకము లేదియు కల్పింపబడలేదు.

స్లమ్సుచట్టము (అపరిశుభ్రత) ఆచరణలో జెట్టబడుటకి భారతీయులలో భీతిని కల్పించెను. ఈ చట్టము భారతీయుల ప్రాంతములపై రంగుభేదములనుబట్టి ప్రయోగింపబడగలదను భీతి భారతీయులను బాధింప మొదలిడెను. ఈ సందర్భములను గూర్చి ఏజెంటుగారు దక్షిణాఫ్రికా మంత్రిగారితో సంప్రదించిరి. ఏజెంటుగారు సూచించిన తెరవును, మంత్రిగారు, సెనేటు మంత్రిమండలిలో స్లమ్సుచట్టము రంగుభేదములపై ప్రయోగింపబడజాలదని ఘంటాపథముగ ప్రకటించియుండిరి. స్లమ్సుచట్టాచరణ విషయములో మరొక ముఖ్య సంగతి గలదు. స్లమ్సుచట్టమును ఆచరణకు జెట్టుబుచేత యద్భవించు సమస్యలనుగూర్చి చర్చించి పరిష్కరించుటకై దర్బాక్ సిటికౌన్సిలు, కాంగ్రెసుయొక్క ప్రతినిధులను ఆహ్వానించియుండెను.

భారతీయులలో విద్యా వ్యాప్తి

దక్షిణాఫ్రికాలోని భారతీయులలో విద్య అధికముగ వ్యాపించుచున్నట్లు తెలుపబడుచున్నది. నేటాలు ప్రభుత్వము, నేటాలులోని భారతీయుల కృతజ్ఞతను బడసినది. గవర్నమెంటువారు భారతీయుల విద్యకై యిచ్చు సహాయముతో గూడ చేర్చి నేటాలు ప్రభుత్వము పదివేలపౌనులను భారతీయుల విద్యకై వెచ్చించినది. ఏజెంటుగారి సూచనను అనుసరించి బాలికా ప్రైమరీ స్కూళ్లు ప్రత్యేకముగ పెట్టబడనియుండెను. ఇట్టి ప్రభుత్వశాలల పెయిడ్ మినిటిజాబ్గులలో ఈ నివేదికా కాలమున స్థానింపబడినవి.

1926 వ సం॥ నందు భారతీయుల విద్యకై నేటాలు ప్రభుత్వమువారు 2,000 పౌనులను వెచ్చించియుండిరి. నివేదికా కాలమున వెచ్చించబడిన సొమ్ము 86000 పౌనులగ నున్నది. 1926 వ సం॥న బడికి వెళ్లుచుండిన భారతీయ బాలుర సంఖ్య 9680 గ నుండెను. కాని నివేదికా కాలమున అసంఖ్య 18 84 కు పెరిగియుండెను. వీరిలో 4274 మంది బాలికలైయున్నారు. ట్రాన్స్వాల్‌లో భారతీయులకు జోహాన్‌స్‌బర్గు యందు సెకండరీ విద్యకు అవకాశము లివ్వబడెను.

దక్షిణాఫ్రికా భారతీయులలో ఏకమత్య రాహిత్యము

నివేదికా సం॥ నందు జోహాన్‌స్‌బర్గు నగర కౌన్సిలు రాకపోకల విషయమున కొన్ని ఉపనిబంధనలను జేసినది. మునుపటి తిరగతికి జెందిన అద్దె మోటారుబండ్లను పాశ్చాత్యులకును, వర్ణాంతరముల వారికిని ప్రత్యేకించినది. ఈవిభేద కల్పితము, యిష్టపడే తలవెత్తుచేత దాటిపట్ల తమకు గల అసమ్మతిని ఏజెంటుగారు అధికారులకెరిగించిరి. ఆ ఉపనిబంధనను తొలగించుటకు వాగ్దానము యివ్వబడెను.

అఖిలభారత కాలిబంతి జట్టు దక్షిణ ఆఫ్రికాకు వెళ్లియుండినపుడును, బరోడా బాలికా గైడ్లు 22 మంది వెళ్లియుండినపుడును, అచ్చటి భారతీయులలో అధికోత్సాహము ప్రబలియుండెను.

దక్షిణ ఆఫ్రికాయందలి భారతీయులలో ఐకమత్యము లేకున్నందులకును, తత్ఫలితముగా వలస రాజ్యములందు జన్మించినవారి సంఘము ఏర్పడి, వలసవిచారణ సంఘము ఎదుట భేదాభిప్రాయములు తెలుపబడినందులకును ఏజెంటుగారు వ్యసనపడుచున్నారు. కాంగ్రెసుకును, పై సంఘమునకును గల విభేదములను తొలగించి సమాధాన మేర్పడ జేయుటకు సి. యస్. అండ్రూసుగారును, మరెందరో గూడ ప్రయత్నించి విఫలులైరి.

ఇండియాకు తిరిగివచ్చిన వలసవాసులు

వలస రాజ్యములందుండి తిరిగి మాతృదేశములకు పంపబడు విధానము ననుసరించి, నివేదికా కాలమున ఇండియాకు పంపబడిన వారి సంఖ్య 880 నివేదికా కాలమునకు ముందు సం॥ము యీ సంఖ్య 1493 గ నుండెను. అచ్చట వ్యాపారము అభివృద్ధి జెందుచుండుట చేతను, జీవనోపాయములకు వసతులు తగు విధముగ నేర్పడుచుండుట చేతను, భారతదేశమునకు తిరిగివచ్చినవారి సంఖ్య తక్కువగ నున్నది ఇండియాకు తిరిగివచ్చినవారిలో 470 మంది భారతదేశమున జన్మించినవారే, 410 మంది వలస రాజ్యములందుదయించినవారుగ నున్నారు.

కాంగ్రెసు సలుపుచున్న కృషి

పరనిర్మాణ శాసనమందు ఒక నిబంధనలో పాశ్చాత్యులు కానివారికి ప్రత్యేక స్థలములు ఏర్పాటుచేయవలెనను అంశ చొరబడియుండెను. ఆ అంశమును కాంగ్రెసు రద్దుపరిపించ గలిగెను. జీవవ్యక్తులు కలిగియున్న ఆస్తులపై సుంకము నుసేటాలులో విధించకుండులాగున, కాంగ్రెసు రాష్ట్రీయ కార్యనిర్వాహక వర్గమును సంప్రదించి చేయగలిగెను.

ఏజంటుగా రొనర్చుచున్న సేవ

నేటాలులో లాస్కాప్‌వద్ద భారతీయ దుకాణాదారు లీరువురు హత్యజేయబడిరి. ఒంటరి స్థలములందు భారతీయులు నిర్భయముగ నుండుటకై ఆయుధములను కలిగియుండుటకు లైసెన్సులనివ్వవలసినవని కోరి, ఏజెంటుగారు అనుకూల వాగ్దానమునుబొందిరి. దక్షిణాఫ్రికాలో ఇండియా గవర్నమెంటువారి ఏజెంటుగనున్న సర్ మహారాజ్ సింగ్‌గారు దక్షిణాఫ్రికాదేశీయ శాఖాంగపు అధ్యక్షునితోను, ఆసియాఖండపువారి వ్యవహారములను జూచుకొనుచుండు కమిషనరుగారితోను, దక్షిణాఫ్రికా ఇండియను కాంగ్రెసుతోను, రాష్ట్రీయ కాంగ్రెసులతోను సన్నిహిత సంబంధముగలిగియున్నారు. సర్ మహారాజ్ సింగ్‌గారు తమ దక్షిణ ఆఫ్రికా పర్యటనములలో, రోడీషియాకు వెళ్లి, అచ్చటి భారతీయులు సుఖులైయున్నట్లును, సంతృప్తులైయున్నట్లును, ఏలాటి యిబ్బందులకనులోను గానున్నట్లును కనుగొనిరి.

(ఆ. ప్రె. స్వా.)

రాజపుటానా గ్వాలియరు సహకారసభ

ఇంధోరు, నవంబరు 28:—

నేటి మధ్యాహ్నమునుతో కేంద్ర భారతదేశ గ్వాలియరు రాజపుటానా సహకారసభ ముగిసెను. సహకారోద్యమ విజృంభణమునకును గ్రామోద్ధరణ విధానములకును మార్గములను సిఫార్సుచేసే ఎన్నియో తీర్మానములను గావించిరి. తగిన గ్రామములందు గ్రామపరిశ్రమ సంఘములను నెలకొల్పవలెనని; తేనెటీగలను పెంచుటకును గృహపరిశ్రమలను సాగించుటకును ఈసంఘములు పనిచేయవలెను. గ్రామములందు నివసించు స్త్రీలకు గృహపరిశ్రమలను కల్పించవలెనని. సహకార విద్యను చేర్పించుటకును గ్రామపంచాయితీలందు వ్యక్తులను తెర్పీతుచేయుటకును ఒకవిధానమును తయారుచేయవలెనని. మెట్రిక్యులేషను పరీక్షకు సహకారవిషయమును అభిమానవిషయముగ నుంచవలెనని సూచించిరి. అన్ని గ్రామములందును న్యాయసాయదారులకు ప్రబోధమును కలుగజేయుటకు రాత్రి పాఠశాలలను నెలకొల్పవలెనని. సంస్థానములందున్న ప్రధాన సహకార బ్యాంకులకు ఇండియాప్రభుత్వము ఆర్థికసాయము చేయవలెనని సంస్థానాధీశ్వరులు కోరవలెనని. ఆర్థిక సూచ్యదర్శులే సహకార సంఘ సభ్యులీయవలసిన మొత్తమును ఇవ్వజాలకపోవుటచే ఏర్పడిన బాకీలను వసూలు చేయుభ్యాంసలను సంస్థానాధీశ్వరులు వడ్డీలేకుండ బ్యాంకులను పెట్టుబడి పెట్టి బ్యాంకులను స్థాపించి రైతులు గుర్తించిన తొలగించవలెనని. ఆ బాకీదారుల మొత్తమును దీర్ఘవాయిదాల ప్రకారము తీర్చునటిగా తలంచవలెనని, 65,100 75, సంవత్సరములలో తీర్చుకొనుటకు వీలగునటుల చేయవలెనని. ఇండియాలో పంచితి లింతకంటె అన్యాయముగ నున్నవి. భారతీయుల సంఖ్య విస్తారముగ పెరిగిపోవుచున్నవి. గ్రామములయందుండు ప్రజల బహుభారము అపారముగ పెరిగిపోయినది. 1200 కోట్ల మొత్తము చేరినది. భయానకముగ నున్నవి ప్రభుత్వమువారు తక్షణము జోక్యపడకపోతే న్యాయసాయ దారుల కీడు మూడుననిరి.

ది యునైటెడ్ యిండియా లైఫ్

అస్యూరన్సు కంపెనీ, లిమిటెడ్.,

హిందూదేశమున ఎక్కడెక్కడ అవకాశముగలదో అచ్చటనే యితరదేశాలగూడ వ్యాపారమును విపులముగా పరివ్యాప్తి గావింపగలిగిన దక్షిణ హిందూదేశపు మొట్టమొదటి వ్యాపారసంస్థ బహుశః యిదియే అయియుండవచ్చును.

ఇంతేకాకుండ, దక్షిణ హిందూదేశమున కవతలి స్థలములందు పుష్కలముగా ఆస్తి సంపాదించు విషయములోగూడ యునైటెడ్ యిండియా మొట్టమొదటి దక్షిణ హిందూదేశపు వ్యాపారసంస్థగా పేరొందినది. దిగువ చూపిన చిత్రము, కలకత్తా చిత్తరంజను అవెన్యూనందు, క్రొత్తగా నిర్మింపబడుచున్న కంపెనీవారి స్వంతభవనము.



ఈ భవననిర్మాణమునకు ముందే, కంపెనీ కలకత్తా ఆఫీసులకు సరిపోను స్థలముకాక, యింకా మిగిలియున్న స్థలములకు నుంచి అద్దెలను యిచ్చునట్టి గొప్పగొప్ప వ్యాపారసంస్థలవారు టెనెంట్లుగా చేరియున్నారు. కంపెనీవారి కలకత్తా భవనమునకు కుడివైన బాడుగదారులలో సీమన్సు (ఇండియా) లిమిటెడ్., హావెరో ట్రేడింగ్ కంపెనీ, లిమిటెడ్., ఆగ్‌ఫా ఫోటో కంపెనీ మున్నగువారు గలరు. సదరు భవన నిర్మాణము 1936 జూన్ 30 వతేదీలోపుగా పూర్తిగాగలదు.

"యునైటెడ్ ఇండియా అస్యూరన్సు బిల్డింగ్సు" పో. బా. 281, మదరాసు.
29.11.1935.

యం. కే. శ్రీనివాసన్,
మేనేజింగు డైరెక్టరు

న్యాయస్థానవార్తలు

పొడపాడు దొమ్మి కేసు

ఇన్నారెడ్డి పార్టీ ముద్దాయిలు అనుభవించినశిక్షతో వదలివేయబడుట

(స్వా॥ కిటకుగారియొద్ద)

మద్రాసు, డిశంబరు 5:—

గుంటూరుజిల్లా పత్తేనపల్లి తాలూకా పొడపాడుగ్రామములో జరిగిన దొమ్మికేసు విషయమై రివిజన్ పిటిషను నిన్నటిదినము న్యాయమూర్తి కిటకుగారియొద్ద విచారణకు వచ్చెను.

పొడపాడుగ్రామములో చిన్నప్పరెడ్డి పార్టీ అనియు, ఇన్నారెడ్డి పార్టీ అనియు రెండు పార్టీలు కలవు. చిన్నప్పరెడ్డి పార్టీకిచెందిన దొప్పలూడి వీరయ యిన్నారెడ్డి పార్టీకి చెందిన పురుషులను బందెలదొడ్డిలో పెట్టినందులకు ఇన్నారెడ్డి పార్టీవారికిని చిన్నప్పరెడ్డి పార్టీవారికిని నడుమ దొమ్మికలహము జరిగి రెండుపక్షములవారిలోను పదుగురికి గాయములు తగిలెననియు, పోలీసువారు ఉభయ కక్షులవారిపైను ఇండియన్ పీనల్‌కోడ్డు 147, 323 సెక్షనులక్రింద పత్తేనపల్లి సబుమేజిస్ట్రీటువారియొద్ద నేరారోపణగావించిరి. సబుమేజిస్ట్రీటుగారు రెండుకేసులను విచారించి రెండు పార్టీలవారికిని మూడేసిమాసములు కఠినశిక్ష విధించిరి. ఉభయపార్టీలవారును గుంటూరు సబుడివిజనలు మేజిస్ట్రీటుగారివద్ద అప్పీళ్లు దాఖలు చేసుకొనగా అప్పీళ్లు త్రోసివేయబడి శిక్షలు స్థిరపరచబడెను. అంతపై రెండు పార్టీలును హైకోర్టులో రివిజనుపిటీషనులు దాఖలు చేసి జామీనుమీద విడుదల యైరి.

చిన్నప్పరెడ్డి పార్టీవారి పిటీషను గత వారములో విచారింపబడి శిక్షలు స్థిరపర్చబడెను.

ఇన్నారెడ్డి పార్టీవారి పిటీషను నిన్నటిదినము విచారణకు వచ్చెను. యీ ముద్దాయిలపై మోపబడిన చార్జీలో ముద్దాయిల కందరకు కలదని చెప్పి ఏకోద్దేశ్యము ఊహించరింపబడనందున చార్జీలు ప్రకారము చెల్లజాలవని న్యాయమూర్తి రెండుకోర్టుల వారు పరుషేడ్డుగు ముద్దాయిలలో ప్రతిముద్దాయి విషయమును ప్రత్యేకముగా విమర్శించనందున క్రింద కోర్టుల తీర్పులు చెల్లజాలవనియు, ముద్దాయిలపక్షమున వాదింపబడెను. న్యాయమూర్తి కిటకుగారు రివిజనుకు పూర్వము ముద్దాయిలు అనుభవించిన శిక్షయే చాలునని యును, పునర్విచారణ అనగత్యమనియు తీర్మానించి ముద్దాయిలందరి శిక్షలను రద్దుపరచిరి.

ముద్దాయిలపక్షమున అడ్వొకేటు విజయవాడ రంగారావుగారును, ప్రాసిక్యూషను పక్షమున పబ్లిక ప్రాసిక్యూటరు బ్యూమాంగారును వాదించిరి.

* * *

ఆంధ్ర మ్యూచుయల్ బెనిఫిట్ భీమాంపెనీ నిర్వాహకునిపై కేసు

మదరాసు, డిసెంబరు 4.—

ఫోర్జరీ నేరమునకు గాను, ఆంధ్రా మ్యూచుయల్ బెనిఫిట్ భీమాకంపెనీకి మానేజింగు ఏజంటుకు వనపర్తి సూర్యరావు అనువతను విశాఖపట్నంజిల్లా జెడ్జి తనకు విధించిన శిక్షనుగురించి ముద్దాయితరఫున నేను హైకోర్టులో అప్పీలు దాఖలుచేయబడెను.

ముద్దాయి విశాఖపట్నం వాస్తవ్యుడు. కంపెనీ లెఖ్ఖలలో ఫోర్జరీజేసెననియు, దిద్దెనని యు, సొమ్ము నపహరించెననియు ఇతనిపై నేరమారోపింపబడెను. సబుడివిజనలు మేజిస్ట్రేటు నేరారోపణను విచారణచేసి, ముద్దాయిని అన్ని అరోపణలక్రిందను నేరస్థునిగ నిర్ణయించి వేర్వేరు సెక్షనులక్రింద రెండువత్సరముల కఠినశిక్షను విధించెను. ముద్దాయి అప్పీలుచేయగా జిల్లా సెషన్సుజడ్జి విచారణచేసి, 409 వ సెక్షనుక్రింద మాత్రము నేరస్థునిగ నిర్ణయించి 10 నెలల కఠిన శిక్షనుగాని 41 లక్షజరిమానానుమాత్రము విధించెను. మిగిలిన శిక్షలరద్దుచేసెను. ఆ తీర్పుపై నిపుడు హైకోర్టులో రివిజను పిటిషను దాఖలు చేయబడెను.

న్యాయమూర్తి కిటకుగారు పిటిషనులను దాఖలు చేసుకొని అవి పరిష్కరింపబడు వరకును, ముద్దాయిని జామీనుమీద వదలుటకు చిత్తగించిరి.

ముద్దాయి తరఫున కె. కామేశ్వరరావు, ఎ. రామమూర్తిగార్లు హాజరై వాదించిరి.

విశాఖపట్నం జిల్లాకాంగ్రెసు సంఘము

రాజేంద్రప్రసాదుగారి సమక్షమున 10 వ తేదిని జరుగును

విశాఖపట్నం, డిసెంబరు 5:—

కార్యదర్శి పి. కె. ఎస్. గుప్తగారు యిట్లు తమ ప్రకటన సంఘమన్నారు:—విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు సంఘము విజయనగరంలో 10 వ తేదీ రాత్రి 7 కొ॥ సమావేశమగును. రాజేంద్రప్రసాదుగారు ఆహ్వానమనే మందిరము మెయిలులో వచ్చుచున్నారు.

వార్తావళి

దేశీయవార్తలు

పంజాబు క్రిమినలు లాసవరణ చట్టము ఢిల్లీలో అమలు జరుపుచు పలువుర యిండ్లు సోదా చేయబడెను 4
పడమటి గోదావరిజిల్లాలో బోర్డుకాలము పెంచుటకు నిరసనసభలు 8 వ తేదీన యేర్పాటు చేయబడినవి 6
లాహోరులో అల్లరులకు కారకులు కొందరు అరెస్టుచేయబడిరి 6
దక్షిణాఫ్రికాలో భారతీయుల స్థితినిగూర్చి ఇండియా ప్రభుత్వపు ఏజెంటు ప్రకటన 5
టారిఫుబోర్డువారికి లంకమైరు వర్తకుల విన్నపము 8

విదేశవార్తలు

మకాలేపై అబిసీనియనుల దాడి నిష్ఫలమైంది 7
ఏథెన్సులో రాజుగారికి ప్రతికూలపక్షము వారు బాంబులు వేసిరి 7
ఇండియా, బర్మా చట్టములను వేరుచేయుటకు పార్లమెంటులో క్రొత్తచట్టము ప్రవేశపెట్టబడెను. 7

స్థానికవార్తలు 8

ఆంధ్రపత్రిక

1935-వ సం॥ డిసెంబరునెల 5-వ తేది గురువారము

సంయుక్త కార్యక్రమము

బాబు రాజేంద్రప్రసాదుగారు ఆంధ్రదేశమున సంచారముచేసినసందర్భమున సంచార విశేషములను వివరించుచు ఆంధ్రరాష్ట్రకాంగ్రెసునంభూధ్యక్షులగు శ్రీయుత ప్రకాశంపంతులుగారు యెప్పటి కప్పుడు పత్రికకు ప్రకటనమును బంపుచుండిరి. కడసారి పంపిన ప్రకటనము నందీక్రింది వాక్యములు ప్రసిద్ధముగ నున్నవి.

"చెన్నరాజధానియందలి తమిళ, ఆంధ్ర, కేరళ, కన్నడ రాష్ట్రములందలి నాయకులు ఒకచో సమావేశమై భవిష్యత్కార్యక్రమమును నిర్ణయించుటకు సమయ మాసన్నమైనది. మున్నొకసారి నేనును శ్రీయుత సి. రాజగోపాలాచారిగారును తమిళరాష్ట్రమునంతను సంచారము జేసితిమి. ఇపుడు దక్షిణ దేశములోని నాలుగు రాష్ట్రములును భవిష్యత్కార్య విధానమును గూర్చి కలసి పనిజేయుల అవసరము అని తలంచెదను. అందువలన మిగుల సహకారముగ నుండగలదు."

ఈ వాక్యములయందలి పరమార్థమును ఆంధ్రేతర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము లామోదించుననియే తలంచెదము. ఆదవానిలో కన్నడవాసులు రాజేంద్రబాబుకు సమర్పించిన వినతిపత్రమున ఆంధ్రకన్నడ భేదము నెత్తినపుడు వా రిచ్చినప్రత్యుత్తరము నీ సందర్భమున స్మరణకు దేగోరెదము. రాష్ట్రము లన్నియును నైక్యభావముతో బనిజేసి రాష్ట్రభేదములను, భాషాభేదములను బాటింపక స్వరాజ్యాదర్శమునకు బనిచేయవలసిన యవసరమును వారు హెచ్చరించియుండిరి. సరిహద్దుల విషయమున తగవులాడుకొనబూనుట మిగుల నల్పమగు విషయము. దీనిని వివిధరాష్ట్రముల నాయకులు గలసి సంప్రదించుకొని నిర్ణయింపవచ్చును. అట్టివే హిందూ మహమ్మదీయ భేదములు. అవియును దేశనాయకు లుభయమతములవారును గలసి దీర్చుకొనవలసినవే. అస్పృశ్యతానివారణమును అట్టిదియే. ఇందులకు రాష్ట్రభేదము లేకుండ భాషాభేదము లేకుండ అందరును కృషిజేయుటకన్న నుత్తమమగు జాతీయ కార్య మింకొకటుండదు.

శ్రీయుత ప్రకాశంగారి ప్రకటనము గాంచుటకు వచ్చిన యవకాశము నూడ పాఠకులు దెలుసుకొనదగియున్నది. ఆంధ్రరాష్ట్ర సంచార మధ్యమున కార్యక్రమములో లేనిదే చిత్తూరు నుండి తమిళరాష్ట్రమున జేరిన గుడియాత్తంబోవుట తటస్థించెను. ఆంధ్రతమిళభేదము లేకుండ దక్షిణదేశమున 1930 ఉప్పుసత్యాగ్రహ సందర్భమున పేరుగాంచిన గుడియాత్తంవంటి సుప్రసిద్ధ స్థలములయొక్క గొప్పతనము సంగీకరింపవలసియున్నది. అచట నొసంగిన ధనములో మూడువంతులు తమిళ సంఘమును మిగిలినవంతు అఖిలభారత కాంగ్రెసు సంఘమును ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసుసంఘమును పంచుకొనునటుల సంగీకరింపబడెను. ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షునిదయవలన గుడియాత్తం సందర్శింపవీలయ్యెనని రాజేంద్రబాబు అన్నమాటకు శ్రీయుత ప్రకాశంపంతులుగారు చెప్పిన ప్రత్యుత్తరము సబబుగనున్నది. "అందరమును కాంగ్రెసు అధ్యక్షుడు రాజేంద్రబాబు ఆజ్ఞకు బద్ధులమై యున్నాము" అనిరి. అది యాదర్శకరమగు వాక్యము. ఇట్టి శిక్షణమే కాంగ్రెసు సంఘము లన్నింటికిని గావలయును. ఐక్యసాధనముకన్న యింకొక మార్గము లేదని రాజేంద్రబాబుసందేశము దక్షిణదేశమంతటను ప్రతిధ్వనించుచున్నది. అన్నిరాష్ట్రములును గలసి పనిజేయుటకు శ్రీయుత ప్రకాశంపంతులుగారిందు సూచించిన మార్గమును ఆచరణలో బెట్టుట కితర రాష్ట్రీయ సంఘములతో సంప్రదించి కార్యదీక్షను సహించెదరని దలంచెదము. భాషాప్రయుక్తముగ రాష్ట్రములున్నను ఐక్యమునకును జాతీయ భావమునకును యెట్టి భంగమును గలుగజాలదని నిదర్శనపూర్వకముగ నీమధ్య మద్రాసు గవర్నరు దెల్పిన సందియములకు దగిన ప్రత్యుత్తర మిచ్చుట కిదిమంచి యవకాశమనియు నమ్మెదము.

ఆంధ్రదేశీయుల కొకమాట. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు కాంగ్రెసు అధ్యక్షునితో నొక బాసజేసినటుల వారి ప్రకటనమును బట్టి గాన్పించును. దేశీయ మహాసభయు తదధ్యక్షుడును యేనాడే యుత్తరువు గావించినను దానిని నిర్వర్తించుటకు సిద్ధముగ నుండునటుల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు బ్రతిన జేయుచున్నారు. దానిని నిర్వహించుటకు ఆంధ్రదేశము సిద్ధముగ నుండవలయునని హెచ్చరించెదము. ప్రకాశంపంతులుగారు గావించిన యుద్యోధమును ఆంధ్రదేశము గమనించి భారత స్వరాజ్యోద్యమము సఫలీకృత మగుటకు దేశీయ మహాసభా సందేశమును నిర్వహించుటకు సిద్ధముగ నుండుననియే విశ్వసించెదము.

ఆంధ్రవిశ్వ విద్యాలయము-గ్రామపునర్నిర్మాణము

క్రిందటినెల 29-వ తేదీని ఆంధ్రవిశ్వవిద్యాలయపు సెనేటు సమావేశమున లక్కరాజు సుబ్బారావు పంతులుగారు గ్రామ పునర్నిర్మాణమును గూర్చిన తీర్మాన ముపపాదించియుండగా నది తిరస్కరింపబడెను. తీర్మాన వాచకమును గమనించినయెడల నయ్యది ప్రభుత్వమునకు సలహా లిచ్చుచున్నను బహుసౌమ్యమైనదియు, కాలానుకూలమైనదియు, విశ్వవిద్యాలయధర్మములను నిరూపించునదియు నైయున్నదని తెలియగలదు. తీర్మాన మెట్టిదో పాఠకులు చూడవచ్చును.

"పట్టభద్రులయందు నిరుద్యోగము తీవ్రముగ ప్రబలియున్నది. ఈ రాష్ట్రమునందలి గ్రామములు అధోగతియందున్నవి. అందుచేత యీ సెనెటు ప్రభుత్వమువారికి కొన్నిసూచనలు గావించుచున్నది. అవి యేవనగా: కొన్ని ప్రధానమగు స్థానములందు ఒక సంవత్సరకాలములో పట్టభద్రులకు గ్రామ పారిశుద్ధ్యము, ఆరోగ్యమార్గములు, రస్తాలనిర్మాణము, సహకారోద్యమము, గృహపరిశ్రమలు, ప్రాథమికవిద్య, సూతన వ్యవసాయ పద్ధతులు, విక్రయసాకర్యముల గూర్చి బోధజేయుటకు విద్యాసంస్థలను నెలకొల్పవలెను. గ్రామ పరిస్థితులను, గ్రామజీవితమును అభివృద్ధి జేయుటకు గ్రామ పునర్నిర్మాణ సేవాసంస్థను స్థాపించవలెను పైదెల్పిన శిక్షణమును బొందిన పట్టభద్రులను కొన్నికొన్ని గ్రామసమూహములందు యితర శాఖలు చేయుపనులకు దోడ్పడునటుల నియమించి అనతికాలములోనే గ్రామములు ఒకవిధముగ నభివృద్ధియగునటుల జేయవచ్చును"

అని యీ తీర్మానమునందు గలదు. ప్రభుత్వమువారు ఇందుల కంగీకరించినయెడల పట్టభద్రులు నిరుద్యోగమును బాపుటకును గ్రామముల నభివృద్ధి జేయుటకును గూడ దోడ్పడగలరు. ఇందులకు డాక్టరు ఎం. వి. కృష్ణరావుగారు గావించిన సవరణ సరసముగనుండెను. ప్రభుత్వమువారి నేదో చేయు మని యడుగుటకన్న విశ్వవిద్యాలయమే యిక్కార్యమునకు బూనుట యుక్తమని వారు సూచించియుండిరి. విశ్వవిద్యాలయధర్మములకు దూరమైన విషయ మిదియని మేము నమ్మజాలము. విద్యావంతులలో నిరుద్యోగమును బోగొట్టుటెట్లను విషయమును గూర్చి వివిధరాష్ట్రీయప్రభుత్వములును భారత ప్రభుత్వమును ఆలోచించుచుండెను గదాయని విశ్వవిద్యాలయములు దమ కాపనితో సంబంధము లేదని తలంపరాదు. సర్ సి. వి. రామనుగారు యిక్కార్యము విశ్వవిద్యాలయవిధుల నతిక్రమించు ననుట యేలొకో దెలియుట లేదు. ఏటేటను పట్టభద్రులను సిద్ధముజేయుటకా విశ్వవిద్యాలయము లేర్పడినవి? విద్యావిధానమును ముందెప్పుడో సంస్కరించి నిరుద్యోగ పట్టభద్రులు లేకుండ జేయవచ్చును. కాని అంతవరకును వివిధవిద్యాపేత్తలు యెచట మాట్లాడినను జెప్పినటుల పట్టభద్రులకు గ్రామములలోనే అవకాశములు గలవు. అందులకు వారిని దగినటుల జేయుట విశ్వవిద్యాలయవిధి యని యేల దలంపరాదు? ఇట్టి విపరీత నిర్ణయము యీ సభయందు గావింపకుండ సముచితమైన విధమున నొక కార్యవిధానమును సూచించి యుండవలసినది. అటుల జేయక పూర్తిగ తిరస్కరించుటకు గారణము యీ సభయందు అధికారవర్గమువారు సభ్యులుగ నుండుటచేత నని తలంపవలసియున్నది. అధికారులైనను యీ కార్యక్రమము నాక్షేపింపవలసిన యవసరమేమియును గానరాదు. ఇక్కాలమున కిది యవసరమైన విషయ మని వారికి మాత్రము దెలియదా? చర్చ వివరములు పూర్తిగ మాకు సంప్రాప్తము గాలేదు. ఎవరెవరు ప్రతికూలముగ నుండిరో వివరములు దెలియలేదు. ఇకముందైనను యీవిషయమున యీ విశ్వవిద్యాలయ సభ్యులు దీర్ఘముగ నాలోచించి తమ ధర్మమును నిర్వర్తింతురనియే తలంచెదము.

డాక్టరు కనకరాజుగారి తీర్మానము లసలే చర్చకురాలేదు. వైసు ఛాన్సలరుగారు సక్రమముగా లేవని త్రోసివేసినటుల దెలియుచున్నది. అంతకన్న వివరము లేమియును దెలియుట లేదు. తీర్మానముల సిద్ధముజేసినవిధమునందు లోపములున్నయెడల యీసారి సమావేశమున నయ్యవి లేకుండ సభ్యులయంగీకారముతో నా తీర్మానము లంగీకరింపబడి ఆంధ్ర విశ్వవిద్యాలయము కళాపోషణమునకు దోడ్పడు ననియే విశ్వసించెదము.

లాంకషైరు కోర్కెలు

ప్రత్తినూలు బట్టల సుంకములగూర్చి విచారించుటకు నియమింపబడిన ప్రత్యేక ఉపసంఘమునకు లాంకషైరు రాయబారులును, భారతదేశపు మిల్లు యజమానులును సమర్పించిన విజ్ఞప్తులు నేడు ప్రకటింపబడినవి. వానిని గాంచిన యెడల లాంకషైరు కోర్కెలకును భారతీయుల కోర్కెలకును యెంత వ్యత్యాసము గలదో వ్యక్తము గాగలదు. "భారతదేశమునకును బ్రిటనుకును ఆర్థిక సంబంధములు పరస్పరము లాభకరముగ నుండునటుల అభివృద్ధికరమగు నొడంబడికను జేసికొనుటయే మాయుద్దేశము. భారతదేశపు ప్రత్తిని బ్రిటను యెక్కువగ తెప్పించుకొనునటుల జేయుటయే మాయుద్దేశమని ముఖ్యముగ దెలుపుచున్నాము." అని వారు తమ విజ్ఞప్తియందు దెలుపుచు యిదివరలో బ్రిటను యీదేశమునుండి యెక్కువ ప్రత్తిని దెప్పించెననియు, నూలువస్త్రములపై మొత్తము సుంకములను నూటికి 25 చొప్పున తగ్గించవలెననియు గోరుచున్నారు. ఇందువలన నుభయదేశములకును సమానముగ వర్తకవ్యాపారము జరుగుటకవకాశముండునని వారితలంపు. భారతదేశమున ప్రత్తి పరిశ్రమకు నష్టముగల్గి లాంకషైరు పరిశ్రమకు లాభముగలుగవలెనని తమ యుద్దేశము గాదని మాటలలో స్పష్టముగ వారు దెల్పుచున్నారు. కాని వారు గోరిన ప్రకారము తగ్గించినయెడల భారత పరిశ్రమల కెటుల నష్టము గలుగగలదో వివరించుచు యిప్పుడున్న విధముననే సుంకములు మార్పులేకుండ నుండవలెననియితర మిల్లుయజమానులు దెలియజేసియుండిరి.

ఈ సందర్భములలో నీస్పెషలు టారిఫు బోర్డువారు కేవలము భారతదేశమునకు ఇతర దేశములతో వ్యాపారము నభివృద్ధిజేయవలెనను నుద్దేశముతో గాకుండ యీదేశమున నూలుబట్టల పరిశ్రమ నెటుల నభివృద్ధి జేయదగునో గూడ యోచింపదగియున్నది. బ్రిటిషు లాంకషైరు మిల్లుటతో బాటు యీదేశమున మిల్లులుచేయు పరిశ్రమను లెక్కజేయవలయును. ఇంతియగాక విదేశములనుండి గుడ్డల దగుమతుల నెక్కువ జేయుటవలన నీదేశమున చేమగ్గములెటుల నష్టపడుచున్నవో గమనించవలసి యుండును. నేలంలో చేమగ్గములు మూలబడెనని వార్తలు దెల్పుచున్నవి. ప్రభుత్వమువారు చేమగ్గములకును గృహపరిశ్రమలకునుదోడ్పడ సిద్ధముగనేయుండిరి. ఈ దేశమున బండుప్రత్తి యీదేశముననే నూలుగా తయారై గుడ్డ లిచటనే తయారగునపుడు స్వయంసమృద్ధిగ నుండగల దను సిద్ధాంతము నంగీకరించి తీరవలెను. అందులకనుకూలముగ రాటములును, కదుళ్లును, మగ్గములును అభివృద్ధిగావలయును. ఒకవైపు జపాను, యింకొకవైపు లాంకషైరు యీ పరిశ్రమ కడ్డుదగులుటవలన భారతపరిశ్రమకు నష్టకరమని ప్రత్యేకముగ జెప్పనక్కరలేదు.

ప. గోదావరి జిల్లాబోర్డు

కాలము పెంచుటగూర్చి నిరసనదినము

కాంగ్రెసు సంఘాధ్యక్షుని ప్రకటన

తాడేపల్లిగూడెం, డిశంబరు 5 —

జిల్లాకాంగ్రెసుసంఘాధ్యక్షులు బి. వరదరాయణరావుగారు జిల్లాలోని వోటరులందరును అన్నిఫిర్కాలలోను ఆదివారం 8 వ తేదీ సభలు చేసి జిల్లాబోర్డును విభజించు సూచనలగూర్చి నిరసించు, ప్రభుత్వమువారికిని కాంగ్రెసు సంఘమునకు తెలియజేయు గోరుచున్నారు. (స్వ. వి.)

భారత శాసనభాధ్యక్షుడు

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 4:—

భారత శాసనభాధ్యక్షుడగు సర్ అబ్దుర్ రహీంగారు నేడు ఢిల్లీనుండి బయలుదేరిరి. దారిలో ఆగ్రాను సందర్శించి, వీరు 10 తేది కలకత్తా చేరెదరు.

(అ. ప్రె. స్వ.)

చీరాల మునిసిపలు కౌన్సిలు రద్దుచేయబడుట

మద్రాసు, డిశంబరు 4:—

చీరాల మునిసిపాలిటీ యొక్క పరిపాలనము బాగులేదనుకారణమున ప్రభుత్వమువారు మునిసిపలు కౌన్సిలును రెండేండ్లవరకు రద్దుచేయుటకు నిశ్చయించిరి. ఈమునిసిపాలిటీ కమిషనరు నియమింపబడును.

లాహోరు శాశ్వత శాంతికై

దుష్ప్రవర్తనులపై సి. ఐ. డి. వారి దాడి

లాహోరు, డిసెంబరు 4 —

దుష్ప్రవర్తనము గలవారు లాహోరు నగరమున 200 మంది యున్నట్లు పోలీసులజాబితాయందు కలదు. గడచిన ఆదివారమునాడు సంభవించిన అల్లరులకు వారే కారణభూతులుగ నుండగలదని లాహోరు సి. ఐ. డి. శాఖాంగపు పోలీసులు వారిపై ప్రబలదాడి జరుపుచున్నారు. నేడుదయము అగ్గురు అరెస్టుచేయబడిరి. మేజిస్ట్రేటుగారి ఎదుట పెట్టబడిరి. ఒక సంవత్సర కాలమువరకు అల్లరిజేయక యుండవలెనని గోల నిర్బంధించరాదో తెలుపవలసినదని మేజిస్ట్రేటుగారు ఆఆగ్రురిని ప్రశ్నించిరి.

పంజాబు శాసనసభలో నవంబరు నెల 29 వ తేదిన ఉపన్యసించుచు, పోలీసువారు పలువన్నదాడినిగూర్చి ఆర్థిక సభ్యుడు ముందుగ సూక్ష్మముగ తెలిపియుండెను.

రాత్రులందు బహిరంగస్థలములలో తిరుగులాడరాదను ఆజ్ఞలను ఉల్లంఘించినందులకై 23 మంది అరెస్టుచేయబడిరి. ప్రతియొకరికి 2 రూపాయలు జుల్మానా విధించబడెను.

అల్లరిభయ మేర్పడి తప్పుట

ఆదివారమునాటి అల్లరులలో గాయపడిన ఒక మహమ్మదీయుడు నిన్నసాయంకాలము మరణించెను. శ్మశానమునకద్ద అరుగంటలసేపు శవము పూర్వపుటకయే యుండెను. అచ్చట 8000 మంది తురకలు చేరిరి. ఈ పరిస్థితులు అధికారులను ఆందోళన పరుపసాగెను. తాము శవమును ఊరేగింపు చేయనుద్దేశింప లేదని అధికారులకు ముసల్మానులు చెప్పిరి. అయినను ఉండవలసిన జాగ్రత్తతో అధికారులు మెలగుచుండిరి.

సాయంకాలము 6 గంటలకు పిమ్మట శవము సమాధి చేయబడెను. తురకలగుంపు పన్నగిలెను. అంతవరకును శ్మశానభూమికడ నుంచబడిన పోలీసు బలము తరువాత ఉపసంహరించుకొనబడెను.

ఇప్పటివరకు యీ అల్లరుల మూలమున మరణించిన వారి సంఖ్య ఆయిదు. మృతిచెందిన వారిలో యిరువురు తురకలు, యిరువురు సిక్కులు, ఒకడు హిందువు. (అ ప్రె.)

కార్మికనాయకుల విడుదల

క్రిందికోర్టుతీర్పును హైకోర్టు న్యాయమూర్తులు ఖాయపరుచుట

కలకత్తా, డిసెంబరు 4:—

ఇంజనీరింగు పనివాండ్ర యూనియన్ కార్యదర్శి అజిత్ దాసుగుప్త, మరిఇద్దరు కార్మికనాయకులపై ఇం. పీ. కో. లోని 143 సెక్షన్ ప్రకారము నేరము ఆరోపించిరి. వీరు పనివాండ్ర యూనియనుకు సంబంధించినవనియు, పనిచేయుచున్న పనివాండ్రకుగూడ సమ్మెలో చేరుడని బలవంతపెట్టిరనియు నేరము ఆరోపించిరి. ఆలీపూరు మేజిస్ట్రేటు ముద్దాయిలతరపు వాదమును నమ్మి వీరిని విడుదల చేసెను. ప్రభుత్వమువారు అపీలు చేయగా, హైకోర్టు న్యాయమూర్తులు అపీలును స్వీకరింపనిరాకరించిరి. (అ ప్రె. స్వ.)

కలకత్తా కార్పొరేషను

కాంగ్రెసు ఉత్సవమునకు ప్రత్యేక సంచిక ప్రకటించుట

మునిసిపలు భవనమునజాతీయ పతాకము

కలకత్తా, డిసెంబరు 4:—

కలకత్తా కార్పొరేషనువారు కాంగ్రెసు జూబిలీ ఉత్సవము సందర్భమున కలకత్తా మునిసిపలు గజిటు ప్రత్యేక సంచిక అచ్చువేయుటకు రూ 3000 మంజూరుచేసిరి.

ఉత్సవము సందర్భమున దీపములు వెలిగించుట, భవనములపై జాతీయ పతాకములు కట్టించుట మున్నగు యేర్పాటు లన్నియు జేయుట ఉపసంఘమువారికి ఒప్పగించబడినది.

(అ. ప్రె.)

కాంగ్రెసు చరిత్ర

దినమునకు 250 ఆర్డరులు వచ్చుట

అలహాబాదు, డిసెంబరు 4:—

డా॥ పట్టాభిసీతారామయ్యగారు వ్రాసిన కాంగ్రెసు చరిత్ర కావలెనను లేఖలు విశేషముగ వచ్చుచున్నందున, మొదట తలంచిన దానికన్న రెండింతలు యెక్కువ ప్రతులు అచ్చువేయుటకు ప్రచురణ కర్తలు నిశ్చయించిరి.

అ. భా. కాం. కార్యాలయమున స్వరాజ్యభవనమునకు దినమునకు రూ 250 చొప్పున ఆర్డరులు వచ్చుచున్నవని తెలియుచున్నది. ఇంతయెక్కువ గిరాకియుండుటచే ముందుగా కోరినవారికి గ్రంథము లభించుట దుర్లభమగునని యెంచబడుచున్నది. (యు. ప్రె.)

కాంగ్రెసు అధ్యక్షపదవి

రాజగోపాలాచారిగారే సమర్థులని అసఫాలీగారు

(మా ప్రత్యేకవిలేఖరి)

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 5:—

ఇటీవల రాజకీయ పరిస్థితులలోను ఇప్పుడు నిర్ణయించిన నిర్మాణవిధానములోను వీరికి మంచి పరిచయము కలదు. వీరి అఖండదేశసేవవలన దేశము కాంగ్రెసస్థులును గౌరవము పొందదగిన వారు అని అసఫాలీగారు ప్రకటించుచున్నారు.

కాంగ్రెసు సువర్ణోత్సవము

కలకత్తాలో అతివైభవోపేతముగ జరుపబడును

కలకత్తా, డిసెంబరు 5:—

కాంగ్రెసుయొక్క సువర్ణమహోత్సవమునకు తగు విధముగ జరుపుటకు యేర్పాటును చేయుటకై గడచిన కొన్నిరోజులుగ నగర భాగములలో అనేకసభలు జరుగుచున్నవి. బెంగాలులో కాంగ్రెసుగృహము లని తెలుపబడుచున్న డా॥ యస్. యం. దాస్‌గారు అన్నిసభలలోను అధ్యక్షత వహించుచున్నారు. మనలో యెన్నివిభేదములున్నను వానిని మరచి యీ సువర్ణమహోత్సవమును జయప్రదముగ జేయు డని ప్రజలలో ప్రబోధించుచున్నారు. ప్రతిసభలోను అంగీకారము తెలుపు ఏకగ్రీవముగ తీర్మానములు చేయబడుచున్నవి. (అ. ప్రె.)

అమెరికా ప్రభుత్వ ఋణప్రకటనము

పెట్టుబడుల విరివిగ వచ్చియుండుట

వాషింగ్టన్, డిసెంబరు 4:—

అమెరికా ప్రభుత్వము వారు 90 కోట్ల డాలర్ల ఋణమును నిన్నటిదినము ప్రకటింపగా 20090 లక్షల డాలర్లవరకు బాండ్లపుగానూ పెట్టుబడులు వచ్చియుండె ననియు, నోట్లపుగాను 24650 లక్షల డాలర్లవరకు పెట్టుబడులు వచ్చియుండెననియు దెలియుచున్నది.

(యూ. ప్ర. తం.)

అమెరికాలో విదేశ బ్యాంకుల పెట్టుబడులు

న్యూయార్క్, డిసెంబరు 4:—

క్రిందటివారము అమెరికాలో విదేశబ్యాంకులు 870 లక్షల పౌనుల వరకు పెట్టుబడులను పెట్టియున్నారని దెలియుచున్నది. ఆ క్రిందటి వారంకంటె క్రిందటి వారంలో 110 లక్షల పౌనులు వరకు యెక్కువగా పెట్టుబడులు వచ్చియుండెనని ఫెడరల్ రిజర్వు బ్యాంకు లెక్కల వలన దెలియుచున్నది. (యూ. ప్ర. తం.)

"లాహోరు గెజెట్" సంపాదకుని అరెస్టు

లాహోరు, డిసెంబరు 5:—

నిన్ననే ప్రారంభింపబడిన ఉర్దూదైనిక పత్రిక "లాహోరు గెజెట్టు" యొక్క సంపాదకుడు సుల్తాన్ మహమ్మదు కేఫ్‌గారు, హత్యాప్రోత్సాహముచేయు న్యాసమును తమ పత్రికలో ప్రచురించి నందులకై ఇండియన్ పీనల్ కోడ్డులోని 302/117 వ సెక్షనుక్రింద నిన్నరాత్రి అరెస్టు చేయబడిరి.

వారి కార్యాలయము సోదాచేయబడెను. ఆ పత్రికయొక్క ప్రథమ ముద్రణము స్వాధీనము చేసికొనబడెను. ముద్రణాలయములోకూడ సోదాలు జరిగెను. (యు. ప్రె.)

దోపిడి

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 4:—

మీరటుకు సమీపమునందున్న సయాం గ్రామమున నిన్నటి రాత్రి 25 మంది దోపిడిగాండ్రు ఖుసకాసింగు అను నతని ఇంటిలో ప్రవేశించి ఇంటియజమానుని గాయపరచి పారిపోయెను. (యు. ప్రె.)

బొంబాయి మార్కెటు

నేటి ధరలు

బొంబాయి, డిసంబరు 5:—

మా ఆనందజీ దేవుజీ కంపెనివారు బొంబాయి మార్కెటునందు 1 గంటవరకు నేటిధరలనుగురించి ఈక్రింది తంతివార్త పంపుచున్నారు.

బ్రోచ్ 1936 ఏప్రిలు మే వాయిదా	రు	223-0-0
అవిసెగింజలు 1936 సం॥ మేవాయిదా		6-14 6
గోధుమలు 1936 సం॥	,,	4-10-0
వెండి పుష్యమాసము	,,	65-1-0
వెండి మార్గశిరమాసము	,,	64-13-0
బంగారు పుష్యమాసము	,,	84-13-6
బంగారు మార్గశిరమాసము	,,	84-13-9
అముదపుగింజలు (112 పౌ)		
1936 సం॥ మేనెల	,,	7-2-3
వేరుసెనగలు 1935-1936 సం॥ ఫిబ్రవరి		7-5-8
పత్తినిత్తులు 1936 జనవరి	,,	8-6-3

అబిసీనియా సేనలు మకాలిపై దాడి వెడలుట

క్షతగాత్రులగు అబిసీనియా సైనికుల బాధలు

దక్షిణరంగమున సరియగు వైద్యచికిత్సాసౌకర్యములు లేవని రూటరుప్రతినిధి తెలుపుట

డిబోనోగారు అప్పుడే విస్మృతపీఠి డగుట

శనివారమునాడు లావలు, హోరుగార్లు సంభాషణలు జరుపనుండుట

అమెరికా ఫెడరలుకోర్టులో కిరసనాయిలు ఎగుమతి నిరోధము చట్టసమ్మతము కాదా అనునిషయమై పెస్టుకేసు

అస్మార, డిసంబరు 4:—

అబిసీనియా సైనికదళములు ఆయుధములతోను క్రొత్త మరఫిరంగీలతోను మకాలినగరమును ఎదరించుటకై దాడి ప్రారంభించినవి. మకాలికి కొన్ని మైళ్ల దూరముననున్న ఇబలీసేన కనుమేరచూపుదూరమున అబిసీనియాసేన లున్నవి. త్వరలో గొప్పయుద్ధము ప్రారంభ మగును.

ఉత్తర రంగము

బెంబియను ప్రాంత్యము

అస్మార డిసెంబరు 4:—

బెంబియను ప్రాంత్యమునందలి అబారోకను మీద 200 మంది అబిసీనియా సైనికులను ఇటలీ సైనికులలోడించిరని వార్తవచ్చినది. ఈ ప్రాంత్యమున కడచిన రెండు దినములలో ఇటలీ అబిసీనియా సైనికులకు 4 పర్యాయములు సంఘర్షణ మేర్పడినది. ప్రధానసేనలకు యుద్ధము జరుగకున్నను ఉభయ సైనికదళములకు జరుగుచున్న ఈ చిన్న పోరాటములు మిగుల ఘోరముగ నున్నవి. రెండుపక్షములవారు పట్టుదలతో యుద్ధము చేయుచున్నారు. అబిసీనియా సైనికులే ఎక్కువమంది మరణించుచున్నారని ఇటాలియనులు ప్రకటించుచున్నారు. ఇటలీ సేయందలి ఆఫ్రికా సైనికులు బెంబియను రాష్ట్రపు ప్రధాన నగరమగు అబ్బిగూడికి 10 మైళ్లదూరమునన్నన్న మలీప నగరమువరకు వచ్చియున్నారని తెలియుచున్నది. బెంబియను రాష్ట్రమున సగముభాగము ఇటలీ స్వాధీనమైనట్లు ఇటాలియనులు ప్రకటించుచున్నారు.

దక్షిణ రంగము

అడిస్అబాబ, డిసెంబరు 4:—

డగాబారునుండి బ్రిటిషు సోమలీలాండు సరిహద్దులవరకును, హరారునుండి జిజీగవరకును శత్రుసేనలకు అభేద్యమగు సంరక్షణ నిర్మాణము లేర్పరుపబడినవి. చక్రవర్తికి సైనికవిషయములందు సంహాలు ఇచ్చుచున్న టర్కి జెనరలు వెహిబుపాషాగారు స్వయముగ ఈ పనులంతయు జరిపిరి. యుద్ధము ప్రారంభముకాగానే ఇటలీసేనలు అబిసీనియాపై దాడివెళలుననియు అందుచేత సూచింపబడిన ప్రాంత్యమును శత్రుసేనలు దాటకుండ బలయాను ఉద్దేశముతో ఈ సంరక్షణపు ఏర్పాటులు గావింపబడెను. జనరలు సనీబుగారు తన సేనలతో ఈ ప్రాంత్యములందున్నారు కాని ఎన్నిదినములు గడచినను ఇటలీసేనలు ఈ ప్రాంత్యమును సమీపింపనందున యుద్ధప్రియులగు ఎతియోపియా సైనికులకు విసుకుకలుగుచున్నది. రాస్దస్టాగారు ఇటలీసేనలను వెనకకు పుండి ఎరించుచుండుటచే జనరలు సనీబుగారు సేనతో ముందుకుపడిచి ఇటలీసేనల నెదిరించుట ఉచితమని కొందరు నిపుణులు అభిప్రాయపడుచున్నారు. కాని ఈ సూచనను సైనికాధికారులలో అనేకులు అంగీకరించుటలేదు. అబిసీనియా పైపర్గికస్థితిని, టి అబిసీనియనులు శత్రుసేనలపైదాడి వెడలుటకు బదులు స్వస్థానములందేయుండి శత్రుసేనలు తమ ఎదుటపడిన పిమ్మట యుద్ధము చేయుట అన్ని విధముల లాభకరమని వీరి అభిప్రాయము. అంతేకాక ఇటలీసేనకు అయుధబలము వైమానికబలము అధికముగ నుండుటచే సాధ్యమైనంతవరకు బహిరంగ ప్రదేశమున ఇటలీసేనలను ప్రత్యక్షముగ ఎదురించుపద్ధతి అబిసీనియనులకు ఎంతమాత్రము అనుకూలమగు విధానముకాదని సైనికాధికారులలో నేకాభిప్రాయమున్నది

క్షతగాత్రులగు అబిసీనియనులు

తగు వైద్యసహాయము లేక దుస్సహమగు బాధల ననుభవించుచుండుట

లండన్, డిసెంబరు 4:—

జిజీగ ప్రాంత్యమునుండి రూటరు ప్రత్యేక విలేఖరి, వార్టరు కాలిన్సగారు ఈక్రింది వివరములను పంపుచున్నారు:—

ఇంతవరకు, నాజీవితమునందుండుచుండని హృదయమును కరగించు విషాదకరితమగు దృశ్యములను నేను అబిసీనియా యుద్ధరంగములందు చూచుచున్నాను. యుద్ధరంగములందు గాయములు చెందిన అబిసీనియా సైనికులు డగాబర, జిజీగ నగరములందున్న వైద్యశాలలకు తీసికొని రాబడుచున్నారు. యుద్ధరంగములను సమీపముగ ప్రథమ చికిత్స యొసగు వైద్యశాలలు లేనందున గాయములు చెందిన సైనికులు డగాబరు జిజీగ వైద్యశాలలు చేరుకొనుటకి వారములేక 10 దినములు వ్యవధి ఏర్పడుచున్నది. యుద్ధరంగముల దేగాక ముట్టవల్ల బాధపడుచు చలిబాధ ఎండబాధ సహింపలేక కొంతమంది సైనికులు మరణించుచున్నారు. సకాలమున గాయములకు చికిత్సచేయనందున రక్తమునందు విషము వ్యాపించి పలువురు మరణించుచున్నారు. గాయములనుండి రక్తము కారుటను ఆపుటకు చికిత్సా సాధనములు లేనందునను ప్రథమ చికిత్సజరుపుటకు శిక్షపొందిన దళములు లేనందునను వందలకొలది అబిసీనియా సైనికులు మరణించుచున్నారు.

సైనికుల ఓర్పు

గాయములు చెందిన సైనికులు ఈ విధమున దుస్సహమగు బాధల ననుభవించుచున్నను ప్రశంసనీయమగు ఓర్పు ప్రకటించుచుండుట ఆశ్చర్యకరమగు విషయము. 12 దినముల క్రిందట తుపాకి గుండు దెబ్బచే గాయములు చెందిన ఒక సైనికునితో నేడు నుడ్లాడితిని. ఈ 12 దినములు అతడు ఎట్టి చికిత్సను పొందలేదు. వైద్యులు నేటిదినమే అతని గాయములకు ముంగువేసిరి. ప్రాణము కాపాడుట సాధ్యమనియు, కాని కాలు మాత్రము తెగకొట్టవలసియుండునని యు వైద్యులు అభిప్రాయము తెలిపిరి, గాయములు తగిలిన వెంటనే చికిత్స ప్రారంభింపబడినచో కాలును నరుకవలసిన అవసరము ఏర్పడియుండదు. ఈసైనికుడు నిరాశగాని నిరుత్సాహముగాని విసుపుగాని ప్రకటించలేదు. డగాబరు జిజీగ వైద్యశాలలందు 200 మందికి మాత్రమే చికిత్స సలుపుటకు సౌకర్యములున్నవి. ఈజిప్టు మెడికలు మిషనుకు చేరిన ఇస్మేరాడు రామరాదుడు ఈవిషయమై గావించుచున్న కృషి ప్రశంసనీయమై యున్నది. వైద్యుల సంఖ్యకూడ అల్పముగ నున్నవి. ఈజిప్టునుండివచ్చిన వైద్యులలో నలుగురు కష్టనష్టములను వాటింపక ప్రథమ చికిత్స సలుపుటకు అవసరమగు పరికరములతో యుద్ధరంగముల సమీపమున పనిచేయుచున్నారు. కాని వీరు చేయకలిగిన పని మిగుల స్వల్పమైనదని గుర్తెరుగవలెను. ఈజిప్టు మెడికలుదళము ఒగడనురంగమునకు వచ్చినప్పుడు ఆ ప్రాంత్యమున ఎట్టి వైద్యసహాయపు ఏర్పాటులు లేకుండెను. క్షతగాత్రుల విషయమై ఇంతవరకు ఏపత్రికా విలేఖరి విచారణ సలిపి యుండలేదు. నాకంటితో చూచిన విషయములు పట్టిచూడ సమగ్రమగు రెడ్ క్రాస్ దళములను అబిసీనియా యుద్ధరంగములను పంపుట అత్యవసరమని గ్రహింపవచ్చును. బ్రిటను దేశము పంపుచున్న అంబులెన్సుదళము త్వరలోనే ఇచ్చటికి చేరునని తెలియుచున్నది.

విస్మృతవీరుడు

రోము, డిసంబరు 4:—

అడ్డోవ మకాలెనగరములను స్వాధీనపరచుకొనిన ఇటలీ సేనాని జెనరలుడిబోనోగారు సేనకు ఇటలీ చేరి. వీరి గౌరవార్థమై ఎట్టి ఏర్పాటులు జరుగలేదు. కడకు పత్రికలయందు కూడ ఈవార్తకు ప్రాముఖ్యమివ్వబడలేదు. రేపటి దినము వీరు రోము నగరము చేరెదరు. కాని వీరికి స్వాగతముపగుటకై ఎట్టి ఏర్పాటులు గావింపబడలేదు.

రాజీ ప్రయత్నములు

పారిసు, డిసెంబరు 4:—

రాజీ ప్రయత్నములు జరుపుచునే యున్నవి. స్థిరమగు వార్తను ప్రకటింపనీలు లేకున్నను రాజీ ప్రయత్నములు ఫలించుటకు అనుకూలమగు పరిస్థితు లేర్పడుచున్నవని రాజకీయ రంగమున అభిప్రాయము వ్యాపించుచున్నది. విశ్రాంతికై స్విట్జరు లాండును పోవుచున్న సర్ సామ్యులు హోరుగారు శనివారము నాడు లావలుగారిని కలసికొని మాట్లాడెదరు అప్పటికి పరిస్థితు లింకను సుముఖముగ మారునని తోచుచున్నది. అబిసీనియా రాష్ట్రములో ఇటలీకి కొంత భాగమిచ్చుట, బ్రిటిషు ఫ్రెంచి సోమలీలాండులలో అబిసీనియాకు కొంత భాగమిచ్చి అబిసీనియాను సముద్రపులేవుగ కాలగజేయుట రాజీమరతులయందు ప్రధానాంశములని తెలియుచున్నది.

కాని అబిసీనియాలో రెండు పక్షముల వారు యుద్ధము నిలిపిన గాని రాజీ విషయములను నిర్ణయించుట అసాధ్యమని ప్రముఖులు అభిప్రాయపడుచున్నారు.

రోము అభిప్రాయము

రోము, డిసెంబరు 4:—

రాజీమరతుల విషయమై లావలు హోరుగార్లు శనివారము పారిసునగరమున చర్చ సలిపెదరనువార్తను పత్రికలు ప్రాముఖ్యమొసగుచున్నవి. కొన్ని కనీసపుమరతులను మనులోనిగారు లావలుగారికి తెలియజేసిరి. గాని ఈమరతుల విషయమై వివరములేమియు తెలియలేదు.

రాజదంపతులు వివాహపుటుంగరముల నిచ్చుట

రోమ, డిసెంబరు 4:—

తన వివాహపుటుంగరమును రాజుగారి వివాహపుటుంగరమును మనులోనిగారికి పంపుచు ఇటలీరాణి ఈక్రింది తంతివార్త పంపినది:—

నా వివాహపుటుంగరమునకు ప్రియతమమైన వస్తువు ఏలననగా నేను ఇటలీదేశపు స్త్రీయైన భాగ్యమును నాకీ ఉంగరము స్మరణకు తెచ్చుచుండును. ఇట్టి అమూల్యమగు వస్తువును అంతర్జాతీయ ఘటన కార్యమునకుగాను ప్రభుత్వమునకొసగుచున్నాను."

ఇటలీ రాజదంపతులు

విక్టరు ఎమాన్యుయలురాజు

హెవనరాణి

అంకులను ప్రతిఘటించుటకై ప్రభుత్వమువారికి తమ వివాహపుటుంగరములు నిచ్చిరి.

కిరసనాయిలు ఎగుమతి నిషేధము

ఫెడరలుకోర్టులో పెస్టుకేసు

న్యూయార్కు, డిశంబరు 4:—

న్యూయార్కు నగరమునందలి ఒక ఇటలీ పత్రికను ప్రచురించిన సీనరుఫిలిప్‌గియాన్డనోగారు ఫెడరలు కోర్టునందు ఒక కేసును దాఖలుచేసియున్నారు. ఇటలీదేశమునకు కిరసనాయిలు, రాగి, పత్తి, ఇనుము ఎగుమతులను నిరోధించుటకు ప్రభుత్వమువారికి అధికార మున్నదా లేదా అను విషయమై కోర్టువారి అభిప్రాయము పొందుటకు ఈకేసు లేబడినది. ఎగుమతులను నిరోధించుటకు ప్రభుత్వమువారికి అధికార మున్నదని రుజువుచేసి కొనవలయునని దేశీయాంగ మంత్రియగు కార్డెలు హల్‌గారికి, ఆర్థికశాఖ కార్యదర్శియగు మార్గెంథూగారికి వాణిజ్య నౌకాశాఖల కార్యదర్శులకు ఫెడరలు కోర్టువారు నోటీసులు పంపిరి.

ఫ్రాన్సు రాజకీయములు

రాడికలు సోషియలిస్టుపక్షమువారి మరతులను లావలుగారు అంగీకరించుట

పారిసు, డిసంబరు 4:—

నేటిదినము లావలుగారు రాడికలు సోషియలిస్టుపక్షపు నాయకులగు హెరియటుగారిని కలసుకొని మాట్లాడిరి. రాడికలు సోషియలిస్టుపక్షమువారి మరతులనన్నిటిని లావలుగారు అంగీకరించిరి. అందువల్ల రేపటిదినము ఫాసిస్టుసంఘముల గురించి జరుగు చర్చయందు లావలుగారు విజయముగాంచవచ్చునని ప్రభుత్వవర్గమువారు ఉత్సాహముతో నున్నారు. (రూటరు)

డెల్క్లిఫోర్డు ప్రభువు

ప్రభువుపై విచారణజరుగనున్నది

లండన్, డిసెంబరు 4:—

డెల్క్లిఫోర్డు ప్రభువుపై విచారణ ఈనెల 12 వ తేదిన జరుగునట్లు ప్రభువులసభవారిచే నిర్ణయింపబడినది. (యూ. ప్ర. తం.)

ఇండియను ఆర్డర్సుకమిటీ

ప్రభువులసభలో నియమింపబడుట

ఇదివరకు లేనిపద్ధతి

లండను, డిసెంబరు 4:—

నేడు ప్రభువుల సభలో ఆన్సోగారు ఏడ్గురు సభ్యులను ఉపసంఘముగ నియమించి, ఇండియా చట్టము 869,475 సెక్షనుల ప్రకారము పార్లమెంటునందు దాఖలుచేయబడు ఉత్తరువులను చర్చింపవలెనని ప్రతిపాదించిరి. ఈ ఉపసంఘము ఇండియను ఆర్డర్సు కమిటీ అనబడును. ఇండియాను గూర్చిన ఉత్తరువులు ప్రతిపాదింపబడగనే యీ కమిటీకి దాఖలుచేయబడును. ఇట్టి ఉత్తరువులు విశేషముగ నుండునని. ఇట్టి నియామకము సాధారణముగ జరుగునది గాదనియు, నేటి నియామక మొక సదాచారముగ యికముందు ఉదహరింప రావనిరి.

గవర్నలు, గవర్నరు జనరలువకు ఒసంగు ఆజ్ఞాపత్రములు చాల ముఖ్యమయినవి గావున ప్రభువుల సభలో చర్చించుట అవసరమనియు, యిని సామాన్యమయిన వ్యవహారములకు సంబంధించినవిగాన యెవరు పాటింప నవసర ముండదని యీ కమిటీయు అనజాలదు. కాని సుమారు నూరు రకముల ఉత్తరువు లుండునుగాన, అవన్నియు ముందుగా సమర్థులగు ఉపసంఘము చూచి సవరింపని ప్రభువుల సభలో చర్చించుట కష్టసాధ్యమనిరి.

జట్లండు ప్రభువుగారు (ఇండియామంత్రి) మాట్లాడుచు, కమిటీవారు చర్చింపవలసిన విషయములు చాల ముఖ్యమయినవిగా నుండువని తా నెరుంగుదుననియు, సాలిసుబరీ, రాంకిల్లరు మున్నగు ప్రభువుల కోర్కెప్రకారము ఆర్డరు ఇన్ కౌన్సిలు ఉత్తరువు లని యు ప్రభువులసభ ఆమోదమును బడయవలెనని ప్రభుత్వమువా రంగీకరించిరనియు, ఇండియా చట్టము వివరములను బాగుగ నెరింగినవారు కొద్దిమంది గల ఉపసంఘము ముందుగ యీ ఉత్తరువులను చర్చింపవలె నని నిశ్చయింపబడెననియు చెప్పిరి.

తీర్మాన మంగీకరింపబడెను. (రూటరు)

బ్రిటిషు ప్రధాని కుమారుడు

కాంగ్రెసు జూబిలి ఉత్సవము సందర్శింపదలచుట

లండను, నవంబరు 27:—

బ్రిటిషు ప్రధానమంత్రి అటిలీగారి బాల్డ్విను గారి కుమారుడును అటిలీగారు బాల్డ్విను గారు సోమలిస్టుపక్షము సభ్యుడు ఇండియాకు పోవుటనుగూర్చి, మా విలేఖరి సందర్శింపగ యిట్లు తెలిపెను.

"ఇండియను సేనలు కాంగ్రెసు సువర్ణోత్సవము జూచుటకు ప్రయత్నించెదను. మరియు, నూతన చట్టముప్రకారము జరుగు జనరలు ఎన్నికలు చూచెదను. నైనీ ప్రాయిల మార్పు గాంచెదను. గాంధి, డాక్టరూరు, శ్రీమతి సరోజినినాయుడు, సుభాషచంద్రబోసుగార్లను సందర్శింప గోరెదను" అని చెప్పెను.

ఇండియాకు పోవుట, ఇండియానుగూర్చి గ్రంథము వ్రాయుటకా యని ప్రశ్నింప "ఇండియాలో జాతీయోద్యమము గూర్చి స్వయముగ చూచి తెలుసుకొనుటకు పోవుచున్నాను. నా యభిప్రాయములకు శాశ్వతరూప మొసంగెదను" అని చెప్పిరి. (యు. ప్రె)

ఏథెన్సులో బాంబులు

రాజుపట్ల ప్రజలు భక్తివిశ్వాసములను ప్రకటించుట

ఏథెన్సు, డిశంబరు 3:—

నేటిదినము విమానాధికారులను లెప్టినెంటు జనరలు హజ్జిపాపాంటో, కలనలు కెకోనోమగార్ల ఇండ్ల ఎదుటను పింజిలిస్ పక్షపు పత్రికయగు నెసోకాస్మాస్ కార్యాలయము ఎదుటను పింజిలిస్ పక్షమునకు ప్రతికూలమగు పక్షపు పత్రికయగు 'హెలెని' కార్యాలయము ఎదుటను బాంబులు వేయబడెను. కాని ఎవరు మరణించలేదు. నేటిదినము 40 వేలమంది ప్రజలు జెండాల ధరించి రాజుగారిపట్ల భక్తివిశ్వాసములు ప్రకటించుచు నగరవీధులయందు ఊరేగింపు జరిపిరి. (రూటరు)

క్రొత్త ఇండియాచట్టము

—:o:—

బర్మా చట్టమును వేరుచేయుటకు పార్లమెంటులో ప్రవేశపెట్టబడెను

లండను, డిసెంబరు 4:—

నిన్నటి వార్తలలో తెలిపినట్లుగా క్రొత్త ఇండియాచట్టము ప్రకటింపబడినది. గత పార్లమెంటులో ఆమోదింపబడిన ఇండియా చట్టమునుండి బర్మాకు సంబంధించినభాగము విడతీసి వేరొక చట్టముగా 1935 బర్మాచట్టము నేర్పాటు చేయబడును. అట్లువిడదీయుటకు సంబంధించిన మార్పులు చేయుటయే యీ క్రొత్త చట్టము యొక్క ముఖ్యోద్దేశము. బర్మాచట్టము అమలు జరుగు తేదీ రాజుగారు నిర్ణయింతురు. (రూటరు)

ఆంగ్లో అమెరికన్ వ్యాపారపుటొడంబడిక

ఒడంబడిక కుదరవచ్చునని కార్టెల్ హల్‌గారు సూచించుట

వాషింగ్టన్, డిసెంబరు 4 —

ఆంగ్లో అమెరికన్ వ్యాపారపు టొడంబడిక సందర్భమున రాయబారములు జరుగుచున్నవని కార్టెల్ హల్‌గారు దెలిపిరి, ప్రపంచ పరిస్థితులంతగా అనుకూలముగా నుండకపోవుటచే దీని విషయమై యిదివరలో ఆలోచింపబడలేదని కార్టెల్ హల్‌గారు సూచించిరి

(యూ ప్ర. తం.)

బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సువారి వారసరి లెక్కలు

నవంబరు 21 వ తేదినుండి 28 వ తేదిలోపుగా 3000 కోట్లు ఫ్రాంకులు విడుదల కాబడుట

పారిస్, డిసెంబరు 4:—

నవంబరు 21 వ తేదినుండి 29 వ తేదిలోపుగ బ్యాంకుఆఫ్ ఫ్రాన్సునుండి 600 కోట్ల ఫ్రాంకులు వరకు విడుదల కాబడెనని బ్యాంకుఆఫ్ ఫ్రాన్సువారి వారసరి లెక్కలవలన దెలియుచున్నది. డిసెంబరు 1 వ తేదినుండి బంగారము విడుదల కాబడలేదని దెలియుచున్నది. నవంబరు 30 వ తేదిన మాత్రము 30 లక్షల ఫ్రాంకులు విడుదల కాబడెను. బ్యాంకురేటు హెచ్చింపబడుటచే బ్యాంకునుండి అంతగా బంగారము విడుదల కాబడుట లేదని దెలియుచున్నది.

(యూ. ప్ర. తం.)

అమెరికా జర్మనీల మాంసపు వ్యాపార ఒడంబడిక

బెర్లిన్, డిసంబరు 4:—

జనవరి నెలలో జర్మనీనుండి మంచులో నిలువచేయబడిన మాంసము దక్షిణ అమెరికాకు యెగుమతి కాబడునని యు, దక్షిణ అమెరికా యెగుమతిదార్లకును జర్మనీవారికిని మాంసపు వ్యాపార ఒడంబడిక కుదిరెనని యు దెలియుచున్నది.

(యూ. ప్ర. తం.)

బ్రిటిష్ ప్రభుత్వ ఋణప్రకటనము

సొమ్ము పూర్తిగ వసూలు అవుట

లండన్, డిసెంబరు 4:—

ప్రభుత్వమువారు ప్రకటనగావించిన 20 కోట్లు పౌనులు ఋణముకు పెట్టుబడులు పూర్తిగ వచ్చియుండెను. పదికోట్లు పౌనుల వరకు ట్రెజరీబాండ్లు జారీచేయబడెను. సొమ్ము పూర్తిగ వసూలు గాబడినది. ఈ నాడుదయము 10 గంటలకు పెట్టుబడిదార్ల పట్టిక మూసింపబడెను. (యూ. ప్ర. తం)

పీటర్ ఆస్వాల్డ్ ల్యాంబ్ గారు మరణించుట

స్నోహిల్ (మేరీల్యాండు) డిసెంబరు 4:—

యుద్ధములో కలిగిన గాయముల వలననే సుప్రసిద్ధ గ్రంథకర్తయగు పీటర్ ఆస్వాల్డ్ ల్యాంబ్ గారికి ఆనారోగ్య మేర్పడెననియు, ఇటీవల న్యుమోనియావలన ఆయనగారు మరణించిరనియు దెలియుచున్నది. పీటర్ ఆస్వాల్డ్ లాంబ్‌గారు క్యాండిలో జన్మించిరి. కొంతకాలము సింహళ ద్వీపమున వై. యి. సి. ఏ. కార్యదర్శిగ నుండిరి. యుద్ధమునకు పూర్వము బొంబాయి క్రానికల్ పత్రికా కార్యాలయమున పని చేసిరి.

(యూ. ప్ర. తం.)

లండన్ మార్కెటు

లండన్, డిసెంబరు 4:—

స్టాక్ మార్కెటు వ్యాపారము పోను పోను పెరుగుదలలో నుండెను. గిల్టుయెడ్జి సెక్యూరిటీలు మొదట పెరుగుదలలో నుండెను. విదేశములవాటాలు పెరుగుదలలో నుండెను. ముఖ్యముగా బొగాసు పరిశ్రమ, వైమానిక పరిశ్రమ, మోటారుబండ్ల పరిశ్రమల వ్యాపారము చురుకుగ జరిగెను. ముడిపదార్థములలో రబ్బర్‌ధర కోలుకొనెను. వ్యాపారము బాగుగ జరిగెను లోహములధర పెరిగెను. వ్యాపారము చురుకుగ జరిగెను. హేగులో గత శుక్రవారము నాడు జరిగినసభ నను సరించి తగరముధర కుదుటపడలేదు. నాణెముల మారకమున అంతగా వ్యాపారముజరుగలేదు. బంగారు కర్రెన్సీలు డాలర్ నీరసము ననుసరించి తగ్గుదలలోనుండెను. వాల్ స్ట్రీటు ధరలు పెరుగుదలలో నుండెను. వ్యాపారము చురుకుగ జరిగెను.

(యూ. ప్ర. తం.)

కల్నల్ వైకౌంట్ గోర్ట్‌గారు

లండను, డిశంబరు 4:—

కల్నల్ వైకౌంట్ గోర్ట్‌గారు మేజర్ జనరలుపదవికి ప్రమోషను చేయబడిరి.

(యూ. ప్ర. తం).

విక్టోరియా రాకుమార్తె మరణించుట

సార్వభౌమునికి సానుభూతిసందేశములు పంపబడుట

కలకత్తా, డిసెంబరు 3:—

విక్టోరియా రాకుమార్తె మరణమునకు యెంతయు చింతిల్లితి నని దెలుపుచు బెంగాలు శాసనసభవారు కావించిన సానుభూతి సందేశమును సార్వభౌమునికి పంపిరి.

కలకత్తా, డిసెంబరు 4:—

విక్టోరియా రాకుమార్తె మరణమున కెంతయు చింతిల్లుచు కలకత్తా కార్పొరేషన్‌వారు సార్వభౌమునికి సానుభూతి సందేశము నంపిరి.

బొంబాయి, డిసెంబరు 4:—

విక్టోరియా రాకుమార్తె మరణమునకు యెంతయు దుఃఖించుచున్న తమకు బొంబాయి ప్రభుత్వము తరపున రాష్ట్రీయప్రజల తరపున సానుభూతి సందేశము నంపుకొనుచున్నా నని బొంబాయి గవర్నరుగారు సార్వభౌమునికి విన్నవించిరి.

కామన్సు సభలోను, ప్రభువుల సభలోను సానుభూతితీర్మానములు గావింపబడును

లండన్, డిసెంబరు 4:—

ఈ నాడు సాయంత్రం ప్రభువుల సభలో మాస్సెల్ ప్రభువు, స్వింటన్ ప్రభువు దుఃఖసూచకమగు దుస్తులను ధరించిరి. రెండు సభలలోను విక్టోరియా రాకుమార్తె మరణమునకుగాను తమ దుఃఖమును వెల్లడి పరచుచు సానుభూతి తీర్మానమును సభ్యులు గావించిరి. కామన్సు సభలో బాల్డ్విన్‌గారు సానుభూతి తీర్మానము నుపపాదించిరి. కార్మిక పక్షము తరపున ఆట్లీగారు, లిబరల్స్ ప్రతికూలపక్షము తరపున సర్ ఆర్చిబాల్డ్ సింక్లర్‌గారు ఉపన్యాసములను గావించిరి. ప్రభువుల సభలో హాలిఫాక్సుగారు సానుభూతి తీర్మానము నుపపాదించిరి. జూబిలీ ఉత్సవముతో సంవత్సరము ప్రారంభించుటయు, రాజకుటుంబమునకు చెందిన విక్టోరియా రాకుమార్తె మరణముతో సంవత్సరము పూర్తియవబోవుట బ్రిటిష్ ప్రజలెల్లరకు శోచనీయముగ నున్నదని హాలిఫాక్సు ప్రభువు దెలిపెను. రెండు సభలలోను సానుభూతితీర్మానములు యేకగ్రీవముగ ఆమోదింపబడెను.

విక్టోరియా రాకుమార్తె అంత్యక్రియలు

లండన్, డిసంబరు 4:—

విక్టోరియా రాకుమార్తె అంత్యక్రియలకు డెన్మార్కు రాజుగారు విచ్చేసిరి.

లండన్, డిసంబరు 4:—

విక్టోరియా రాకుమార్తె అంత్యక్రియలకు స్వీడెన్, నార్వేరాజుగారు శనివారమునాడు విచ్చేయుదురని దెలియుచున్నది. యూ. ప్ర. తం.

జపాన్‌వారి నౌకాదళ విధానము

లండన్, డిసెంబరు 4:—

బలమైన రక్షణమును పొందుటయే జపాన్‌వారి ముఖ్యోద్దేశమని జపాన్ అధికార వర్గమునుండి నౌకాదళ సభ రూటర్ పత్రికా విలేఖరికి తెలియవచ్చెను. బ్రిటన్, అమెరికాలతోపాటు నౌకాదళము నేర్పాటు చేసికొనుటయు, విమానములను, క్రూయిజర్లను, తగ్గించుకొనుటయు తమ రక్షణమునకు అవసరమని జపాన్ వారభిప్రాయపడుచున్నారు. అన్ని నౌకాదళములు సమానముగ యేర్పాటుకాబడినచో రక్షణ కలుగగలదని జపాన్‌వారు అభిప్రాయపడిరి. నౌకాదళసభకు జపాన్‌వారు మంచిమంచి అభిప్రాయముతో వెళ్లుచున్నారనియు, అమెరికావారు అడ్డుపెట్టకపోయినచో జపాన్‌వారుకూడ అంతగా పట్టుపట్టరనియు, సభ జయప్రదముగ జరుగవలెననియే జపాన్ వాయశించుచున్నారనియు, సాధ్యమైనంతవరకు ఒడంబడిక కుదరవలెననియే జపాన్ వాంఛించుచున్నారనియు దెలియుచున్నది. సభలో రాజకీయసమస్యలు చర్చింపబడవలెననియు, వాషింగ్టన్ ఒడంబడికలోని 19 - వ మాత్రము గుర్తింపబడవలెనని జపాన్‌వారు కోరెదరనియు తలంపబడుచున్నది. 1921 - వ సంవత్సరములో జరిగిన నౌకాదళ ప్రభుత్వముల ఒడ్డంబడికసభలో చర్చింపబడుటకు అవకాశము లేదనియే దెలియుచున్నది. ప్రాచ్యదేశములలో కయ్యమునకు కాలదువ్వవలెనని జపాన్‌వారికి అభిప్రాయము లేదనియు, ఒకవేళ అట్టి ఒడంబడిక విషయమై చర్చజరిగినచో జపాన్ ప్రతినిధులు కూడ తమ అంగీకారమును సూచించెదరనియు దెలియుచున్నది.

(యూ. ప్ర. తం.)

నేటి ప్రత్తిధర

బొంబాయి, డిసెంబరు 5:—

నేడు ప్రత్తిధర రూ 222-10-0 తో ప్రారంభమైనది. చిన్న వ్యాపారప్రకంపనీ ఈ ధరకు కొనుచున్నారు. కాని సరుకు అమ్మకము అంత ఎక్కువగాలేదు.

వివరములు:—

బోంబే	ఏప్రిల్, మే	రూ 223 8-0
ఉప్పూ	డిసెం, జనవరి	206 4-0
,,	మార్చి	208-0-0
బెంగాలు	డిశం, జనవరి	51 0-0
,,	మార్చి	150-8 0

పైకనుపరచిన ధరలు పడుచున్నవి.

లాంకుషైరు పారిశ్రామికుల కోర్కెలు

దిగుమతిసుంకములను తగ్గింపవలెననుట

స్పెషల్ ట్యారిఫ్ బోర్డువారియెదుట విజ్ఞాపనము

బొంబాయి అలహాబాదు మిల్లు యజమానుల విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబరు 4:— నేడు ప్రత్యేక ఇండియన్ ట్యారిఫ్‌బోర్డు వారు తమ యెదుట లాంకషైరు ప్రత్తి పారిశ్రామికులను, బొంబాయి మిల్లు యజమానులను అహమ్మదాబాదు మిల్లు యజమానుల సంఘము వారును, వివిధ వాణిజ్య సంఘములవారును, వివిధ వాణిజ్య ప్రతిష్ఠాపనలవారును గావించియుండిన విజ్ఞాపనములను సత్రికలకు విడుదలచేసిరి.

ప్రస్తుతము అమలులో నున్న 26 వంతుల ఆడ్‌వాలెరం (విలువపై పన్ను) కట్టమ్ము పన్నులనన్నిటిని తగ్గింపవలెనని లాంకషైరు పారిశ్రామిక రాయబారవర్గమువారు కోరుచుండగా వానిని తగ్గింపరాదనియు, ఇప్పుడున్నట్లే యుంచవలెననియు బొంబాయి, అహమ్మదాబాదు మిల్లు యజమానులసంఘములవారు కోరుచున్నారు.

తాము ఆంగ్లదేశమునందలి నూలు పారిశ్రామికులయొక్కయు, వస్త్రపారిశ్రామికులయొక్కయు, కృత్రిమపట్టు పారిశ్రామికులయొక్కయు, ప్రత్తి కృత్రిమపట్టు కలిసి బట్టలు నేయు పారిశ్రామికుల యొక్కయు ప్రతినిధులుగా వచ్చి విజ్ఞాపనము గావించుచున్నట్లు తెలుపుచున్నారు.

ఆంగ్లభారత దేశములు రెండింటికి లాభదాయకమగు దానినంతయు చేయు తాము స్థిరసంకల్పులై యున్నారని రాయబార వర్గమువారు తెలుపుచు 1932 సం॥ లలో లాంకషైరు కాటన్ కమిటీవారు గావించిన కృషివలన భారతదేశపు ప్రత్తి ఆంగ్లదేశములోను, అధినివేశ రాజ్యములలోను చాల యెక్కువగా ఖర్చయినట్లు గుర్తుచేయుటకు లెక్కలు చూపుచున్నారు. ప్రత్తిలో నేయబడిన వస్త్రములపై ప్రస్తుతమున్న 25 వంతుల ఆడ్‌వాలెరం పన్నును తగ్గింపవలెననునది వారి ప్రధానమగు కోర్కెయైయున్నది ఆడ్‌వాలెరం పన్నులు, ప్రత్యేక పన్నులు అనునాని తారతమ్యములను విచారించుచు రాయబార వర్గమువారు ప్రత్యేక పన్నులను (స్పెసిఫిక్ డ్యూటీసు) ప్రతిఘటించుచున్నారు. ప్రత్యేక పన్నులు అవసరము గాని, వాంఛనీయము గాని కావని వారు తెలుపుచున్నారు చాల తక్కువధరలకు అమ్మబడు సరకు లేవియు లాంకషైరులో తయారుచేయబడుట లేదు గావున భారతవస్త్ర పరిశ్రమకును, లాంకషైరు వస్త్ర పరిశ్రమకును న్యాయమును, సరసమును నగు పోటీ యేర్పరుచుటకు ఆడ్‌వాలెరం పన్నులు మాత్రమే సాధనభూతమగునని వారు చెప్పుచున్నారు. సాదాకోరాలపై పౌండుకు 4½ అణాలవంతున విధింపబడుచున్న ప్రత్యేక పన్నును రాయబార వర్గమువారు ప్రతిఘటించుచున్నారు. ఈ పన్నువలన లాంకషైరు పరిశ్రమకు తీరని నష్టము వాటిల్లియుండెననియు, బజారులో తమ సరకుల నామరూపములు లేకుండ జేసెననియు వారు తెలుపుచున్నారు.

ప్రత్తినూళ్లపై పన్నుతగ్గింపు

ఆంగ్లదేశములో తయారై, భారతదేశములోనికి దిగుమతియగు ప్రత్తినూళ్లపై పన్నులను తగ్గింపవలెనని విజ్ఞాపనము కోరుచున్నది. ఆంగ్లదేశములో తయారగునంతబట్టల భారతదేశములో తయారగుటలేదనియు, అవసరమైనను ప్రజలయవసరములకు చాలినంతగా తయారగుట లేదనియు వారు తెలుపుచున్నారు. భారతదేశమునకు దిగుమతియగు కృత్రిమపట్టు కృత్రిమపట్టునూలు కలిసినబట్టలపై కూడ దిగుమతి పన్నులను తగ్గింపవలెనని వారు కోరుచున్నారు. ఈదిగుమతులలో ఆంగ్లదేశముయొక్క పాలు చాలతక్కువయనియు, ఇండో-జపానీసు వాణిజ్య ఒడంబడికలగాయుట కృత్రిమపట్టు, నూలు కృత్రిమపట్టు కలిసిన బట్టలలో జపానువారు 100 కి 100 వంతులు వ్యాపారము యెక్కువ చేసికొనగలరనియు విజ్ఞాపనము తెలుపుచున్నది.

(వివరములు)

విజ్ఞాపనముయొక్క పీఠికలో రాయబారవర్గమువారిట్లు చెప్పుచున్నారు:—

ఆంగ్లదేశమునందలి నూలుపారిశ్రామికులయొక్కయు, వస్త్రపారిశ్రామికుల యొక్కయు కృత్రిమపట్టు పారిశ్రామికుల యొక్కయు, కృత్రిమపట్టునూలు కలిసినబట్టలమ్మువారియొక్కయు పక్షమున సుంకములు తగ్గింపుకై విజ్ఞాపింపమేము నిశ్చయింపబడితిమి. కావున ఆంగ్లదేశమునందలి ప్రత్తి కృత్రిమపట్టుపారిశ్రామికులందరి పక్షమునను మేము ప్రాతినిధ్యము వహించుచున్నాము. గ్రేట్‌బ్రిటన్ అండ్ ఐర్లెండ్ పట్టు సంఘపక్షమునగూడ మేము విజ్ఞాపనము గావింపనధికారము కలిగియున్నాము.

ఆంగ్ల-భారత వాణిజ్య ఒడంబడికలు

మోడీలీసు ఒడంబడిక విషయమును, తరువాత నానికి అనుబంధముగా చేసికొనిన ఒడంబడికల విషయమును విజ్ఞాపనము ప్రస్తావించుచు, ఆంగ్ల వర్తకుల యొక్కయు, ముఖ్యముగా ప్రత్తిపారిశ్రామికులయొక్కయు సహకారము లేనిది ఈ ఒడంబడికలు జయప్రదముగా నిర్వహింపబడవని తెలుపుచున్నది. భారతదేశమునకును ఆంగ్లదేశమునకును లాభదాయక మగునాని నంతయు చేయుట తమవిధి యని తలచుచున్నారనియు ఈ ఒడంబడికలను అక్షరాల అమలు పరుచుట తమవిధి యని తాము తలచుచున్నారని యును తెలుపుచున్నారు. ఆంగ్లదేశములో భారతదేశమునందు పండిన ప్రత్తిని విస్తారముగా వినియోగపడునట్లు తాము ప్రయత్నించుచున్నారనియు వారు తెలుపుచున్నారు. ఆంగ్లదేశములో భారతదేశసరకు ఒక్కటి మాత్రమే ఆంగ్లదేశమునకు కలిగిన అభివృద్ధివలన భారతదేశమునకు కలిగిన లాభములనుగూర్చి వారు ప్రస్తావించుచున్నారు. 1932 సం॥లో లాంకషైరు ఇండియన్ కాటన్ కమిటీ యేర్పరుపబడినప్పటినుండియు, ఆంగ్లదేశములో భారతదేశపు ప్రత్తి చాల హెచ్చుగా నుపయోగింపబడెనని వారు తెలుపుచున్నారు. లీప్ రాయబారవర్గమువారు భారతదేశమునుండి మరల వెళ్లినతరువాత లాంకషైర్ పారిశ్రామికుల విజ్ఞాపనముల ననుసరించి భారతదేశములో తయారయిన మిల్లుబట్టలు, సింహళము, స్ట్రెయిట్సు సెటిల్మెంట్లు, నార్మనులలో హెచ్చుగా వినియోగింపబడెనని వారు తెలుపుచున్నారు.

ఈ కారణములచే ఆంగ్ల సరకులపై పన్నులు తగ్గింపవలెనని కోరుట న్యాయమని తాము తలచుచున్నారు. ఇంతవరకు రెండు దేశములవారికిని పరస్పరము లాభదాయకముగా నుండునని యిట్లుచేయుటవలననే భారతదేశ సౌభాగ్యమునకు తాము బాగుగా ప్రయత్నింపగలరని యు వారనుచున్నారు. భారతదేశముయొక్క ప్రత్తిపరిశ్రమకు నష్టమువచ్చు విధమున చేయవలసినదని తామెన్నడును కోరుటలేదు. ఒక్కమార్కెటులో గుడ్డలమ్మ యిద్దరువర్తకులకు పోటీ తప్పకయుండునని చెప్పుకు ఈ పోటీ న్యాయముగాను సరసముగాను ఉండినచో ఇట్టిపోటీ కలుగుటకు వీలుకలుగుతుతి సుంకములు విధింపబడుచో నిరుదేశములవారికిని లాభకర మగునని వారు తెలుపుచున్నారు. న్యాయమగు పోటీ యే దేశమునకును నష్టముగా నుండదని వారనుచున్నారు.

ఇటీవల విధింపబడిన సుంకములవలన ఆంగ్లదేశము చాల నష్టపడినది. ఈ నష్టములను పూడ్చుటకు వీలగునట్లు సుంకములను తగ్గింపవలెనని తాము కోరుచున్నారు. భారతదేశముయొక్క కొనుగోలు శక్తిసామాన్యముగా మాత్రమే యుండునని రాయబార వర్గమువారు తలచుచున్నారు. ఉత్పత్తిపరిశ్రమలను అభివృద్ధిపరుచుటకు భారతీయులకు సమానావకాశము లుండుననియు, భారతదేశములో చాలతక్కువ ధరలకు ఆంగ్లవస్త్రములను అమ్ముటకు వీలుకలిగించు అభివృద్ధిమార్గము అప్పటిలో ఆంగ్లదేశమునందు యేమియు కనబడవనియు రాయబార వర్గమువారు తెలుపుచున్నారు.

ఇటీవల భారతదేశములో నాగరాణిజ్యము చాలవరకు తగ్గిన విషయమును, భారతదేశము యొక్క మిల్లుపరిశ్రమ చాలవృద్ధియైన విషయమును విచారించగా సుంకములవలన ఆంగ్లసరకుల ధరదేశీయమిల్లు ధరలకంటె యెంత యెక్కువగా పెరిగెనో తెలియగలదని రాయబారవర్గమువారు తెలుపుచున్నారు. ఆంగ్లదేశముయొక్క ప్రత్తిపరిశ్రమతో పోటీ చేయుటకుగాను భారతదేశపారిశ్రామికులకు 100 కి 25 వంతులు రక్షణ పన్ను నిజముగా నవసరమే యైనచో భారతదేశపుమిల్లు పరిశ్రమ యింత యెక్కువగా నభివృద్ధి యగుటకు వీలుండెడిదికాదని వారనుచున్నారు.

కావున, యిప్పుడు ఆంగ్లసరకులపై 100 కి 25 వంతులు చొప్పున విధింపబడుచున్న ఆడ్‌వాలెరంపన్నును తగ్గింప బడవలెననివారు కోరుచున్నారు.

ప్రత్యేకపన్నులు

తూకపు లెక్కనుగాని, వైశాల్యము లెక్కనుగాని, నూలు నాణెమునుబట్టిగాని వీనిలోనే దేనికి నాధారము తీసికొనిగాని ఆంగ్లదేశపు ప్రత్తిసరకులపై ప్రత్యేకపన్నులను విధించుటకు రాయబార వర్గమువారు తీవ్ర ప్రతిఘటనము తెలుపుచున్నారు. ఈ ప్రత్యేక పన్నులవలన ఆంగ్ల వాణిజ్యమునకు తీరని నష్టము వాటిల్లునని వారు తెలుపుచున్నారు. సుంకములను నిజముగా తగ్గించుట తమకు వాంఛనీయమని వారు చెప్పుచున్నారు. కాని ప్రత్యేక పన్నుల రూపమున పైకి మాత్రము తగ్గింపు చూపుచో తమకు లాభము కలుగుటకు బదులు తమ వ్యాపారమును తగ్గించుటకు సాధన భూతమగునని వారు తెలుపుచున్నారు.

ఆంగ్లదేశములో తయారయిన ప్రత్తినూళ్లపై భారతదేశము నందలి దిగుమతి సుంకములు తగ్గింపబడవలెనని గూడ విజ్ఞాపనము కోరుచున్నది. 1934 సం॥ నుండి విధింప బడుచుండిన ప్రత్యేక పన్నులవలన ఆంగ్ల వాణిజ్యమునకు కలిగినవి శేష నష్టమును వారు తెలుపుచున్నారు. ఇండియా ప్రభుత్వమువారు ద్వేషించి యుండనివిధమున తమ వ్యాపారమునకు ప్రత్యేకపన్నులవలన నష్టము వచ్చినని వారు చెప్పుచున్నారు. ఆంగ్లసరకులపై దిగుమతి సుంకములను విస్తారముగా తగ్గించుచో ఆంగ్లభారతదేశములయొక్క పరస్పరలాభకరవాణిజ్యము తోడ్పడునని యు, భారతదేశ పరిశ్రమకేమియు నష్టములేదని యు విజ్ఞాపనము తెలుపుచున్నది. బోర్డు ఇట్లు ఆంగ్లవస్తువులపై పన్నులు తగ్గించుట స్పెషల్ ట్యారిఫ్‌బోర్డువారి విచారణాంశములకు అనుకూలముగా నుండవని విజ్ఞాపనము తెలుపుచున్నది.

టారిఫ్‌బోర్డు ఎదుట బొంబాయి మిల్లుదారుల విజ్ఞాపనము

బొంబాయి బట్టలమిల్లు ఆసాములు టారిఫ్ బోర్డు వారియెదుట యీక్రింది విషయమును తెలియజేసిరి:— గి సెంబరు కంటె తక్కువ నెంబరు నూలుతో కోరాతుడ్లు చేయబడుచున్నవి. వీని కన్నింటికిని 1-0-0 సుంకము రేటుకలదు. బట్టలలో కొన్నిరకములకు నిర్ణీతసుంకము రేటును విధించుటవల్ల బొంబాయిలోని బట్టలమిల్లులు జనసామాన్యమునకు కావలసిన భారీగిరాకీ సరకును తయారుచేసి అమ్మగల్గుచున్నవి. ఇతరరకముల గుడ్డల విషయములో కూడ నిర్ణీతసరకుకు హెచ్చుసుంకములను విధించుటవల్ల బొంబాయిమిల్లులందు మేలైన క్రొత్తరకములను కూడ తయారుచేయుట కవకాశమేర్పడినది. కాని ఏరకపు సరకులను ఇంగ్లాండు దేశమునకు దిగుమతి చేయుచున్నదో ఆరకము బట్టలసరకులను యీ బొంబాయి మిల్లులలోకూడ తయారుచేసినప్పటికిని మించిలాభకరమైన వెలకు వాటిని అమ్మగల సామర్థ్యమగుట లేదు. కొరకు పేమిటంటే ఇంగ్లాండు సరకుల పోటీ సరకే.

కోరాతానుల విషయములో మాత్రము ఇంగ్లాండుదేశము ఇంతవరకు ఎంత సరకును యీదేశానికి ఎగుమతి చేయుచుండెనో ఇప్పుడుకూడ అంత సరకునే దిగుమతిచేయుచున్నది; హెచ్చు రేవు సుంకములవల్ల యీ సరకు దిగుమతి తగ్గలేదు.

జాలోచెట్లు చలువమల్లు గుడ్డలు గూడ యిదివరకెంత దిగుమతియగుచుండెనో యిప్పుడుకూడ రమారమి అంతవరకు ఆ రకములలో దిగుమతి యగుచునే యున్నది. రేవు సుంకము పీటికి 43½ అణాల చొప్పున విధింపబడియున్నప్పటికిని దిగుమతి తగ్గలేదు. కోరా గుడ్డల సరకుమాత్రము కొంత తగ్గినదికాని యింకను ఆ సరకులో నీమ దిగుమతియు విస్తారంగానే యున్నవి.

చలువచేసిన తానుల సరకు విషయములో నీమ దిగుమతులకు పోటాపోటీగా బొంబాయి మిల్లులు అమ్మట చాల చమత్కారముగా నున్నది. చీటీగుడ్డలు రంగు బొమ్మలు వగైరా అద్దబడిన గుడ్డలు విషయములో స్వదేశీ మిల్లుల వ్యాపారం ఇంకను శైశవావస్థలో చేయుచున్నది. నీమ సరకుతో పోటీచేయజాలక యున్నది. ఇటీవల జపాను సరకు పోటీవల్ల బొంబాయి మిల్లుల కృషి ప్రయత్నములుకూడ మూలపడినవి. రంగుల అద్దకం గుడ్డల విషయములో విధింపబడిన హెచ్చు సుంకములవల్ల ఇంగ్లాండు సరకు దిగుమతి ఏమాత్రమును తగ్గలేదు. పూర్తిగా మాయపట్టుతో నేయబడిన బట్టల విషయములో ఇంగ్లాండు దేశము గత కొలది సంవత్సరముల లోను చాలా జయప్రదంగా వ్యాపారంసాగించి యుండెను. కాని, యిప్పుడా సరకు దిగుమతి క్షీణించుచున్నది.

నూలు దిగుమతుల విషయములో చైనా, జపాను, ఇంగ్లాండు సరకులకు విధింపబడిన రేవు సుంకములవల్ల పదరు విదేశీ సరకుల దిగుమతి తగ్గి స్వదేశీసరకు విరివిగా తయారుచేయబడి సప్లయిచేయబడుటకు అవకాశము ఏర్పడలేదు.

కృత్రిమపట్టుతో కలిసిన బట్టల సరకును ఇంగ్లాండుదేశము ఇకముందు చౌకటేకంటె ఎక్కువగా యీ దేశములో దిగుమతిచేయగలదు. అందువల్ల భారతదేశపు మిల్లులకు యీ రకపు సరకులో ఇంగ్లీషు సరకు పోటీ ఎక్కువగా నుండగలదు

కనుక, బొంబాయి మిల్లుదారులు తమ విజ్ఞాపనలో కోరినదేమనగా, ముతకరకపు నూలు వస్త్రములకును, మధ్యరకపు నూలువస్త్రములకును, మాయ పట్టువస్త్రములకును మాయ పట్టు వస్త్రములకును ఇప్పుడు అమలులోనున్న రేవు సుంకములను యథాప్రకారముగా ఉంచవలెను. 40 నెంబరుకు పైబడిన నెంబరుగల నూలుసరకు కున్న బొమ్మలు గట్టిరగైరాలతో రంగు అద్దకముగల గుడ్డలకును, పన్నునూలువస్త్రములకును ఇప్పుడు విధింపబడిన రేవుసుంకములు తగినంతగా లేవు. కనుక ఇంకను హెచ్చింపవలెను.

కొన్నిరకముల బట్టలసరకు విషయములోను నూలువిషయములోను ఇండియాకు ఇంగ్లీషువారి దిగుమతులు ఇటీవల తగ్గినయెడల, దానికి కారణము ఆ రకముల సరకులనే తక్కువ ధరలకు చైనావారును, జపానువారును ఇండియాకు దిగుమతి చేసియుండుటయే కారణము. స్వదేశీ మిల్లులు అరకపుసరకులను చౌకగా తయారుచేసి అమ్మగల్గి యుండుట కారణము కాదు. కాబట్టి యీ చైనా జపాను సరకులు నిషేధించుటకై తగినరీతిగా హెచ్చిన అంకుసుంకమును విధించియుండ వలసినది. అరీతిగా నిషేధించి యుండిన యెడల, ఇంగ్లీషు సరకు దిగుమతి పదరు రకముల సరకులో తగ్గియుండెడిదికాదు.

ఇంగ్లీషు బట్టల సరకు చాలా సున్నితముగా సాగనుగా తయారుచేయబడుచున్నది. అంత సాగనుగా అంత నాజూకుగా యీ దేశపు మిల్లులు పదరు రకముల సరకులను ఇంకను తయారుచేయ జాలక యున్నవి. ఏవో కొన్ని రకముల విషయములో తప్ప మిగిలిన అన్ని రకములయందును పైచెప్పిన విషయము వర్తించుచున్నది.

ఈదేశములోని బట్టల మిల్లు వ్యాపారం నశించ కుండ కాపాడబడుట కొరకటి కేవు సుంకములు విదేశసరకులకు విధింపబడినవలెనో 1930 సం॥ లో నిర్ణయించి యుండిరి. కాని 1934 సం॥లో విధింపబడిన అంకుసుంకముల వల్ల స్వదేశీపరిశ్రమకు పెద్దయెడుకు తగినంత అవకాశము కలిగినది. కాని అవకాశము ఒక్క సంవత్సరము పోటు మాత్రమే వర్తించియుండుటవల్ల అభివృద్ధి తగినంతగా కలుగుటకు ఆధారభూతము కాలేదు.

మధ్యరకపు నెంబరు నూలుతో తయారుచేయబడే కోరాతానుల సరకు స్వదేశీ మిల్లులందు వృద్ధి యైనది.

చౌక విదేశీవస్త్రములకు అంకుసుంకములను విధించి యెడల, పేదవారు సామాన్య జనులకు సదరు చౌకవస్త్రములు లభింపక పోవుటయును, స్వదేశీ మిల్లు వస్త్రములనే వారు కొనవలసినవారగుట చేతి స్వదేశీ మిల్లు భూములందు యీ తగ్గుదలలో నే హెచ్చులాభములను గడింపవలెనని తమ సరకును హెచ్చువెలకు అమ్ముటయును జరుగునని భయపడ నక్కరలేదు. దేశములోగల వేర్వేరుప్రాంతముల మిల్లులు పరస్పరము వ్యాపారరంగములో పోటీపడి తమసరకును వీలయినంత చౌకగానే అమ్మగలకు యత్నించుచుండుటకు కనుక దేశమధ్యంలోని బట్టలమిల్లులవ్యాపారపు పోటీవల్ల జనసామాన్యమునకు నష్టము కలిగే ధరలు ఏర్పడజాలవు.

అమలుపరచబడిన సుంకములవల్ల మధ్యరకపు నెంబరు నూలు ధోవతులవ్యాపారం చాలవరకు ఇంగ్లాండు వంతగ్గి స్వదేశీమిల్లుల వశమైనది. మిల్లుకూడ పుష్కలంగా వ్యాపారంపనల్లుచున్నవి. కాని నీమసరకుపోటీ మిక్కుటమగుటవల్ల స్వదేశీ మిల్లు వ్యాపారం చాలా పండబిపుపుతో తలయెత్తుకొనగల్గుచున్నది. 40 నెంబరుకు పైబడిన నెంబరుల నూలు ఇంగ్లాండునుండియే యిప్పటికి ఎక్కువగా దిగుమతి యగుచుండెను. హెచ్చు నెంబరు నూలును స్వదేశీమిల్లులందు తయారుచేయ గల్గుటకు స్వదేశీమిల్లుల నిర్వహణ వ్యయము హెచ్చుగా నుండుటవల్ల చౌకగా పడురు నూలును స్వదేశీమిల్లులు తయారు చేయజాలక యున్నది. ఇటీవల యీ హెచ్చు నెంబరులనూలును జపానువారు చౌకగా దిగుమతి చేయుచుండుటవల్ల ఇంగ్లీషువారి దిగుమతి యీహెచ్చు నెంబరు నూలు విషయములో తగ్గినది. కాని స్వదేశీమిల్లులు యీనూలును తయారుచేసి చౌకగా అమ్మగల్గుటవల్ల కాదు.

మోడీలీ ఒడంబడికవల్లగాని, ఒట్టావాఒడంబడికవల్లగాని, భారతదేశపుబట్టల మిల్లుల సరకును విశేషములకు ఎగుమతిచేసి వ్యాపారాభివృద్ధి చేసికొనుటకు అవకాశము లుండినను అట్టివి సాధ్యపడలేదు. కారణ మేమనగా, ఇంగ్లాండు సరకుతో పోటాపోటీ యేర్పడుచున్నది. అదిగాక, మెషీనులు, మిల్లు సామానులు, అద్దకపు రంగుల దినుసులు, నూలుబట్టలకు మెరసు పెట్టికి దినుసులు, వీని కన్నింటికిని, ఇండియా గవర్నమెంటువారు తమ ఆదాయాభివృద్ధి నిమిత్తమై హెచ్చు సుంకములను విధించుచున్నారు. ఇతర దేశాలలో భారతదేశపు మిల్లు వస్త్రములను అమ్ముటకు సరకు సవృద్ధిగా తయారు చేయబడును. కాని ఏ విశేషాలలో భారతీయ సరకు అమ్మగోరితి మో ఆ విదేశాలకు అంతకన్న చౌకగా ఇంగ్లాండు సరకు పోటాపోటీగా దిగుమతి చేయబడుచున్నది.

భారతదేశపు బట్టల మిల్లులు వృద్ధిలోనికి రావలెనను సంకల్పముతో

హెచ్చు సుంకములు ఇంగ్లీషు సరకువలె తదితర విదేశీయ దిగుమతులకు విధింపబడి అమలు పరచబడినవి. కనుక, ఆ శుభ సంకల్పముతోనే మరికొంతకాలము యీ హెచ్చు సుంకములను అమలునందుంచి స్వదేశీ మిల్లుల వస్త్రవ్యాపారమును ప్రోత్సహించి వృద్ధిచేయ గోరుచున్నారు.

ఫజల్ రహీంతుల్లాగారు టారిఫ్‌బోర్డు ప్రెసిడెంటుకున్ను, లాంకషైరు వర్తకసంఘ రాయబారవర్గమునకును నేటి సాయంకాలము తోటి విందుచేసిరి.

అహమ్మదాబాదు మిల్లుదారుల విజ్ఞాపన

అహమ్మదాబాదు మిల్లు ఆసాములు యీ క్రింది విషయములను టారిఫ్‌బోర్డువారికి విజ్ఞాపించిరి:—

కోరాతానుల విషయములో మాత్రము రేవు సుంకముల పరకుణ స్వదేశీమిల్లులకు సహకరమయ్యెను. ఈకోరాతానుల సరకు దిగుమతి కొంత తగ్గెను. చలువచేసిన మల్లుతానులలో మాత్రము ఇంగ్లాండు దిగుమతులు యథాప్రకారంగానే ఉన్నవి. పరకుణ సుంకములవల్ల విశేషప్రయోజనం కన్పించలేదు. కోరాతానులుగాని, చలువతానులు గాని, ఒకదానికి బదులుగా ఇంకొకటి స్వీకరింపబడవచ్చును.

దేశంలో ప్రజలకు ఖర్చుపడిన వస్త్రము యొక్క మొత్తము లెక్క గత 9 ఏండ్లనుండి ఒక్కరీతిగానే యున్నది. ఇప్పుడిప్పుడే దేశములో ఖర్చుచున్న వస్త్రములలో చాల భాగమును స్వదేశీ మిల్లులచే సప్లయి చేయబడుచున్నది. దేశంలో ఖర్చుకు సరిపడిన వస్త్రములనే స్వదేశీ మిల్లులు తయారు చేయుచున్నవి. అంతకన్న యితర విదేశీరవాణాలను చేయజాలవు. కనుక, యీస్వదేశీ మిల్లుల వ్యాపారాభివృద్ధికి కొంత పరిమితి ఏర్పడియే యున్నది. ఒకవేళ విదేశీసరకులమీద రేవుసుంకములు తగ్గింపబడియెడల యీ మాత్రపు స్వదేశీ మిల్లువ్యాపారంకూడ సన్నగిల్లగలదు. చలువచేసిన తానులలో కొన్నిరకముల గుడ్డలకు హెచ్చు సుంకములు విధింపబడినప్పటికినికూడ అటువంటితానులే అంత నాజూకుగానే స్వదేశీమిల్లులు తయారుచేసి అమ్ముచున్నప్పటికిని పదరు విదేశీ సరకు ఆహెచ్చుసుంకముల భారమును వహించి కూడ యీ దేశములో అమ్మకము కాగల్గుచున్నది.

రంగులు బొమ్మలువగైరా అద్దకములు చేయబడిన చీటీగుడ్డలలో బహుసారి సరకునకును ఇంగ్లీషువారి సరకునకును హెచ్చుసుంకములు విధింపబడినప్పటికిని అవిచౌకగా యీ దేశములోకి ఎక్కువగానే దిగుమతియగుచున్నవని లెక్కవివరములవల్ల తెలియుచున్నది. అందువల్ల అట్టి అద్దకపు గుడ్డలను స్వదేశ మిల్లులు తయారు చేసి ఇంగ్లాండు జపానులకు పోటీగా అమ్మజాలకయున్నవి. అందువల్ల అట్టిసరకల దిగుమతిని పూర్తిగా నిషేధిస్తేనేగాని స్వదేశీ మిల్లులు అట్టి గుడ్డలను తయారుచేయుటకు పూనుకొనజాలవు.

భారతదేశంలోని వస్త్రవ్యాపార రంగములో బ్రిటిష్ వారి లాంకషైరు మిల్లుసరకు అపారముగా అమ్మకమగుచు యున్నది. ఈ సరకుదిగుమతి ఇంకను హెచ్చేయెడల, స్వదేశీ మిల్లువ్యాపారమునకు ఉపద్రవమును తెచ్చిపెట్టును.

నూలు దిగుమతులలో లాంకషైరువల్ల భారతదేశానికి పోటీ ఎక్కువగుచున్నది లాంకషైరు వారుహీనరకపునూలును విరివిగా తూగుచేయుటయును భారతదేశపు మిల్లులు మేలురకపు నూలును తయారుచేయుటయును ఎక్కువగా కన్పించుచున్నది. అందువల్ల ఒకరి వ్యాపారంలోనికి ఇంకొకరు ప్రవేశించడం పోటీపడడం సంభవిస్తోంది. స్వదేశీ మిల్లు లింకను స్వయంపుష్కలమైన దశలోనికి రాలేదు. రిసర్వుల క్రిందటికంటె యీ మిల్లు లిప్పుడు దుర్బలస్థితిలోనే ఉన్నవి. మున్ముందింకను ఎక్కువ విదేశీపోటీ ధాటికి నిలువబడవలసి యున్నవి. (అ. ప్రె)

వాతావరణస్థితి

1935 సం॥ డిసెంబరు నెల 5 వ తేది

గురువారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	సంబంధిత లేదినుండి వర్షపాతపు లోటు	సూనూలు కన్నా ఎక్కువ, లేక వర్షము
గోపాలపూర్	85	70	0	0	—4.1
విశాఖపట్టణము	82	68	0	0.9	—3.1
కాకినాడ	82	68	0	0	—5.7
మచిలీపట్టణము	88	69	0	0.8	—5.7
కర్నూలు	81	62	0	0	—1.2
బళ్లారి	85	65	0	0	—2.8
కడప	88	67	0	0	—3.7
నెల్లూరు	87	68	0	1.4	—10.4
కడలూరు	88	71	0	6.9	—9.5
వెల్లూరు	84	63	0	3.5	—8.9
సేలము	87	72	0	2.1	—1.8
కోయంబుత్తూరు	87	66	0	2.7	—1.8
తిరుచునాపల్లి	86	74	0	6.5	+0.5
నాగపట్టణము	82	71	0.1	26.6	+6.6
మధుర	85	74	0	8.8	—1.4
పాంబన్	82	76	0	12.8	—1.8
పాలంకోట	0	0	0	5.9	—2.5
తిరువేంద్రము	88	0	0	0	+ 0
కొచ్చిన్	66	71	0	0	—10
మంగళూరు	88	70	0	0.1	—3.1
మెర్కారా	74	51	0	0.4	—3.0
మద్రాసు	84	68	0	6.4	—9.1
బెంగుళూరు	81	56	0	0.8	—2.7
కూనూరు	66	45	0	9.4	— 0
కొడైకెనాల్	64	46	0	18.9	+9.6
కాలికట్టు	89	69	0	1.7	+8.9
కొలంబో	82	74	0.2	12.1	—1.1
బొంబాయి	89	70	0	0.2	—0.2
కలకత్తా	80	57	0	0	—0.7
కాన్పూరు	78	0	0	0	—0.5
ఢిల్లీ	73	51	0	0.1	+ 0
కరాచి	82	72	0	0	— 0
లాహోరు	78	58	0	0.5	+0.8
లాహ్నా	82	45	0	0	—0.2
మైసూరు	88	57	0	0.6	—2.1
నాగపూర్	86	58	0	0	—0.7
పెషావర్	68	45	0	0.1	—0.2
రంగూన్	90	70	0	7.8	+4.9
సిమ్లా	58	43	0	1.2	+0.6
అనంతపూర్	0	0	0	0	— 0

పూనా, డిసెంబరు 5:—

మద్రాసురాష్ట్రము మైసూరులో పొడిగాలి వీచుచున్నది. మద్రాసు ఆగ్నేయ మూల మబ్బులు పట్టుచున్నవి. గాలిలో నీటిఆవిరి తగినంత లేదు.

సూచన:— అంతట పొడిగాలి వీచుచుండును.

(అ. ప్రె. స్పె.)

క్రొత్తవంతెనలమీద టోలుగేటుపన్ను

మద్రాసు, డిసెంబరు 4:—

ఈ రాష్ట్రములో మోటారుబండ్లు కాపట్టి బండ్లకు టోలుగేటుపన్ను మరల విధింపకుండుటకు ప్రభుత్వమువారు తుదకు నిశ్చయించిరి. రాష్ట్ర సరిహద్దులలో టోలుగేట్లు స్థాపించు ఆలోచనకూడ విడిపెట్టిరి. కాని వైపన్‌గారి రోడ్డు అభివృద్ధి స్కీము క్రింద క్రొత్తగ నిర్మింపబడు వంతెనమీద నడుచుబండ్లకు టోలుగేటు పన్ను విధించుటకు యిప్పుడాలోచింపబడుచున్నది.

స్థానికవార్తలు

చెన్నపురియందు

దీపములు వెలిగించుటకు

రేపు 6 వ తేదీ సాయం. 6-1[illegible]

మద్రాసు

కార్పొరేషను రేడియో సంగీతము

రేపు 6 వ తేదీ సాయంకాలము 4 గంటలకు "రామలింగస్వామి" కథ బడిపిల్లలకుగాను.

సాయంకాలము 5-30 గంటలకు శ్రీ యం. లోకా బసమ్మగారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

తపాలా నోటీసు:— తపాలాబోద్వారా దక్షిణాఫ్రికాకు పోవుటకు ఒకరు పోస్టాఫీసులో 8 వ తేది ఆదివారం సాయం. 6 25 గంటలకు కట్టివేయబడును.

మద్రాసు విజిలెన్సు సంఘము:—

ఈ సంఘముయొక్క వార్షికసభి రేపు శుక్రవారం 6 వ తేది సాయం. 5-30 గంటలకు వై. ఎం. సి. ఏ ఆడిటోరియమునందు జరుగును. గవర్నరుగారు అధ్యక్షతి వహించెదరు.

జగన్నాథ భక్తసభ ఎగ్మూరు:—

రేపు శుక్రవారం 6 వ తేది [illegible] గంటలకు ఎగ్మూరు, చిన్నరెడ్డివీధి, శ్రీ [illegible]లయమందు బ్రహ్మశ్రీ ఎస్. కోటీశ్వరయ్యగారు "స్కందపురాణ" ఉపన్యాసములలో "మల్లికల్యాణము" గూర్చి తమ కడపటి యుపన్యాసం మిచ్చెదరు.

మద్రాసు కుట్రకేసు ఖైదీ

బి. జోసెఫ్‌గారిని కోయంబత్తూరునుండి

బల్లారికి మార్చుట

మద్రాసు కుట్రకేసు ఖైదీ బి. జోసెఫ్‌గారు కోయంబత్తూరు సెంట్రల్ జైలునుండి బల్లారి మెడికల్ స్యానిటోరియం జైలుకు మార్చబడిరని మద్రాసు ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శినుండి జబాబు శ్రీమతి గంగిశెట్టి లక్ష్మీపతి గారికి చేరినది.

భగవద్గీతా దినోత్సవము:—

శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన ధర్మకర్తలు రేపు శుక్రవారం 6-వ తేదీన కొత్వాలు మార్కెట్టులో శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానమందు "భ

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము

కార్యనిర్వాహక సమావేశము

2-12-35 మదరాసు స్వరాజ్య బిల్డింగులో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక సభ సమావేశమయ్యెను.

టంగుటూరు ప్రకాశంపంతులుగారు (అధ్యక్షుడు) బులుసు సాంబమూర్తి, విజవాడ గోపాలరెడ్డి, కాశీనాథుని నాగేశ్వరరావు, దండు నారాయణరాజు, మల్లిపూడి పల్లంరాజు, గద్దె రంగయ్యనాయుడుగార్లు సభకు వచ్చియుండిరి. అందఱికంటె తీర్మానము లంగీకరింపబడెను.

తీర్మానములు

1. (అ) అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారు ఆంధ్రరాష్ట్రమునకు నిర్ణయించిన 81 ప్రతినిధి స్థానములను యీదిగువరీతిని జిల్లాలవెంబడిని పంచుటకు తీర్మానించడమైనది.

పట్టణస్థానములకు జిల్లాలలోని పట్టణములన్నింటిని కలిపి నియోజక వర్గముగా ఏర్పాటుచేయుటకును ఆజిల్లాకు నియమింపబడిన పట్టణ స్థానములకు ప్రతినిధుల నందరును సదరు నియోజక వర్గములనుండియే సింగులు ట్రాన్స్ఫరబులు వోటు పద్ధతిని ఎన్నికలు జరుపుటకును తీర్మానించడమైనది.

జిల్లాపేరు	పట్టణ స్థానములు	గ్రామనియోజక వర్గములు
గంజాం	1	2
విశాఖపట్నం	8	1
తూర్పుగోదావరి	3	17
పశ్చిమగోదావరి	1	12
తూర్పుకృష్ణా	1	2
పశ్చిమకృష్ణా	2	2
గుంటూరు	3	10
నెల్లూరు	—	6
మదరాసు	5	—
చిత్తూరు	—	3
కడప	—	1
కర్నూలు	—	2
అనంతపురం	1	2
హైదరాబాదు	—	—
మొత్తం	20	61

ఎన్నికోద్యోగిపేళ్లు

గరిమెళ్ల కుమారస్వామి
తెన్నేటి విశ్వనాథం
కళా వెంకటరావు
దండు నారాయణరాజు
మొవ్వ వీరభద్రరావు
పెదర్ల వెంకటసుబ్బయ్య
విజవాడ గోపాలరెడ్డి
వేమూరు లక్ష్మయ్య
గద్దె రంగయ్యనాయుడు
యమ్. అనంత శయనం
పి. శ్రీనివాస మొదలి
నాయకంటి శంకర రెడ్డి
కల్లూరు సుబ్బారావు
వానమను వాయకులు గార్లు.

(ఆ) ఒక్కొక్క కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలకు ఆంధ్రరాష్ట్ర సందంతటను యీదిగువ తేదీలు నిర్ణయించడ మైనది.

1. ప్రతినిధుల ఎన్నికలను జిల్లా ఎన్నికోద్యోగులు ప్రకటన చేయు తేది 15-12-35.

2. కాయకమపుపని జిల్లా సంఘమునకు చేరవలసిన ఆఖరు తేది 20-12-35.

3. ప్రతినిధుల దరఖాస్తులు ఎన్నికోద్యోగికి చేరవలసిన తేది సాయంత్రం 5 గంటలలోగా 22-12-35.

4. దరఖాస్తుల పరిశీలన తేది ఉదయం 11 గంటలకు 23-12-35.

5. పరియగు దరఖాస్తులను ప్రకటించు తేది. సాయంత్రం 4 గంటలకు 25-12-35.

మరా:— మానుకొన దలచిన దరఖాస్తుదారులు యీలోగానే వ్రాతమూలకముగా ఉపసంహరించుకొన వచ్చును.

6. ప్రతినిధుల ఎన్నిక తేది 7-1-36.

7. ఓట్లు లెక్కించు తేది 9-1-36.

8. ప్రతినిధులపేర్లు రాష్ట్రకాంగ్రెసు సంఘమునకు చేరవలసిన ఆఖరు తేది 14-1-36.

9. అఖిలభారత కాంగ్రెసు సంఘమునకు చేరవలసిన తేది 18-1-36.

10 దేశీయ మహాసభ అధ్యక్షుని ఎన్నిక, నూతన రాష్ట్రసంఘ సమావేశము ఏర్పాటు 35-1-36.

(ఇ) (I) ఎన్నికోద్యోగులందరు పైనిర్ణయింప బడిన తేదీల లెంబడిని ఎన్నికలను జరుపుటకు ఏర్పాటులు చేయవలెను. వారు 15-12-35 తేదీని ప్రకటించు ఎన్నిక ప్రకటనలో నియోజక వర్గముల వివరము, దరఖాస్తు తీసుకొనబడు ప్రదేశము, పోలింగు స్థలముల నిర్ణయము, ప్రకటింపవలెను. పోలింగుస్థానములను యీదిగువ రీతిని నిర్ణయింపవలెను. (2) ప్రతి పట్టణము నందును ఒకటిగాని, రెండుగాని పోలింగు స్థలములను ఏర్పాటుచేయవలెను. ఆయా పోలింగులకు నిర్ణయింపబడిన ఓటర్లలో రెండు వందలమందికి ఒక్కొక్క పోలింగు ఆఫీసరును నిర్ణయించ వలెను.

3. గ్రామనియోజకవర్గములకు 50 మొదలు 100 మందిసభ్యులగల కూడిలికి యొకపోలింగును నిర్ణయింపవలెను. సభ్యులగల ఏగ్రామమును పోలింగునకు 5 మైళ్లకు మించియుండరాదు.

(ఈ) జిల్లాలవారీని నియోజకవర్గములు యీరీతిని నిర్ణయించడమైనది.

1. గంజాంజిల్లా.

పట్టణస్థానము 1:— బరంపురం, పర్లాకిమిడి, శ్రీకాకుళం.

గ్రామస్థానములు 2-నియోజకవర్గములు.

1. బారువ:— ఇచ్ఛాపురం, బారువ, ఫలాస, మెలియాపుట్టి, నందిగామ, టెక్కలి, మాజీక్యపురం, సోంపేట.

2. కోటబొమ్మాళి: —నరసన్నపేట, కోటబొమ్మాళి, శింగపురం, శ్రీకూర్మం, పీరచిల్లి, బెరుళ్లవలస, నవిర, హీరమండలం, తుంగతంపర.

2. విశాఖపట్టణం.

అర్బను 3:— విశాఖపట్టణం విజయనగరం, అనకాపల్లి, బొబ్బిలి, పార్వతీపురం, పాలూరు, నర్సిపట్నం, పాలకొండ, ఎలమంచిలి.

గ్రామస్థానము1:— పై పట్టణములు మినహా మిగతాజిల్లాలు.

3. తూర్పుగోదావరి.

పట్టణస్థానములు 3:—రాజమండ్రి, కాకినాడ, మచిలీపట్నం, పిఠాపురం, మండపేట, అమలాపురం.

గ్రామస్థానములు 17-నియోజకవర్గములు.

1. సీతానగరం:— పంగలపూడి, సీతానగరం, శింగవరం, రాజుపాలెం. చినకొండెపూడి.

2. రఘుదేవపురం, ములకలలంక, మార్టేరు ఇసుగంటివారిపేట, కాటవరం, రాపాక, రాజంపేట, జాలిపూడి, మునికూడలి గ్రామములు శివార్లు.

3. దోపకాయలపల్లి:—పైగ్రామముల మినహా రాజమండ్రితాలూకాఅంతా.

4. ర్యాలి:—ర్యాలిరివిన్యూ ఫిర్కా.

5. కొత్తపేట:— కొత్తపేట రివిన్యూ ఫిర్కా.

6. రాజోలు:— రాజోలుఖండము, గన్నవరము, మామిడికుదురు, వరేంద్రపురం, పూడుమూడి తెల్లంపూడి, గంటి. పోతవరం.

7, అంబాజిపేట:— ఆవిడి, మోడెపర్రు, పుల్లేటికుర్రు, కృష్ణారాయుని పెదపూడి, ఇరుసుమండ, మొసపల్లి, పాలగుమ్మి. ముక్కామల, అంబాజిపేట. ఇసుకపూడి, కొత్తరుమూడి రివిన్యూ ఫిర్కా.

8, అమలాపురం:—అమలాపురం రివిన్యూ ఫిర్కాలో పై గ్రామములమినహా మిగతా గ్రామములు, అనంతవరము.

9. అల్లవరం:—అల్లవరం, ఉప్పలగుప్తము రివిన్యూఫిర్కాలు.

10. ముమ్మిడివరం:—చెయ్యేరు, అయిలంకు పోలవరము రివిన్యూఫిర్కాలు.

11. రామచంద్రపురం:—వంకాయలపాలెము, రామచంద్రపురము, పామర్రు రివిన్యూ ఫిర్కాలు.

12. అలమూరు:—అలమూరు మండపేట రివిన్యూఫిర్కాలు.

13. కొత్తపల్లి:— కొత్తపల్లి రివిన్యూ ఫిర్కా.

14. తుని:—తునిడివిజను, గొల్లప్రోలు ఫిర్కా.

15, పేలంగి:—పేలంగి, ఎండమూరు, కూరాడ గ్రామములు.

16. పలేపాలెం:—15, 17 పర్కిలలో ఉదహరించిన గ్రామములు మినహా కాకినాడ తాలూకా అంతా.

భిక్కవోలు:— పెద్దాపురంతాలూకా. సోమేశ్వరము, భిక్కవోలు ఫిర్కాలు గొల్లలమామిడాడ, మేడపాడు, పెద్దబ్రహ్మదేవము పేట్ల పాలెం గ్రామములు.

(4) పశ్చిమగోదావరి:—

పట్టణస్థానము 1:—యేలూరు, నర్సాపురం, పాలకొల్లు, పెనుగొండ, అత్తిలి.

గ్రామస్థానములు 12. నియోజకవర్గములు.

1. యేలూరు, చింతలపూడితాలూకాలు:— యేలూరుఫిర్కా, 1. దెందులూరుఫిర్కా, 3. పెదపాడుఫిర్కా, భీమడోలుఫిర్కా, చింతలపూడిఫిర్కా, ధర్మాజిగూడెంఫిర్కా, కామవరపుకోటఫిర్కా.

2. తాడేపల్లిగూడెంతాలూకా:—అలంపురం ఫిర్కా, టంగుటూరుఫిర్కా, పెంటపాడు ఫిర్కా. గణపవరంఫిర్కా, నిడమర్రుఫిర్కా తాడేపల్లిగూడెంఫిర్కా.

5. నర్సాపురం తాలూకా :—జిన్నూరు ఫిర్కా, పాలకొల్లు ఫిర్కా, దొడ్డిపట్లఫిర్కా.

6. కొవ్వూరు తాలూకా:—కొవ్వూరు ఫిర్కా, జీలకర్రపల్లి, ఫిర్కా, గోపాలపురం ఫిర్కా.

7. తణుకు తాలూకా:—నిడదవోలు ఫిర్కా పెనుగొండ ఫిర్కా, పెనుమండ్ర ఫిర్కా, పెరవలి ఫిర్కా, తణుకు ఫిర్కా, అత్తిలి ఫిర్కా, ఆచంట ఫిర్కా, నర్సాపురం తాలూకా.

8. భీమవరం ఫిర్కా:—భీమవరం ఫిర్కా.

9 ఉండి ఫిర్కా:—ఉండి ఫిర్కా.

10. ఆకివీడు ఫిర్కా:—ఆకివీడు ఫిర్కా.

11 వీరవాసరం:—వీరవాసరం ఫిర్కా.

12. బొండాడ ఫిర్కా:—బొండాడ ఫిర్కా.

గుంటూరుజిల్లా-పట్టణస్థానములు 3.

గుంటూరు, తెనాలి, రేపల్లె, ఒంగోలు, బాపట్ల, చీరాల.

గ్రామస్థానములు 10-నియోజకవర్గములు.

1. గోనాడు:—గోనాడగ్రామము.

2. అమృతలూరు:—అమృతలూరు, ఎలనత్రు, మంతెనవారు, మోపర్రు, వామనగుంటపాలెం, పాంచాలవరం, అలపాడు, బోడపాడు, మోదుకూరు, కూచిపూడి, నూలుప్పూరు.

3. జంపని:— గుగ్గిరాలఫిర్కా, కొల్లిపర ఫిర్కా, తెనాలిఫిర్కా, క్రాప, రావికంపాడు, అనంతవరము, జంపనిగ్రామములు.

4. రేపల్లె:—రేపల్లెతాలూకా, మంతెనవారి పాలెం, కొలూరు.

5. నిడుబ్రోలు:—నిడుబ్రోలు, ఇటికంపాడు, నండూరు, గుడిపూడి, తోటేరు, అప్పికట్ల, పిట్టలవానిపాలెం, కారంచేడు, పరుచూరు, పెదనందిపాడు, జమ్ములపాలెం, భీమవరం, కార్లపాలెం.

6. చేబ్రోలు:— చేబ్రోలుఫిర్కా పొన్నూరు, గోళ్లమూడిపాడు, బ్రాహ్మణకోడూరు, పచ్చలతాడిపర్రు, కట్టెంపూడి, చింతలపూడి, మర్రిపూడి.

7. నల్లపాడు:— నల్లపాడు, పటుమూరు, గార్లపాడు, కాట్రపాడు.

8. ఒంగోలు — ఒంగోలుతాలూకా, నర్సారావుపేటతాలూకా, పల్నాడుతాలూకా.

మిగిలిన రెండు స్థానములకు సంజాయిషీ వచ్చినవెంటనే ప్రచురింపబడును.

తూర్పుకృష్ణా, పశ్చిమ కృష్ణా, అనంతపురం, జిల్లాల పట్టికలు తరువాత ప్రకటింపబడును.

నెల్లూరు జిల్లా.

గ్రామస్థానములు-నియోజక వర్గములు.

1. గూడూరు తాలూకా :—గూడూరు, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి. కందుకూరు.

2. నెల్లూరు తాలూకా:—నెల్లూరు తాలూకా.

3. అల్లూరు ఫిర్కా:—గోనుపల్లె.

4. కావలి తాలూకా:—కావలి తాలూకా, అల్లూరి ఫిర్కాలో గోనుపల్లె కాక మిగతా భాగము.

5. పుత్తేడు:—చిన వంగల్లు మినహాయించిన బుచ్చి, దువ్వూరు ఫిర్కాలు.

6. కావూరు తాలూకా:— కొడమలూరు, ఫిర్కా, కోవూరు ఫిర్కా, పుత్తేడు, చినవంగల్లు గ్రామములు.

ఆంధ్ర మదరాసు

పట్టణ స్థానములు 5-ఆంధ్ర మద్రాసు.

చిత్తూరుజిల్లా-గ్రామస్థానములు 3.

1. తిరుత్తణి, మూనూరుఫిర్కాలు:—తిరుత్తణి, మూనూరు.

2. కుప్పుఫిర్కా:— కుప్పుఫిర్కా.

3. చిత్తూరు, చంద్రగిరి తాలూకాలు:— తిరుపతి, చిత్తూరుతాలూకా, మదనపల్లి, వారాయణవరము, పేపసుంటా, చంద్రగిరి.

కడప.

గ్రామస్థానము. 1. జిల్లా అంతకలసి.

కర్నూలు.

గ్రామస్థానములు 2. (1) తూర్పుభాగములోనున్న నందియాల తదితర తాలూకాలు, (2) పశ్చిమ భాగములోనున్న కర్నూలు తదితర తాలూకాలు.

హైదరాబాదు.

గ్రామస్థానము. 1. హైదరాబాదు.

పై వివరములు ప్రకటింపబడని జిల్లాలనుండి సమజాయిషీ రాగానే ప్రకటింపబడును.

ఏ ఎన్నికోద్యోగియైనను పైన చెప్పిన కార్యక్రమమును నిర్వహించవలెనో వేరొక ఎన్నికోద్యోగిని నియమించుటకు ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు అధ్యక్షునకు అధికారమివ్వడమైంది.

2. కాంగ్రెసు సంఘములలో జరూఖర్పు లుంచవలసిన మార్గములను గురించి అఖిలభారత కాంగ్రెసుప ఘమువారు పంపినపర్కులరుప్రకారము అమలులో నుంచుటకును అన్నిజిల్లా కాంగ్రెసు సంఘములకును తెలియపరచుటకు తీర్మానించడమైనది.

3. కాకినాడలో జరుగు ఆంధ్రరాష్ట్రమహాసభకును తెలియపరచుటకు తీర్మానించడమైంది.

విషయనిర్ణయసభ. 25 1-36, మహాసభ 26, 27-1-36.

4. బళ్లారి ఆంధ్రకాంగ్రెసు సంఘము:— శ్రీ భీమసేనరావుగారు వ్రాసిన యుత్తరము చదువడ మైనది. ఆంధ్రరాష్ట్రము తరఫున ఇదివరకు ప్రచారము చేయుచున్నవారిని ఇంకకొంతకాలము ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘము తరఫున ప్రచారకునిగా పనిచేయుటకును నిర్ణయించడ మైనది.

5. నెల్లూరుజిల్లా రైతుసంఘము:— నెల్లూరు జిల్లా రైతుసంఘములను గురించి పంపిన తీర్మానము చదవడ మైనది. దీనికి ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘసభలో చర్చించుటకు తీర్మానించడమైనది.

6. నానుభూతి తీర్మానము:— కడప జిల్లా సివిల్ బోర్డు సభ్యులను సూకల వెంకట సుబ్బయ్యగారి అకాలమరణమునకు ఈసంఘవారు వగచుచున్నారు.

ప్రతి గ్రామమునందును, పట్టణమునందును 28-12-35 తేదీని కాంగ్రెసు సువర్ణోత్సవమును అత్యుత్సాహముతో పెరవేర్చవలసినదిగా ఆంధ్రరాష్ట్ర ప్రజలను కాంగ్రెసు సంఘములను హెచ్చరించుటకు తీర్మానించడ మైనది.

ఆ సందర్భములో స్థానిక పరిస్థితులను బట్టి ఎవరికార్యక్రమము వారు నిర్ణయించుకొనవచ్చును. కాని ఈదిగువ కార్యక్రమము అనుసరించవలసినదిగా ముఖ్యముగా కోరడ మైనది.

1. ఉదాయాస్తుర్వము మేలుకొలుపులు.

2. ఉదయం 8-30 గంటలకు అన్ని ప్రదేశములలోను ఒకేసారి పతాకవందనము.

3. మధ్యాహ్నం పూలేగింపు.

4. సాయంత్రం 5 గంటలకు మహాసభ. వందేమాతరంపాట, జాతీయగీతములు, కాంగ్రెసు సంఘాధ్యక్షుని సందేశము చదువుట కాంగ్రెసు చరిత్రను గూర్చి ఉపన్యాసము.

5. రాత్రి గృహములను దీపమాలతో అలంకరించుట.

6. ప్రతి గృహముపైని జాతీయపతాకమును నెలకొల్పుట.

7. చిన్న జాతీయపతాకములను అమ్ముట.

8. కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమమును గూర్చి ప్రబోధించుట.

9. హరిజనులకు ప్రబోధించుట ఇతరులు వారికి సహాయము చేయుమార్గములు స్వయముగా చేసి చూపుట.

10. ఇష్టమున్నవారు వేరువేరు ప్రదేశములలో కుస్తీలను, జాతీయ వ్యాయామములను ప్రదర్శింపవచ్చును.

11. ఖాది, స్వదేశి వస్తువులు, చేతిపనితో తయారుచేయబడిన వస్తువులు, ప్రదర్శనములు ఏర్పాటు చేయవచ్చును. అమ్మవచ్చును.

12. కవి సమ్మేళనములను, గాయకసమ్మేళనములను గూడ ఏర్పాటు చేయవచ్చును.

13. కాంగ్రెసువారు ప్రచురించిన దేశీయ మహాజనపథ చరిత్రలను ఇతర జాతీయ గ్రంథములను అమ్మవచ్చును.

టం॥ ప్రకాశం,
అధ్యక్షుడు.

పెద్దాపురం

పురపాలకసంఘ సమావేశము

(స్వకీయ విలేఖరి)

పెద్దాపురం, నవంబరు 30:—

రావోపు 16 వ తేదీని గౌరవనీయులు ప్రధాన మంత్రిగారున్నూ, హోంమెంబరుగారున్నూ పెద్దాపురం బొబ్బిలివాటర్ వర్కుస్ శంకుస్థాపన చేయుటకు విచ్చేసెదరుగాన కార్యక్రమము నిర్ణయించుటకు పెద్దాపురం పురపాలకసంఘసమావేశము జి. వెంకటరత్నంపంతులు (చెయిర్మన్) గారి అధ్యక్షతక్రింద 14 సభ్యులతో గూడింపబడెను.

ఇదివరలో ఖర్చుచేయుట కంగీకరింపబడ్డ నూరు రూపాయల వ్యయపరుచ వలసిన విధము నిర్ణయింపబడెను.

శ్రీ రాజాసాహెబుగారు బొబ్బిలివాటర్ వర్కుస్ శంకుస్థాపన చేయు ప్రదేశమునకు వెళ్లబోవుదోడ్డు మరామత్తుచేయుటకుగాను 800 లు మొత్తమును ప్యాకుచేసిరి. గాని కమిషనరుగారు పెండర్లనియమము ఎజండాలో చేర్చనందున నాటి సమావేశములో చర్చించుట వీలు లేదని శ్రీయుతులు చల్లా దొరయ్యగారు ఎం. ఏ. కరీం సాహెబుగారున్నూ, ఆటంకపరచుటచే త్రోసివేయబడెను.

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘము

ప్రకటన

తూర్పుగోదావరిజిల్లాలో ఆదినుండియు 1935 వ సంవత్సరమువరకు జరిగిన కాంగ్రెసు సద్యమముల చరిత్రను జాబితా సందర్భమున ప్రచురింపవలసినదిగా జిల్లాసంఘ కార్యనిర్వాహకవర్గము వారు తీర్మానించియున్నారు. సుమారు 100 పేజీలు పుస్తకము ప్రచురింపబడి వాలుగణాలకు మించని ఖరీదునకు అమ్మబడును.

కాంగ్రెసు చరిత్రను గురించిన సంగతులు తెలిసినవారును, 1921-30, 32 సంవత్సరములలో జైలునకు వెళ్లియు, లాఠీఛార్జీలకు లోనైనట్టియు మిత్రులందరు మొగమాటము లేకుండ సంగతులన్నియు, వారు యీదిగువ చిరునామాకు 5-12-35 తేదీకి జేరునటుల తప్పక పంపగలందులకు కోరుచున్నాను.

కళా వేంకటరావు,
జిల్లాసంఘ కార్యదర్శి,
సీతానగరము, కొవ్వూరుపోష్టు,
యం. యస్. యం. రైల్వే.

కాన్‌స్టేబిలును కత్తితోపొడుచుట

కుప్పం, డిశంబరు 2:—

